





# న్యూస్-9

సామాజిక అవసరం...సామాన్యుడి ఆయుధం

తెలుగు దినపత్రిక

news9telengana@gmail.com www.news9-india.com








సంపుటి : 19 | సంచిక : 170 వెల : 4 బుధవారం 04 జూన్ 2025 www.news9-india.com హైదరాబాద్ | విశాఖపట్నం పేజీలు : 12


# కేటీఆర్, హరీష్‌రావులకు మంత్రి పొన్నం సవాల్




**హైదరాబాద్** తెలంగాణ ఖ్యాతి ఖండాంతరాలు దాటుతుంటే చూసి ఓర్వలేకపోతున్నారని, కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పడిన మొదటి నెల నుంచే విపక్షాలు పిల్లి శాపనార్థాలు పెడుతున్నారని మంత్రి పొన్నం ప్రభాకర్ మండిపడ్డారు. ఈ సందర్భంగా మంగళవారం ఆయన సెక్రటేరియట్ మీడియా పాయింట్ వద్ద మాట్లాడారు. అంతర్జాతీయ అతిథులు రాష్ట్రానికి వస్తే విమర్శలు చేయడం తగదని అన్నారు. బీఆర్ఎస్ నేతలు కేటీఆర్ హరీష్‌రావులకు సవాల్ చేస్తున్నా.. బీఆర్ఎస్ నేతలు కేటీఆర్, హరీష్‌రావులకు మంత్రి పొన్నం ప్రభాకర్ సవాల్ చేశారు. వారు చెప్పిన టైమ్‌కు చర్చకు ఎక్కడికైనా వస్తానని దీనికి వారం రోజుల సమయం ఇస్తున్నానని.. ధైర్యం ఉంటే బహిరంగ చర్చకు వారు రావాలని మంత్రి అన్నారు.దీనిపై చర్చకు ఎక్కడకు రావాలి.. తెలంగాణ భవన్‌కు రావాలా? అబిడ్స్ చౌరస్తాకు రావాలో చెప్పాలన్నారు. రూ. 200 కోట్లు ఖర్చు ఎక్కడ అయ్యాయో చెప్పాలని.. ఖర్చు అయినట్లు నిరూపించాలని.. లేదంటే ముక్కు నెలకు రాయాలని మంత్రి సవాల్ చేశారు.

## రిస్కు తీసుకున్నప్పుడే కలలు సాకారం.. దానికి కేసీఆర్ జీవితమే సాక్ష్యం: కేటీఆర్



**డాలస్:** అమెరికాలో వివిధ కారణాలతో ఇబ్బందులు పడే భారతీయ విద్యార్థులకు అండగా నిలబడతామని బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్‌అన్నారు. ఎన్నో ఆశలతో ఉన్నత విద్య కోసం వచ్చిన విద్యార్థులు, అవగాహన లేక ఏమైనా తప్పు చేస్తే వారికి అవసరమైన న్యాయ సహాయం అందించేందుకు బీఆర్ఎస్ అమెరికా విభాగం తరపున ప్రయత్నం చేస్తామని తెలిపారు. అమెరికా వచ్చిన విద్యార్థులు ఏదైనా కారణంతో తిరిగి వస్తే అతనితోపాటు వారి కుటుంబం ఎంతో ఆవేదనకు గురవుతుందన్నారు చెప్పారు. అందుకే విద్యార్థులకు అండగా నిలబడేందుకు నిర్ణయం తీసుకున్నామని వెల్లడించారు. అయితే విద్యార్థులు కూడా అమెరికా చట్టాలను, అక్కడి సమాజంలో వస్తున్న మార్పులను అర్థం చేసుకొని మసులుకోవాలని సూచించారు. స్థానిక చట్టాలతో పాటు ఇక్కడి పరిస్థితులను ప్రతీ ఒక్క విద్యార్థి అవగాహన చేసుకోవాలన్నారు. అమెరికాలోని డాలస్ పర్యటనలో ఉన్న కేటీఆర్.. యూనివర్సిటీ ఆఫ్ టెక్సాస్ డల్లాస్‌లో చదువుకుంటున్న విద్యార్థులతో మాట్లాడారు. వర్సిటీ విద్యార్థులు అడిగిన పలు ప్రశ్నలకు సమాధానాలు ఇచ్చారు.

## జూన్ 6న చీనాబ్ రైల్వే బ్రిడ్జ్‌ను ప్రారంభించనున్న మోదీ



**జమ్మూ:** ప్రధాని మోదీ జూన్ 6వ తేదీన జమ్మూకశ్మీర్‌లో పర్యటించనున్నారు. ఆ రోజు ఆయన ప్రపంచంలోని అత్యంత ఎత్తైన రైల్వే బ్రిడ్జ్‌ను ప్రారంభించనున్నారు. చీనాబ్ నదిపై ఆ బ్రిడ్జ్‌ను నిర్మించిన విషయం తెలిసిందే. ఏప్రిల్ 22వ తేదీన పెహల్గామ్ ఉగ్రదాడి జరిగిన తర్వాత తొలి సారి ఆయన జమ్మూకశ్మీ ర్‌కు వెళ్తున్నారు. చీనాబ్ నదిపై రైల్వే బ్రిడ్జ్ ఓపెనింగ్ అంశాన్ని పీఎంవో సహాయ మంత్రి జితేంద్ర సింగ్ వెల్లడించారు. మరో మూడు రోజుల్లో చరిత్ర చోటుచేసుకోనున్నట్లు చెప్పారు.

## చంద్రబాబుపై 24 కేసులు ఉన్నాయి.. ఆయన్ను కూడా నడిరోడ్డుపై కొడతారా.. ఏపీ పోలీసులను నిలదీసిన వైఎస్ జగన్



**గుంటూరు జిల్లా :** ఏపీలోని గుంటూరు జిల్లా తెనాలిలో నడిరోడ్డుపై ముగ్గురు యువకులను పోలీసులు చితకబాదిన ఘటనపై మాజీ సీఎం, వైసీపీ అధినేత వైఎస్ జగన్ మండిపడ్డారు. గంజాయి మత్తులో దాడికి ప్రయత్నించారని వారిపై తప్పుడు కేసులు పెట్టి నడిరోడ్డుపై చితకబాదడమేంటని ఆగ్రహం వ్యక్తం చేశారు. కేసులు ఎవరి మీద అయినా ఉండొచ్చని.. ఆ వ్యవహారాన్ని కోర్టులు చూసుకుంటాయని తెలిపారు. ఏపీ సీఎం చంద్రబాబుపై 24 కేసులు ఉన్నాయని.. అలా అని నడిరోడ్డు మీదకు తీసుకొచ్చి తన్నడం ధర్మమేనా? పోలీసులే చట్టాన్ని ఉల్లంఘిస్తారా? ఇలా చేసే నైతికత పోలీసులకు ఉందా అని ప్రశ్నించారు. పరువు ప్రతిష్టలను తీకే హక్కు పోలీసులకు ఉందా అని నిలదీశారు. నడిరోడ్డుపై కొట్టే హక్కు పోలీసులకు ఎవరిచ్చారని అడిగారుతెనాలిలో నడిరోడ్డుపై పోలీసుల చేతిలో హింసకు గురైన యువకుల కుటుంబాలను జగన్ పరామర్శించారు. వారి కుటుంబాలను ఓదార్చారు. వైసీపీ తరఫున వారికి అండగా ఉంటామని భరోసా ఇచ్చారు. అనంతరం ఆయన మీడియాతో మాట్లాడుతూ.. రెడ్‌బుక్ రాజ్యాంగంతో రాష్ట్రం అప్పుల పాలైందని మండిపడ్డారు. రాష్ట్రంలో పోలీసు వ్యవస్థ దిగజారిపోయిందని విమర్శించారు. పోలీసుల వికృత రూపానికి తెనాలి ఘటనే సాక్ష్యమని అన్నారు.

## బనకచర్ల ప్రాజెక్ట్‌ను వ్యతిరేకిస్తున్నాం: మంత్రి ఉత్తమ్




**హైదరాబాద్, జూన్ 03:** గోదావరి నదిపై ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం నిర్మించ తలపెట్టిన బనకచర్ల ప్రాజెక్ట్‌ను వ్యతిరేకిస్తున్నామని రాష్ట్ర నీటి పారుదల శాఖ మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి స్పష్టం చేశారు. అందులోభాగంగా ఈ ప్రాజెక్ట్‌ను అడ్డుకునేందుకు తాము ప్రయత్నాలు చేస్తున్నామని తెలిపారు. మంగళవారం హైదరాబాద్‌లో మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి విలేకర్లతో మాట్లాడుతూ.. ఈ అంశాన్ని ఇప్పటికే కేంద్ర జల్‌శక్తి శాఖ మంత్రి సీఆర్ పాటిల్ దృష్టికి తీసుకు వెళ్లి.. మాట్లాడామన్నారు. ఈ ప్రాజెక్ట్ నిర్మించకుండా అడ్డుకోవాలని ఆయన్ని కోరామని చెప్పారు. అలాగే ఈ ప్రాజెక్ట్‌కు సంబంధించిన అభ్యంతరాలపై ఇప్పటికే కేంద్రానికి తెలియజేశామన్నారు.

ఆ క్రమంలో గోదావరి రివర్ మేనేజ్‌మెంట్ బోర్డు, కేంద్ర జల్‌శక్తి మంత్రికి లేఖలు రాసినట్లు మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి వివరించారు. ఈ ప్రాజెక్ట్ నిర్మాణాన్ని అడ్డుకోవ డానికి ఇంకా ఎలాంటి ప్రయత్నాలు చేయాలో అవన్నీ చేస్తామని మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి తెలిపారు.

## వేములవాడ రాజన్న ఆలయ కోడెల మృతి ఘటనపై ప్రభుత్వం కీలక ఆదేశాలు



**హైదరాబాద్:** వేములవాడ రాజన్న ఆలయంలో ఇటీవల కోడెలు మృతిచెందాయి. ఈ సంఘటన తెలంగాణలో చర్చనీయాంశంగా మారింది. భక్తులు ఇచ్చిన కోడెలు మృతిచెందడంపై పలు అనుమానాలు వ్యక్తం అయ్యాయి. అయితే ఈ సంఘటనపై వెంటనే తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి సంబంధిత అధికారులతో మాట్లాడారు. కోడెల రక్షణకు చర్యలు తీసుకోవాలని అధికారులను ఆదేశించారు. అయితే కోడెలు మృతిచెందిన సంఘటనపై




## మహిళా సంఘాలకు తెలంగాణ సర్కార్ శుభవార్త..

**హైదరాబాద్, జూన్ 03:** తెలంగాణ లోని మహిళా సంఘాలకు రేవంత్ సర్కార్ తీపి కబురు అందించింది. మహిళా సంఘాల ఆదాయం పెంచేందుకు, పర్యావరణ పరిరక్షణకు ప్రభుత్వం చర్యలు చేపట్టింది. ఇందులో భాగంగా మహిళా సంఘాలతో సౌర విద్యుత్ ఉత్పత్తి యూనిట్లు ఏర్పాటు చేయించనుంది. కేంద్ర ప్రభుత్వ పీఎం సూర్యఘర్ పథకం ద్వారా రాష్ట్రంలో సుమారు 10 లక్షల మంది మహిళా సంఘాల సభ్యుల ఇళ్లపై సౌర విద్యుత్ యూనిట్లు ఏర్పాటు చేయాలని లక్ష్యంగా పెట్టుకుంది. దీని ద్వారా 20 ఏళ్ల పాటు మహిళలు ఆదాయం పొందే అవకాశం ఉంది. ఆ వివరాలు..తెలంగాణలోని మహిళా సంఘాలకు రేవంత్ సర్కార్ శుభవార్త చెప్పింది. వారి ఆదాయం పెంచడమే కాక.. పర్యావరణాన్ని పరిరక్షించే దిశగా చర్యలు తీసుకుంటుంది. ఈ క్రమంలో తెలంగాణ సర్కార్ కీలక నిర్ణయం తీసుకుంది. వారితో సౌర విద్యుత్ ఉత్పత్తి యూనిట్లు ఏర్పాటు చేసే దిశగా ప్రణాళికలు రచిస్తోంది. సౌర విద్యుత్ ఉత్పత్తి కోసం కేంద్ర ప్రభుత్వం.. పీఎం సూర్యఘర్ పథకాన్ని ప్రారంభించిన సంగతి తెలిసిందే. ఈ క్రమంలో తెలంగాణ ప్రభుత్వం.. దీని అమలు కోసం మహిళా సంఘాలను ఎన్నుకోవాలని భావిస్తోంది. దీనిలో భాగంగా ప్రతి సంవత్సరం లక్ష మంది మహిళా సంఘాల సభ్యుల ఇళ్లపై సౌర విద్యుత్ యూనిట్లు ఏర్పాటు చేసే దిశగా చర్యలు తీసుకుంటుంది.

## తెలంగాణలో రెండురోజులు మోస్తరు వర్షాలు..!



**హైదరాబాద్, జూన్ 03:** తెలంగాణలో రాగల రెండురోజులు తేలికపాటి నుంచి మోస్తరు వర్షాలు కురిసే అవకాశాలున్నాయని హైదరాబాద్ వాతావరణ కేంద్రం పేర్కొంది. మంగళవారం ఆదిలాబాద్, ఆసిఫాబాద్, మంచిర్యాల, నిర్మల్, నిజామాబాద్, జగిత్యాల, రాజన్న సిరిసిల్ల, సిద్దిపేట, యాదాద్రి భువనగిరి, రంగారెడ్డి, హైదరాబాద్, మేడ్చల్ మల్కాజ్‌గిరి, వికారాబాద్, సంగారెడ్డి, మెదక్, కామారెడ్డి, మహబూబ్‌నగర్, నాగర్ కర్నూల్, వనపర్తి, నారాయణపేట, జోగులాంబ గద్వాల జిల్లాలో వర్షాలు కురిసే అవకాశం ఉందని.. గంటకు 30 నుంచి 40 కిలోమీటర్ల వేగంతో ఈదురుగాలులు వీస్తాయని పేర్కొంది

## తెలంగాణలో రేషన్ కార్డు లబ్ధిదారులకు షాక్.. అలా చేసినవారి కార్డులు రద్దు..!



**హైదరాబాద్, జూన్ 03:** తెలంగాణ ప్రభుత్వం నకిలీ రేషన్ కార్డుదారులపై కొరడా ఝుళిపిస్తోంది. గత 6 నెలలుగా రేషన్ తీసుకోని వారి కార్డులు క్యాన్సిల్ చేయాలని యోచిస్తోంది. ఇప్పటికే అలాంటి కార్డులు 1.59 లక్షలు ఉండగా.. వారిలో 30 శాతం అనర్హులుగా తేలారు. కేంద్ర ఆదేశాలతో వీరి కార్డులు రద్దు కానున్నాయి. ఈ చర్యతో రేషన్ వ్యవస్థలో పారదర్శకత పెరుగుతుందని ప్రభుత్వం ఆశిస్తోంది. ఇక ఇప్పటికే 2 లక్షల కొత్త కార్డులు మంజూరు కాగా.. అనర్హుల తొలగింపు తర్వాత అర్హులైన వారందరికీ కొత్త రేషన్ కార్డులు జారీ చేసేందుకు సర్కార్ చర్యలు చేపట్టింది.

## భూములకు భూధార్ నంబర్ ఏకైక గుర్తింపు మంత్రి పొంగులేటి



**ఖమ్మం:** మనుషులకు ఆధార్ నంబర్ లాగ భూములకు భూధార్ నంబర్ ఏకైక గుర్తింపు అని రెవెన్యూ, సమాచార పౌరసంబంధాల శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి అన్నారు. మంగళవారం ఎర్రపాలెంలో జరిగిన భూభారతి సదస్సులో పాల్గొని ప్రసంగించారు. రైతుల భూ సమస్యలను గ్రామాల్లోనే పరిష్కరించేందుకు భూభారతి చట్టం-2025ను అమలు చేస్తున్నామన్నారు. ఈ భూధార్ నంబర్ ద్వారా భూమి యజమాని, సర్వే నంబర్, విస్తీర్ణం, స్వభావం వంటి వివరాలను సులభంగా, పారదర్శకంగా తెలుసుకోవచ్చని తెలిపారు.బీఆర్ఎస్ ప్రభుత్వ హయాంలో భూ రికార్డులు తారుమారుగత బీఆర్ఎస్ ప్రభుత్వ హయాంలో భూ రికార్డులను తారుమారు చేసి, రైతులకు ఇబ్బందులు కలిగించారని మంత్రి పొంగులేటి ఆరోపించారు. ఈ సమస్యలను అధిగమించేందుకు కాంగ్రెస్ ప్రభుత్వం భూభారతి కార్యక్రమం ద్వారా రెవెన్యూ సదస్సులను ప్రారంభించిందన్నారు. మంగళవారం ప్రారంభమైన రెవెన్యూ సదస్సులు ఈ నెల 20వ తేదీ వరకు జరుగుతాయని తెలిపారు.

ఈ సదస్సుల్లో సాదా బైనామా, మ్యూటేషన్, సర్వే నంబర్ తప్పులు, వారసత్వ సమస్యలు, నిషేధిత భూముల సమస్యలను పరిష్కరిస్తామని చెప్పారు.

న్యూస్-9 సామాజిక అవసరం...సామాన్యుడి ఆయుధం తెలుగు దినపత్రిక
www.news9-india.com
news9.india News9India_ news9telugudaily

# ప్రైవేటు పాఠశాలల కంటే ప్రభుత్వ పాఠశాల లోనే మెరుగైన విద్య

**లక్ష్మీదేవి పేటలో పదవ తరగతి వంద శాతం ఉత్తీర్ణత**
**వెంకటాపూర్ ఎస్టీ సెల్ కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు మూడు వీరేష్**



**ములుగు ప్రతినిధి జూన్ 03**
వెంకటాపూర్:ప్రైవేటు పాఠశాలల కంటే ప్రభుత్వ పాఠశాల లోనే మెరుగైన విద్య అందిస్తున్నారని ఎస్టీ సెల్ వెంకటాపూర్ కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు మూడు వీరేష్ అన్నారు.మంగళవారం ఆయన విలేకరులతో మాట్లాడారు. ప్రభుత్వ పాఠశాలల్లోనే మెరుగైన విద్య ప్రభుత్వ పాఠశాలలో తన విద్యార్థులను చేర్పించి వారి అభ్యున్నతికి కృషి చేయాలని పేర్కొన్నారు. నా కూతురు లక్ష్మీదేవి పేట ప్రభుత్వ పాఠశాలలోని చదివించి పదో తరగతిలో మండలంలో రెండో ర్యాంకు సాధించింది అన్నారు.ఈ విద్యా సంవత్సరం 10వ తరగతిలో ప్రభుత్వ పాఠశాలలో చదివిన విద్యార్థిని విద్యార్థులు టాప్ ర్యాంక్ లో నిలిచారని అన్నారు.లక్ష్మీదేవిపేట పాఠశాలలో అర్హత కలిగిన ఉపాధ్యాయులు పనిచేస్తు న్నారని, సంవత్సరం నుండి విద్యార్థుల పట్ల వ్యక్తిగత శ్రద్ధ తీసుకుంటూ వారికి ఉత్తమ బోధన అందిస్తున్నారని తెలిపారు.ప్రభుత్వ పాఠశాలలో చదివే విద్యార్థులకు ఉచితంగా స్కూల్ యూని ఫామ్, మధ్యాహ్న భోజనం, పాఠ్యపుస్తకాలు నోటు పుస్తకాలు ప్రభుత్వం అందజేస్తుందని వారు పేర్కొన్నారు. మండలంలోని ప్రజలు తమ పిల్లలను ప్రభుత్వ పాఠశాలలో చేర్పించాలని వారు విజ్ఞప్తి చేశారు.

# "వరంగల్‌లో కరోనా కేసుల కలకలం



**వరంగల్ జూన్ 03 :** వరంగల్ జిల్లాలో కరోనా కేసులు కలకలం రేపుతున్నాయి. వరంగల్ ఎంజీఎం ఆస్పత్రికి సమీపంలోని ఓ ప్రైవేటు ఆస్పత్రిలో ఆరుగురికి కరోనా పాజిటివ్ వచ్చినట్లుగా తెలుస్తోంది. తీవ్రమైన దగ్గు, జలుబు, శ్వాస తీసు కోవడంలో ఇబ్బందులు ఎదుర్కొంటున్న వారికి కరోనా టెస్ట్‌లు నిర్వహించగా కరోనా పాజిటివ్‌గా నిర్ధారణ అయినట్లుగా తెలుస్తోంది. తాజా పరిణామంతో ఉమ్మడి వరంగల్ జిల్లాలోని వైద్య ఆరోగ్యశాఖ అలర్టయింది. దేశ వ్యాప్తంగా భారీగా కేసులు నమోదవుతున్న విషయం తెలిసిందే. తెలంగాణలోనూ కేసుల సంఖ్య పెరుగుతోంది.తాజాగా వరంగల్‌లో ఒకే సారి ఆరు వరకు కేసులు నమోదైనట్లుగా తెలుస్తుండగా జనంలో భయాందోళన రేకెత్తుతోంది."

## బీసీ ఎస్సీ ఎస్టీ జేఏసీ రాష్ట్ర కమిటీ ఆదేశాల మేరకు భూపాలపల్లి జిల్లా కేంద్రంలో బీసీ ఎస్సీ ఎస్టీ జేఏసీ ఆధ్వర్యంలో

**తెలంగాణ అమరవీరుల స్థూపం వద్ద అమరవీరులకు పూలమాల వేసి నివాళులు అర్పించిన బిసి ఎస్సి ఎస్టి జేఏసీ కన్వీనర్ కొత్తూరు రవీందర్**



**భూపాల పల్లి జూన్ 03 :** మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్ర సాధన యుద్ధంలో రెడ్డి రావులకు అమృత అధికారం వస్తే బీసీ ఎస్సీ ఎస్టీ ప్రజలకు విషాంధకారం లభించింది ఈ అశుభ సందర్భంలో తెలంగాణ అమరవీరుల స్థూపాలపై "తెలంగాణలో బలైపోయిన అమరవీరులంతా బీసీ ఎస్సీ ఎస్టీ" లు– "అధికారంలోకి వచ్చిందంట అగ్రకుల దొరలు" అనే రెండు లైన్లు అని భూపాలపల్లి జిల్లా కేంద్రంలో ఉన్నటువంటి అమరవీరుల స్తూపం వద్ద రాయడం జరిగిందన్నారు ఇప్పటికైనా బీసీ ఎస్సీ ఎస్టీ సమాజం మేల్కొని బీసీ ఎస్సీ ఎస్టీ జేఏసీలో అంతర్భాగమై 93 శాతం ఉండేటువంటి బీసీ ఎస్సీ ఎస్టీల రాజ్యాన్ని సాధించుకోవాలని అన్నారు ఈ కార్యక్రమంలో కాసగాని దేవేందర్ గౌడ్ ,హబీబ్ పాషా కండే రవి, పుల్ల అశోక్, పర్ల పెల్లి కుమార్ ,నేరెళ్ల రమేష్ కోరళ్ళ శ్యామ్,రవీందర్ బోయిని ప్రసాద్,ప్రతాప్ తదితరులు పాల్గొన్నారు

# తల్లితో అక్రమ సంబంధం..కూతురిపై అత్యాచారం

**-దగ్గరుండి ప్రియుడికి సహకరించిన తల్లి**
**-నిలదీసిన గ్రామస్తులపై కత్తులతో దాడి చేసేందుకు యత్నం**
**-పోలీసులకు సమాచారం అందించిన గ్రామస్తులు**
**-నిందితులను పోలీసులు అదుపులోకి తీసుకున్నట్లు సమాచారం?**





**మొగుళ్ళ పల్లి జూన్ 03**
తల్లితో అక్రమ సంబంధం పెట్టుకున్న వ్యక్తి తన కూతురిపై కన్నేశాడు. దీంతో ప్రియుడి కోరికను తీర్చేందుకు ప్రియురాలు తన కూతురిని బలి చేసిన సంఘటన జయశంకర్ భూపాలపల్లి జిల్లా మొగుళ్లపల్లి మండలంలోని మేదరమట్ల గ్రామంలో చోటుచేసుకుంది. గ్రామస్తుల సమాచారం మేరకు మేదరమట్ల గ్రామానికి చెందిన కొడారి సదానందంకు టేకుమట్ల మండలంలోని అంకుశాపురం గ్రామానికి చెందిన రాధతో గత 20 సంవత్సరాల క్రితం వివాహం జరిగింది. వీరి అన్యోన్యమైన దాంపత్య జీవితంలో ఇద్దరు కుమార్తెలకు జన్మనిచ్చారు. కాగా గత 5 సంవత్సరాల క్రితం కొడారి సదానందం మొగుళ్లపల్లి మండలంలోని అంకుశాపురం గ్రామంలో బైక్ పై నుండి వెళుతూ కింద జారి పడటంతో తీవ్ర గాయాల పాలైన ఆయన అక్కడికక్కడే మృతి చెందాడు. భర్త చనిపోయాక కొడారి రాధ కూలి పనులు చేసుకుంటూ తన చిన్న కుమార్తెతో మేదరమట్ల గ్రామంలో జీవనాన్ని కొనసాగిస్తూ..పెద్ద కుమార్తెను తన తల్లి గారి ఇంటి వద్ద ఉంచిందని, ఈ క్రమంలో మేదరమట్ల గ్రామానికి చెందిన కొడారి కుమార్ భార్య గత ఎనిమిది సంవత్సరాల క్రితం చనిపోవడంతో..ఒంటరిగా ఉన్న కుమార్ కొడారి రాధపై కన్నేశాడు. ఆమెతో అక్రమ సంబంధం పెట్టుకున్న కుమార్ ఆమె చిన్న కుమార్తె పై కన్నేశాడు. దీంతో ప్రియుడి కోరికను ఎలాగైనా తీర్చాలని, కన్న కూతురిని ప్రియుడి దగ్గరకు పంపిస్తే..ఆ మైనర్ బాలిక ఒప్పుకోకపోవడంతో..ఆ అమ్మాయి కాళ్ళను తాళ్లతో మంచానికి కట్టివేసి..ఆ అమ్మాయి వెంట్రుకలను బలవంతంగా తన తల్లి గట్టిగా వెనక్కి లాగి.. నిస్సహాయ స్థితిలో ఉన్న ఆ అమ్మాయిని తన ప్రియుడు బలవంతంగా రేప్ చేస్తూ.. ఇష్టమొచ్చినట్లుగా ఆ అమ్మాయిని ఎక్కడపడితే అక్కడ కొరుకుతూ..నరకయాతనను చూపిస్తూ. .అత్యాచారం చేసి..విపరీతంగా కొట్టి..గత వారం రోజుల క్రితం ఇంట్లో నుంచి బయటకు వెళ్లిపోయారు.సోమవారం రాత్రి తిరిగి ఇంటికి వచ్చారనిఈ విషయం ఆ నోటా ఈ నోటా బయటకు పొక్కడంతో..గ్రామస్తులంతా వారిని నిలదీయగా..గ్రామస్తులపై కత్తులతో దాడి చేసేందుకు వారు యత్నిస్తుండగా..గ్రామస్తులు పోలీసులకు సమాచారం ఇచ్చారని, దీంతో రంగ ప్రవేశం చేసిన పోలీసులు నిందితులను అదుపులోకి తీసుకున్నట్లు సమాచారం. ప్రస్తుతం రేప్ కాబడిన ఆ మైనర్ బాలిక చావు బతుకుల మధ్య కొట్టుమిట్టులాడుతుందని గ్రామస్తులు మీడియాకు సమాచారం అందించారు.కన్న తల్లే కన్న కూతురిని కామాంధుడికి బలిచ్చేందుకు సిద్ధమైన ఈ సంఘటన ప్రతి ఒక్కరిని కలచివేస్తుంది. పోలీస్ అధికారులు ఈ ఘటనపై ఇంక్వైర్ చేసి నింది తులను కఠినంగా శిక్షించాలని,ఆ బాలికకు మంచి వైద్యం అందించాలని గ్రామస్తులు విజ్ఞప్తి చేస్తున్నారు.

# ప్లాస్టిక్ ను అరికడదాం..ప్రకృతిని రక్షిద్దాం

**జూన్ 5 ప్రపంచ పర్యావరణ దినోత్సవం సందర్భంగా ప్లాస్టిక్ ను నిర్మూలిద్దాం.**
**అటవీశాఖ రెంజర్ అబ్దుల్ రెహమాన్.**





**ములుగు ప్రతినిధి జూన్ 03 :**అడవిలో ప్లాస్టిక్ కాలుష్యాన్ని నివారించడానికి, ప్లాస్టిక్ వ్యర్థాలను, అడవిలో విసిరి వేయకుండా చూడాలని, ఫారెస్ట్ రేంజ్ ఆఫీసర్ అబ్దుల్ రెహమాన్ అన్నారు.ఈ సందర్భంగా మాట్లాడుతూ,ప్లాస్టిక్ సంచులు, బాటిళ్లు మరియు ఇతర ప్లాస్టిక్ వస్తువులను, పునర్వినియోగం చేయాలి,లేదా పారవేయాలి కానీ,అడవిలో ప్లాస్టిక్ పడవేయ వద్దని, పర్యావరణానికి, మరియు వన్యప్రాణులకు, హానికరంగా మారుతున్నాయని,ప్లాస్టిక్ వాడకాన్ని తగ్గించాలని ప్లాస్టిక్ సంచుల బదులు వస్త్ర సంచులు పునర్వినియోగ బాటిళ్లు ఉపయోగించాలని,ప్లాస్టిక్ వ్యర్థాలను ప్రత్యేక కంటైనర్లలో వేరు చేసి పారి వేయాలని, ప్లాస్టిక్ వ్యర్థాలను తిరిగి ఉపయోగించగలిగే విధంగా రీసైకిల్ చేయాలని, అడవిలో ప్లాస్టిక్ వ్యర్థాలను విసిరి వేయ వద్దని సూచించారు.మేడారం,తాడ్వాయి,ఏటూరునాగారం అభయారణ్యంలో,ప్లాస్టిక్ వస్తువుల వాడకాన్ని క్రమేపి తగ్గించడంపై, అటవీశాఖ అడుగులు వేస్తుందని, ఇప్పటికే ఈ ప్రాంతాన్ని ప్లాస్టిక్ ఫ్రీ జోన్గా ప్రకటిస్తూ, పలు రకాల పర్యావరణ కార్యక్రమాలను చేపడుతుంది. ప్లాస్టిక్ నిషేధించేందుకు కఠిన నిబంధనలు, అమలు చేస్తున్నామని అన్నారు. ఈ కార్యక్రమంలో, అటవీశాఖ సెక్షన్ ఆఫీసర్లు,బీట్ ఆఫీసర్లు,బేస్ క్యాంప్ పాల్గొన్నారు.

# గుర్రం కృష్ణ ప్రసాద్ గౌడ్ కు ఉత్తమ సేవా పురస్కారం

**సీఎం రేవంత్ రెడ్డి చేతుల మీదుగా గ్యాలంట్రీ అవార్డును అందుకోనున్న ఎస్సై కృష్ణ ప్రసాద్ గౌడ్.**

**ములుగు ప్రతినిధి జూన్ 03 :**ప్రపంచమంతా నిద్రలో ఉంటే తాను మాత్రం మేలుకొని శాంతి భద్రతల పరిరక్షణ నిమిత్తం కాపలా కాసే వాడే పోలీస్.ఎండనక వాననకా..రేయనక పగలనకా.. కుటుంబంతో కలిసి పండగ పబ్బాలను కూడా త్యజించి, ప్రజల కోసం జీవించి మరణించే వరకు కూడా నిత్యం సేవ చేసేవాడే పోలీస్.24 గంటలు ఉద్యోగం చేసేది ఒక్క పోలీస్ ఉద్యోగమే..పోలీసులు లేని సమాజాన్ని ఊహించుకోలేం.ప్రతి ఒక్కరు ఏ ఆపదకైనా ఆశ్రయించేది పోలీసులనే.. ప్రభుత్వం అంటే ముందుగా గుర్తుకువచ్చేది పోలీసు.అన్ని పరిస్థితుల్లో అన్ని వేళల్లో పోలీసులే ముందుంటారు.!!సంపన్నుడు మొదలు.. సామాన్యుడి వరకు ప్రతి ఒక్కరు ప్రతి అవసరానికి సాయం కోరేది పోలీసులనే..దండెత్తి వచ్చే శత్రువుల నుంచి దేశాన్ని కాపాడేవారు సైనిక జవానులైతే..అంతర్గత శత్రువుల నుంచి ప్రజలను కాపాడి వారి భద్రతకు భరోసా ఇచ్చేది, సామాజిక ఆస్తులను సంరక్షించేది పోలీసులు మాత్రమే..!! శాంతి భద్రతలను అదుపులో పెట్టడంనేరాలను నియంత్రించడం పోలీస్ కింకర్తవ్యం.!!ఈ కోవలోనే హనుమకొండ జిల్లా అంబాల గ్రామానికి చెందిన గుర్రం సుదర్శన్ గౌడ్ భాగ్యలక్ష్మి పుణ్య దంపతుల ద్వితీయ తనయుడు గుర్రం కృష్ణ ప్రసాద్ గౌడ్ పోలీస్ కావాలనే మక్కువతో ఎస్సై ఉద్యోగాన్ని సాధించి,భద్రాద్రి కొత్తగూడెం జిల్లా చర్ల పోలీస్ స్టేషన్లో ప్రొబెషనరి ఎస్ఐగా విధులు నిర్వహించి, ములుగు జిల్లా వాజేడులో ఎస్సైగా మొదటి పోస్టింగ్ తీసుకొని మూడు సంవత్సరాలు విధులు నిర్వహించి, అనంతరం జయశంకర్ భూపాలపల్లి జిల్లా రేగొండలో రెండు సంవత్సరాలు ఎస్సైగా విధులు నిర్వహించి, తదుపరి చిట్యాలలో ఎస్సైగా రెండు సంవత్సరాలు విధులు నిర్వహించి, మళ్లీ ములుగు జిల్లా ఏటూరునాగారంలో విధులు నిర్వహించి, ప్రస్తుతం పెరూర్ పోలీస్ స్టేషన్లో విధులు నిర్వహిస్తూ, ఏజెన్సీ ప్రాంతంలోని ప్రజలకు ఎనలేని సేవలు అందిస్తున్న గుర్రం కృష్ణ ప్రసాద్ గౌడ్ కృషిని గుర్తించిన రాష్ట్ర ప్రభుత్వం జూన్ 2వ తేదీన ముఖ్యమంత్రి ఎనుముల రేవంత్ రెడ్డి చేతుల మీదుగా ఆయనకు గ్యాలంట్రీ అవార్డును అందివ్వనున్నారు. నీతి నిజాయితీకి మారుపేరు యంగ్ అండ్ డైనమిక్ పోలీస్ ఆఫీసర్ గుర్రం కృష్ణ ప్రసాద్ గౌడ్ కు ఉత్తమ సేవ పురస్కారం రావడం పట్ల ఆయన స్వగ్రామం అంబాల గ్రామంలోనే కాకుండా.. ఎస్ఐగా విధులు



నిర్వహించిన వివిధ మండలాల ప్రజలు కూడా హర్షం వ్యక్తం చేస్తున్నారు. గుర్రం కృష్ణ ప్రసాద్ గౌడ్ భవిష్యత్తులో ఇంకా ఉన్నతమైన శిఖరాలను అధిరోహించి, కీలక బాధ్యతలు పొంది, పోలీస్ శాఖకు ఇంకా మంచి పేరు తీసుకురావాలని ఉమ్మడి వరంగల్ జిల్లా ప్రజలు కోరుకుంటున్నారు

# మేడారం మహా జాతర శాశ్వత పనులు చేపట్టాలి

**అన్ని శాఖల అధికారులు ముందస్తు ప్రణాళిక సిద్ధం చేసుకోవాలి.**
**భారీ వర్షాల కారణంగా ఎలాంటి నష్టం జరగకుండా చర్యలు చేపట్టాలి.**
**సీజనల్ వ్యాధులపై ప్రజలకు అవగాహన సదస్సులు నిర్వహించాలి.**
**రాష్ట్ర పంచాయతీ రాజ్, గ్రామీణాభివృద్ధి, గ్రామీణ నీటి సరఫరా మరియు స్త్రీ, శిశు సంక్షేమ శాఖ మంత్రి ధనసరి అనసూయ సీతక్క**



**ములుగు ప్రతినిధి జూన్ 03 :**వచ్చే సంవత్సరం (2026)లో జరగనున్న మేడారం మహాజాతను విజయవంతం చేయడానికి అన్ని శాఖల అధికారులు సమన్వయంతో ముందస్తు ప్రణాళిక సిద్ధం చేసుకోవాలని రాష్ట్ర పంచాయతీ రాజ్, గ్రామీణాభివృద్ధి, గ్రామీణ నీటి సరఫరా స్త్రీ, శిశు సంక్షేమ శాఖ మంత్రి ధనసరి అనసూయ సీతక్క.జిల్లా అధికారులను ఆదేశించారు. వర్షాకాలం రాబోతున్నందున ప్రకృతి వైపరీత్యాల నుండి ప్రజల ప్రాణ, ఆస్తి రక్షణ కొరకు ముందస్తు చర్యలు చేపట్టాలని,జిల్లాలో ఎలాంటి నష్టం జరగకుండా చర్యలు తీసు కోవాలని అన్నారు.మంగళవారం కలెక్టరేట్ సమావేశ మందిరం లో మంత్రి సీతక్క రానున్న మేడారం మహా జాతరను, భారీ వర్షాలు పురస్కరించుకొని జిల్లా కలెక్టర్ దివాకర టి.ఎస్., ఎస్ పి శబరిష్, ఐటిడిఏ పిఓ చిత్ర మిశ్రా, డిఎఫ్ ఓ రాహూల్ కిషన్ జాదవ్, జిల్లా అదనపు కలెక్టర్లు మహేందర్ జి, సంపత్ రావు, గ్రంథాలయ సంస్థ చైర్మన్ రవి చందర్ లతో కలిసి జిల్లా అధికారులతోసమీక్ష సమావేశం నిర్వహించారు.ఈ సందర్భంగా మంత్రి సీతక్క మాట్లాడుతూ గతంలో జరిగిన మహా మేడారం జాతర సందర్భంగా పనిచేసిన జిల్లా అధికారులు నేటికీ జిల్లా అధికారులుగా బాధ్యతలు నిర్వహిస్తున్నారని, జాతర అనుభవాలను దృష్టిలో ఉంచుకొని భక్తులకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా సకాలంలో ఏర్పాట్లను పూర్తి చేయాలని సూచించారు. ఇప్పటికే 33 కోట్ల రూపాయలతో రోడ్డు నిర్మాణ పనులు జరుగుతున్నాయని, రానున్న రోజులలో జాతరలో శ్వాశత పనులను నాణ్యతతో పూర్తి చేయడానికి చర్యలు తీసుకోవాలని కలెక్టర్ ను ఆదేశించారు.ముఖ్యంగా జాతర సమయం లో మేడారంలోని పరిసరాలు అపరిశుభ్రంగా మారకుండా భక్తులకు ఇబ్బందులు కలగకుండా పనులు చేయాలని తెలిపారు. పూర్తిస్థాయిలో మరుగుదొడ్లను ఏర్పాటు చేయడంతో పాటు నిరంతరం మంచినీటిని సరఫరా చేయాలని, గద్దెల ప్రాంతంలో భక్తులు ఇబ్బందులు పడకుండా చర్యలు తీసుకోవాలని అన్నారు. జిల్లా పోలీసు యంత్రాంగం ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా ప్రతిష్టమైన భద్రత ఏర్పాటు చేయాలని, భక్తులు సులభతరంగా దర్శనాలు ముగించుకునే విధంగా క్యూ లైన్లు, వాటి పై షేడ్ ఏర్పాట్లు చేయాలని సూచించారు. రానున్న రోజుల్లో భారీ వర్షాలు పడే ఉన్న కారణంగా గ్రామాలలోని కాలువలను ఎప్పటికప్పుడు శుభ్రం చేయాలని, నీరు ప్రవహించే కాలువల లోని గుర్రపు డెక్క మొక్కలను తొలగించాలని తెలిపారు. గత వర్షాకాలంలో జిల్లా యంత్రాంగం ముందస్తు ప్రాణాలతో సిద్ధం చేసుకుని పలు చర్యలు తీసుకోవడంతో ఏలాంటి ప్రాణాలు నష్టం జరగలేదని అన్నారు. జిల్లా కేంద్రం నుండి ఏటూరునాగారం వరకు గల జాతీయ రహదారి ఇరువైపుల గల చెట్లను అటవీ శాఖ, ఆర్ అండ్ బి సిబ్బంది పర్యవేక్షించాలని, అందులో బలహీనమైన చెట్లను గుర్తించి వాటిని తొలగించాలని సూచించారు. జిల్లాలోని లోతట్టు గ్రామాలు, ప్రాంతాలపై ప్రత్యేక దృష్టి సారించాలని, ప్రజారక్షణ దిశగా చర్యలు తీసుకోవాలని తెలిపారు. వర్షాల కారణంగా ఏర్పడే వరద ప్రభావంతో రహదారులు దెబ్బతినకుండా ముందస్తు ప్రణాళిక సిద్ధం చేసుకోవాలని, పూరిత పరిస్థితులలో ప్రజలకు త్రాగునీరు, ఆహారం పంపిణీపై దృష్టి సారించాలని తెలిపారు. గత అనుభవాల దృష్ట్యా అధికారులు సమన్వయంతో పని చేసి జిల్లా ప్రజలకు అందుబాటులో ఉంటూ సేవలు అందించాలని తెలిపారు. మండల అధికారులు సమన్వయంతో పని చేయాలని, మండలంలో ఎలాంటి అవాంఛనీయ ఘటనలు చోటు చేసుకోకుండా బాధ్యతగా వ్యవహరించాలని తెలిపారు. వర్షాకాలంలో ఏర్పడే ఆకస్మిక వరదలకు రక్షణ చర్యలు చేపట్టాలని, వరద ప్రభావిత రహదారులు, వంతెనల రక్షణకు ప్రత్యేక కార్యచరణ తయారు చేయాలని ఆదేశించారు.ఏదైనా సమస్య ఉంటే అగ్నిమాపక శాఖ అప్రమత్తంగా ఉంటూ అవసరమైన చర్యలకు సిద్ధంగా ఉండాలని, లైవ్ జాకెట్స్, చిన్న పడవలు, తాళ్లు, కటింగ్ పరికరాలు అందుబాటులో ఉంచుకోవాలని తెలిపారు. గ్రామాలలో ప్రజలకు అవగాహన కల్పిస్తూ అవసరమైన చర్యలు చేపట్టాలని తెలిపారు.గతంలో అనుభవాలను దృష్టిలో ఉంచుకొని జిల్లాలోని కటాఫ్ గ్రామాలను గుర్తించి ప్రజలను అవసరం మేరకు సురక్షిత ప్రాంతాలకు తరలించే విధంగా చర్యలు తీసుకోవాలని,3 నెలలకు సరిపడా నిత్యవసర సరుకులు అందుబాటులో ఉంచాలని తెలిపారు. జిల్లాలోని కటాఫ్ గ్రామాలు, హాబిటేషన్ లలో ప్రభావిత ప్రాంతాలను గుర్తించి పూర్తి వివరాలు, తీసుకునే చర్యలపై నివేదిక రూపొందించి ఈ నెల 30వ తేదీలోగా అందించాలని తెలిపారు. పశువుల రక్షణపై దృష్టి సారించడంతో పాటు ధాన్యం కొనుగోలు ప్రక్రియను వేగవంతం చేయాలని తెలిపారు.వాగుల సమీపంలో ఉన్న గ్రామాల ప్రజలకు అప్రమత్తత చర్యలపై అవగాహన కల్పించాలని, రెవెన్యూ, పోలీస్, పంచాయితీ శాఖల అధికారులు టీం గా పని చేయాలని, గ్రామాలలో శిథిలావస్థలో ఉండి కూలిపోయే స్థితిలో ఉన్న ఇండ్లను గుర్తించాలని, గ్రామానికి ఒక బృందాన్ని ఏర్పాటు చేయాలని తెలిపారు.ప్రభావిత హాబిటేషన్లలోని ప్రజలను సురక్షిత ప్రాంతాలలోని పాఠశాలలు, రైతు వేదికలకు తరలించాలని,త్రాగునీటి సరఫరాకు ప్రణాళిక రూపొందించాలని, క్లోరినేషన్, బ్లీచింగ్ ఏర్పాట్లు పర్యవేక్షించాలని తెలిపారు. గోదావరి, జంపన్న వాగు వద్ద నీటి ప్రవాహాన్ని ఎప్పటికప్పుడు పర్యవేక్షిస్తూముందస్తు ఏర్పాట్లపై అందరిని అప్రమత్తం చేయాలని తెలిపారు. రెస్క్యూ బృందాన్ని సిద్ధం చేయాలని, ఎవరు చేపలు పట్టకుండా అవగాహన కల్పించాలని తెలిపారు.జిల్లాలోని మండలాలలో 3 నెలలకు సరిపడా సరుకులు తీసుకోవాలని, ఏజెన్సీ ఏరియాలలో ప్రజలకు అసౌకర్యం కలగకుండా తగు ప్రణాళిక రూపొందించుకోవాలని తెలిపారు.జూన్, జులై, ఆగస్టు నెలలో చౌక ధరల దుకాణాలలో అవసరమైన ఏర్పాట్లు చేయాలని తెలిపారు. రోడ్లు రహదారులు, వంతెనల మరమ్మత్తులపై చర్యలు తీసుకోవాలని, వర్షాకాలంలో భారీ వర్షాలతో పంట నష్టపోకుండా అవసరమైన చర్యలు చేపట్టి రైతులకు అవగాహన కల్పించాలని తెలిపారు. లోతట్టు ప్రాంతాలను గుర్తించి వరద ప్రవాహాలపై ప్రజలను ఎప్పటికప్పుడు అప్రమత్తం చేస్తూ ప్రజల రక్షణ దిశగా చర్యలు చేపట్టాలని తెలిపారు. అన్ని శాఖల అధికారులు, సిబ్బంది స్థానికంగా అందుబాటులో ఉండాలని, అన్ని శాఖల అధికారులతో గ్రూపు ఏర్పాటు చేసుకోవాలని తెలిపారు. తప్పుడు సమాచారాలు ప్రచారంపై అప్రమత్తంగా ఉండాలని, ఖచ్చితమైన సమాచారాన్ని ప్రజలకు అందిస్తూ భరోసా ఇవ్వాలని తెలిపారు. వైద్య ఆరోగ్యశాఖ ఆధ్వర్యంలో అవసరమైన వైద్య సేవలు అందించాలని,ఓ ఆర్ ఎస్,యాంటీబయోటిక్, అవసరమైన మందులు అందుబాటులో ఉంచుకోవాలని, ఎల్లవేళలా అందుబాటులో ఉండే విధంగా విధులలో బదిలీల ప్రణాళిక తయారుచేసి అందించాలని తెలిపారు. మలేరియా, డెంగ్యూ వ్యాధుల వ్యాప్తిని నియంత్రించేందుకు ఫాగింగ్ మిషన్లు ఏర్పాటు చేసుకోవాలని, టెస్టింగ్ కిట్స్ సమకూర్చుకోవాలని తెలిపారు. లోతట్టు ప్రాంతాలలో ప్రజల రక్షణ కోసం బృందాలను ఏర్పాటు చేయడంతో పాటు పారిశుధ్యం పై ప్రత్యేక దృష్టి సారించాలని, బ్లీచింగ్ పౌడర్ పిచికారి చేయాలని, ప్రతి శుక్రవారం డ్రైడే నిర్వహించే విధంగా చర్యలు తీసుకోవాలని తెలిపారు. వర్షాకాలంలో జిల్లాలో ఏర్పడే ప్రకృతి వైపరీత్యాల పరిస్థితులలో అధికార యంత్రాంగం సమిష్టిగా పని చేసి ప్రజలకు భరోసా అందించాలని తెలిపారు.భారీ వర్షాలను, మేడారం మహా జాతర జిల్లా యంత్రాంగం సవాల్ గా స్వీకరించి అప్రమత్తంగా ఉండాలని మంత్రి సీతక్క అన్నారు.ఈ కార్యక్రమంలో డి ఎస్ పి రవీందర్, ఆర్డీఓ వెంకటేష్, జిల్లా అధికారులు, మండల అధికారులు, మేడారం పూజారులు, తదితరులు పాల్గొన్నారు.

# గోవిందరావుపేట మండల పరిధిలో వ్యవసాయ విత్తన షాపులపై తనిఖీ

## వ్యవసాయ అధికారి జితేందర్ రెడ్డి





**ములుగు ప్రతినిధి జూన్ 03 :**కలెక్టర్ ఆదేశాను సారము వ్యవసాయ శాఖ పోలీస్ శాఖ సంయుక్తంగా గోవిం దరావుపేట మండలంలోని పసర చల్వాయి గోవిందరావుపేట గ్రామాల్లో విత్తన విక్రయం చేస్తున్నటువంటి షాపులను ఆకస్మికంగా తనిఖీ చేయడం జరిగింది. ఈ సందర్భంగా గోవిందరావుపేట మండల వ్యవసాయ అధికారి జితేందర్ రెడ్డి మాట్లాడుతూ రైతులు కంపల్సరీ ఆతీకృత డీలర్ వద్ద మాత్రమే విత్తనాలు కొనుగోలు చేయాలని కొనుగోలు చేసిన పిమట రసీదు తీసుకొని అట్టి రసీదుని పంట కాల మొత్తం కూడా భద్రపరు చుకోవాలని అదేవిధంగా విత్తన విక్రయ షాపు యజమానులు కంపల్సరీ బిల్స్ ఇవ్వాలని ఆ బిల్లుపై ప్లాట్ నెంబర్ ఎక్స్పైరీ డేట్ మెన్షన్ చేసి సంతకం చేసి ఇవ్వవలసిందిగా ఆదేశించడం జరిగింది.
ఇట్టి తనిఖీలలో టాస్కోఫోర్స్ సిఐ రమేష్, గోవిందరావుపేట ఎస్సై కమలాకర్ గోవిందరావుపేట మండల వ్యవసాయ అధికారి పాల్గొన్నారు.

www.news9-india.com
news9.india News9India_ news9telugudaily
న్యూస్-9
సామాజిక అవసరం...సామాన్యుడి ఆయుధం
తెలుగు దినపత్రిక
బుధవారం 04 జూన్ 2025


# రైతుల భూ సమస్యలను తీర్చడానికి తీసుకొచ్చి గొప్ప చట్టం భూ భారతి చట్టమన్న ఎమ్మెల్యే నాగరాజు గారు

**భూభారతి చట్టంలోని అప్పీలు ద్వారా భూ సమస్యలకు పరిష్కారన్న ఎమ్మెల్యే నాగరాజు గారు ప్రజా ప్రభుత్వం ప్రజల వద్దకే పాలనలో భాగంగా రైతుల కోసం గ్రామాలకు తరలివచ్చిన అధికారులుద**



**హన్మకొండ జిల్లా....**భూభారతి నూతన రెవెన్యూ చట్టం అమల్లో భాగంగా నేటి నుంచి రాష్ట్ర వ్యాప్తంగా భూ భారతీ సదస్సు కార్యక్రమంలో భాగంగా నేడు ఐనవోలు మండల పరిధిలోని పున్నెల్ గ్రామంలో జరిగిన రెవిన్యూ సదస్సులో గౌరవ హన్మకొండ జిల్లా కలెక్టర్ పి. ప్రావీణ్య గారు, టెస్కాబ్ చైర్మన్ మార్నేని రవీందర్ రావు గారితో కలిసి పాల్గొన్న వర్ధన్నపేట నియోజకవర్గ ఎమ్మెల్యే విశ్రాంత ఐపీఎస్ అధికారి శ్రీ కేఆర్ నాగరాజు గారు....తొలుత ఎమ్మెల్యే నాగరాజు గారికి పుష్పగుచ్చం అందజేసి శాలువాతో సత్కరించి ఘన స్వాగతం పలికారు...అనంతరం డాక్టర్ బాబాసాహెబ్ అంబేద్కర్ గారి విగ్రహానికి పూలమాల వేసి నివాళులర్పించిన ఎమ్మెల్యే నాగరాజు గారు చైర్మన్ మార్నేని గారు..భూ భారతి రెవెన్యు సదస్సులో ఏర్పాటు చేసిన హెల్ప్ డెస్క్, జనరల్ డెస్క్ ల వద్ద సదుపాయాలను పరిశీలించి, రైతులు సమర్పించిన దరఖాస్తులను పరిశీలించి అధికారులకు పలు సూచనలు చేస్తున్న ఎమ్మెల్యే నాగరాజు గారు....ఈ సందర్భంగా ఎమ్మెల్యే నాగరాజు గారు మాట్లాడుతూ:-...గత ప్రభుత్వం ప్రవేశపెట్టిన ధరణి పోర్టల్ ద్వారా అనేకమంది పేద రైతులు ఇబ్బందులకు గురయ్యారని వేల ఎకరాల భూములు గల్లంతయ్యాయని ప్రస్తుతం కాంగ్రెస్ ప్రభుత్వం తీసుకురానున్న భూభారతి చట్టం ద్వారా రైతులకు ఎంతో మేలు జరుగుతుందని అన్నారు..గతంలో ఉన్న ధరణిలో అనేక లోపాలు ఉన్నాయని రాష్ట్ర ప్రభుత్వం గుర్తించి ధరణి స్థానంలో కొత్త చట్టాన్ని తీసుకువచ్చేందుకు మేధావులు, రైతు సంఘాలు, అందరితో చర్చించి గత చట్టంలోని లోపాలను సవరిస్తూ కొత్త చట్టం భూ భారతిని తీసుకు వచ్చిందన్నారు. లోపభూయిష్టంగా ఉన్న ధరణి వల్ల పట్టా జారీలో ఏదేని పొరపాటు జరిగితే అప్పీలు చేయడానికి ఆవకాశం లేదని, రైతులు సివిల్ కోర్టు చుట్టూ తిరగాల్సి వచ్చేదని దానివల్ల ఎన్నో ఇబ్బందులు ఎదుర్కొన్నారని తెలిపారు. తమ ప్రభుత్వం అధికారం లోకి వస్తే ధరణి స్థానంలో భూ భారతి తెస్తామని చెప్పిన ప్రకారం సీనియర్ అధికారులతో అన్ని రాష్ట్రాల్లో విచారణ చేసి సులువైన పటిష్టమైన చట్టాన్ని అమల్లోకి తెచ్చినట్లు తెలిపారు. భూములు కొన్నా, అమ్మినా లైసెన్స్ సర్వేయర్ ద్వారా హద్దులతో మ్యాపు తయారు చేసి పట్టాదారు పాసు పుస్తకాల్లో నమోదు చేస్తారని తద్వారా భూమి గుర్తింపుకు అవకాశం కలుగుతుందని తెలిపారు. తహసీల్దార్ ద్వారా ఏదేని పొరపాటు జరిగితే ఆర్డిఓ, ఆర్డిఓ నుండి కలెక్టర్, కలెక్టర్ నుండి భూ ట్రిబ్యునల్ నకు వెళ్ళడానికి అవకాశం కల్పించినట్లు తెలిపారు. ఉచిత న్యాయ సహాయ సేవలు అందించడానికి అవకాశం కల్పించారని అన్నారు. ప్రతి సంవత్సరం డిసెంబర్ 31వ తేదీన రికార్డుల నవీకరణలను చేయడానికి అవకాశం కల్పించినట్లు తెలిపారు. ప్రజలకు ఆధార్ ఎలా ఉందో అలానే భూములకు భూదార్ జారీ చేయనున్నట్లు తెలిపారు. ఈ సదస్సుల్లో దరఖాస్తు చేసుకున్న వారికి దరఖాస్తులను పరిశీలించి వచ్చే నెల జూన్ 2 న పట్టా పాస్ పుస్తకాలను అందజేయనున్నట్లు ఎమ్మెల్యే నాగరాజు సభ ముఖంగా తెలిపారు...అలాగే మీకు ఏ సమస్య నా డయల్ యువర్ ఎమ్మెల్యే 8096107107 సమస్యలను పరిష్కరించుకోవాలని ఎమ్మెల్యే నాగరాజు గారు తెలిపారు...ఈ కార్యక్రమంలో తహసీల్దార్ విక్రమ్, రెవిన్యూ సిబ్బంది, ప్రజా ప్రతినిధులు, రైతులు తదితరలు పాల్గొన్నారు.....

# మంత్రి సీతక్క పెద్ద మనసుకు మల్లంపల్లి బి ఆర్ ఎస్ కార్యకర్తలు ఫిదా

**- జేడీ మల్లం పల్లి మండలాలుగా నామకరణం**
**- గత ప్రభుత్వం విస్మరించిన ప్రజా ప్రభుత్వం ఏర్పాటు జరిగిన వెంటనే మల్లం పల్లి మండలం ఏర్పాటు - మల్లం పల్లి మండలం కోసం ప్రభుత్వం లో ఉండి సాధించకపోయిన జగదీశ్ గారి మరణం అనంతరం ఆయన పేరుతో జేడీ మల్లం పల్లి మండలం గా ప్రకటించిన ప్రజా ప్రభుత్వం**



**జేడీ మల్లం పల్లి :** తమ అభిమాన నాయకుడు కుసుమ జగదీష్ జ్ఞాపకార్థం ఆయన పేరు మీద జేడీ మల్లంపల్లి మండలాన్ని ఏర్పాటు చేసినందుకు కృతజ్ఞతగా మంత్రి సీతక్కకు పాదాభివందనము చేసిన బి ఆర్ ఎస్ కార్యకర్తలుపాదాభివందనం చేసే ప్రయత్నం చేసిన కార్యకర్తను నివారించిన మంత్రి సీతక్క తమ 15 సంవత్సరాల ఆకాంక్ష అయినా మల్లం పెల్లి మండలాన్ని ఏర్పాటు చేయడమే కాకుండా, తమ అభిమాన నాయకుడైన జగదీష్ గారి పేరు మీద మండలాన్ని ఏర్పాటు చేసినందుకు సీతక్కకు రుణపడి ఉంటామని వెల్లడించిన టిఆర్ఎస్ కార్యకర్తలుఎవరికి సాధ్యం కానీ మండల ఏర్పాటను సీతక్క నెరవేర్చి చూపించాలని మంత్రి సీతక్కకు కృతజ్ఞతలు తెలిపిన టిఆర్ఎస్ కార్యకర్తలు ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ జిల్లా అధ్యక్షులు పైడాకుల అశోక్ గారు జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ బానోత్ రవి చందర్ తో పాటు కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర జిల్లా బ్లాక్ మండల గ్రామ నాయకులుకార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు

# పేదవారి ఆత్మగౌరవ ప్రతీక సొంత ఇల్లు

**పార్టీలకు అతీతంగా లబ్దిదారులకు ఇందిరమ్మ ఇల్ల పంపిణీ....**
**పేద ప్రజలందరికీ గూడు, నీడ కల్పించడం కాంగ్రెస్ ప్రజా ప్రభుత్వ ప్రధాన లక్ష్యం...**
**పేద ప్రజల సొంతింటి కలను సాకారం చేసిన ఎమ్మెల్యే నాగరాజు గారు...**
**ఇందిరమ్మ ఇండ్ల లబ్ధిదారులు త్వరగా ఇండ్లు నిర్మించుకోవాలి..**
**ఇందిరమ్మ ఇండ్ల మంజూరు పత్రాల పంపిణీ చేసిన ఎమ్మెల్యే నాగరాజు గారు...**

**హన్మకొండ జిల్లా...**హాసన్పర్తి మండల పరిధిలోని ఇందిరమ్మ ఇళ్ల సుమారు 200 లబ్ధిదారులకు నేడు ఎర్రగట్టుగుట్ట %ఖూచీ% ఫంక్షన్ హాల్ నందు మంజూరు పత్రాలను పంపిణీ చేసిన గౌరవ వర్ధన్నపేట నియోజకవర్గ ఎమ్మెల్యే విశ్రాంత ఐపీఎస్ అధికారి శ్రీ కేఆర్ నాగరాజు గారు....అనంతరం వ్యవసాయ శాఖ తరుపున రైతులకు నాణ్యమైన విత్తనాల ప్యాకెట్లను పంపిణీ చేసిన ఎమ్మెల్యే నాగరాజు గారు...ఈ సందర్భంగా ఎమ్మెల్యే నాగరాజు గారు మాట్లాడుతూ:-... పేదవారి ఆత్మగౌరవ ప్రతీక సొంత ఇల్లు అని తాము ఇచ్చిన హామీ మేరకు ఇంటి స్థలం, భూమి పత్రాలు ఉన్న పేదలకు ఇందిరమ్మ ఇండ్ల మంజూరు పత్రాలు పంపిణీ చేస్తున్నామని తెలిపారు. నిర్ణీత సమయం, ప్రభుత్వం సూచించిన కొలతల ప్రకారం ఇల్లు నిర్మించుకొని సహాయం పొందాలని పిలుపునిచ్చారు. ఇందిరమ్మ ఇల్లు నిర్మాణం చేసే సమయంలో ఏదో ఒక సారి మీ ఇంటికి వస్తానని, ఒక తోబుట్టువు వలె అండగా ఉంటానని పేర్కొన్నారు. ఇందిరమ్మ ఇంటి లబ్ధిదారులకు 4 దశలలో 5 లక్షల రూపాయల ఆర్థిక సహాయం అందుతుందని, 400 చదరపు అడుగుల నుంచి 600 చదరపు అడుగుల లోపు ఇంటి నిర్మాణం చేసుకోవాలని స్పష్టం చేశారు. 4 దశలో గ్రీన్ చానల్ ద్వారా ఆర్థిక సహాయం అందుతుందని వెల్లడించారు. బేస్మెంట్ నిర్మాణం పూర్తైన తర్వాత లక్ష రూపాయలు, గోడలు నిర్మిస్తే లక్ష రూపాయలు, స్లాబ్ నిర్మించిన తరువాత 2 లక్షల రూపాయలు, ఇంటి నిర్మాణం పూర్తయిన తర్వాత మరో లక్ష రూపాయలు నేరుగా లబ్ధిదారుల బ్యాంకు ఖాతాలో జమ అవుతాయని తెలిపారు. రాష్ట్రాన్ని గత ప్రభుత్వం అప్పుల కుప్పగా మార్చినా ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి గారు రాష్ట్రాన్ని అభివృద్ధిలో తీసుకెళ్తున్నారని, గత ప్రభుత్వం పెట్టిన ఒక్క పథకాన్ని కూడా రద్దు చేయకుండా వాటిని కొనసాగిస్తూ.. నూతన పథకాలను అమలు చేస్తున్నామన్నారు. రాష్ట్ర ప్రభుత్వం ఎన్నికల్లో ఇచ్చిన మాట మేరకు మహిళలకు ఉచిత బస్సు ప్రయాణం, 500 కు సిలిండర్, 10 లక్షల ఆరోగ్య శ్రీ, నూతన రేషన్ కార్డులు, సన్నం బియ్యం పంపిణీ చేయడం జరుగుతుందన్నారు. రైతులకు ఏక కాలంలో 2 లక్షల రుణమాఫీ చేయడం జరిగిందన్నారు. గురుకులాల్లో ఒకే రకమైన భోజనం అందించాలని కామన్ డైట్ ప్రోగ్రాం అమలు చేస్తున్నామని.. గురుకులాల్లో డైట్ చార్జీలు, కాస్మొటిక్ చార్జీలు పెంచడం జరిగిందని తెలిపారు. గత పది సంవత్సరాలుగా వర్ధన్నపేట నియోజకవర్గంలోని ప్రజలు ఎంతగానో ఇండ్ల కోసం ఎదురు చూశారని.. కానీ ప్రజాప్రభుత్వం వచ్చిన 15 నెలల్లోనే ఇండ్ల పత్రాలను పంపిణీ చేస్తున్నామని అన్నారు. ఇండ్ల మంజూరు పత్రాలను అందుకుంటున్న ప్రతి ఒక్కరికీ శుభాకాంక్షలు తెలియచేశారూ....ఈ కార్యక్రమంలో హన్మకొండ జెడ్పీ సీఈఓ, డిసివో, హౌసింగ్ పీడీ, ఎంపీడీవో వివిధ శాఖల అధికారులు మరియు ప్రజా ప్రతినిధులు కాంగ్రెస్ నాయకులు కార్యకర్తలు లబ్ధిదారులు తదితరులు పాల్గొన్నారు..

# మేడారం మహా జాతరశాశ్వత పనులు చేపట్టాలి.

**అన్ని శాఖల అధికారులు ముందస్తు ప్రణాళిక సిద్ధం చేసుకోవాలి.భారీ వర్షాల కారణంగా ఎలాంటి నష్టం జరగకుండా చర్యలు చేపట్టాలి.సీజనల్ వ్యాధులపై ప్రజలకు అవగాహన సదస్సులు నిర్వహించాలి. రాష్ట్ర పంచాయతీ రాజ్, గ్రామీణాభివృద్ధి, గ్రామీణ నీటి సరఫరా మరియు స్త్రీ, శిశు సంక్షేమ శాఖ మంత్రి ధనసరి అనసూయ సీతక్క.**





**ములుగు జిల్లా** వచ్చే సంవత్సరం (2026)లో జరగనున్న మేడారం మహాజాతను విజయవంతం చేయడానికి అన్ని శాఖల అధికారులు సమన్వయంతో ముందస్తు ప్రణాళిక సిద్ధం చేసుకోవాలని రాష్ట్ర పంచాయతీ రాజ్, గ్రామీణాభివృద్ధి, గ్రామీణ నీటి సరఫరా మరియు స్త్రీ, శిశు సంక్షేమ శాఖ మంత్రి ధనసరి అనసూయ సీతక్క.జిల్లా అధికారులను ఆదేశించారు. వర్షాకాలం రాబోతున్నందున ప్రకృతి వైపరీత్యాల నుండి ప్రజల ప్రాణ, ఆస్తి రక్షణ కొరకు ముందస్తు చర్యలు చేపట్టాలని, జిల్లాలో ఎలాంటి నష్టం జరగకుండా చర్యలు తీసుకోవాలని అన్నారు. మంగళవారం కలెక్టరేట్ సమావేశ మందిరంలో మంత్రి సీతక్క రానున్న మేడారం మహా జాతరను, భారీ వర్షాలు పురస్కరించుకొని జిల్లా కలెక్టర్ దివాకర టి.ఎస్., ఎస్ పి శబరిష్, ఐటిడిఏ పిఓ చిత్ర మిశ్రా, డిఎఫ్ ఓ రాహూల్ కిషన్ జాదవ్, జిల్లా అదనపు కలెక్టర్లు మహేందర్ జి, సంపత్ రావు, గ్రంథాలయ సంస్థ చైర్మన్ రవి చందర్ లతో కలిసి జిల్లా అధికారులతో సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా మంత్రి సీతక్క మాట్లాడుతూ గతంలో జరిగిన మహా మేడారం జాతర సందర్భంగా పనిచేసిన జిల్లా అధికారులు నేటికీ జిల్లా అధికారులుగా బాధ్యతలు నిర్వహిస్తున్నారని, జాతర అనుభవాలను దృష్టిలో ఉంచుకొని భక్తులకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా సకాలంలో ఏర్పాట్లను పూర్తి చేయాలని సూచించారు. ఇప్పటికే 33 కోట్ల రూపాయలతో రోడ్డు నిర్మాణ పనులు జరుగుతున్నాయని, రానున్న రోజులలో జాతరలో శ్వాశత పనులను నాణ్యతతో పూర్తి చేయడానికి చర్యలు తీసుకోవాలని కలెక్టర్ ను ఆదేశించారు. ముఖ్యంగా జాతర సమయంలో మేడారంలోని పరిసరాలు అపరిశుభ్రంగా మారకుండా భక్తులకు ఇబ్బందులు కలగకుండా పనులు చేయాలని తెలిపారు. పూర్తిస్థాయిలో మరుగుదొడ్లను ఏర్పాటు చేయడంతో పాటు నిరంతరం మంచినీటిని సరఫరా చేయాలని, గద్దెల ప్రాంతంలో భక్తులు ఇబ్బందులు పడకుండా చర్యలు తీసుకోవాలని అన్నారు. జిల్లా పోలీసు యంత్రాంగం ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా ప్రతిష్టమైన భద్రత ఏర్పాటు చేయాలని, భక్తులు సులభతరంగా దర్శనాలు ముగించుకునే విధంగా క్యూ లైన్ లు, వాటి పై షెడ్ ఏర్పాట్లు చేయాలని సూచించారు. రానున్న రోజుల్లో భారీ వర్షాలు పడే ఉన్న కారణంగా గ్రామాలలోని కాలువలను ఎప్పటికప్పుడు శుభ్రం చేయాలని, నీరు ప్రవహించే కాలువల లోని గుర్రపు డెక్క మొక్కలను తొలగించాలని తెలిపారు. గత వర్షాకాలంలో జిల్లా యంత్రాంగం ముందస్తు ప్రాణాలతో సిద్ధం చేసుకుని పలు చర్యలు తీసుకోవడంతో ఏలాంటి ప్రాణాలు నష్టం జరగలేదని అన్నారు. జిల్లా కేంద్రం నుండి ఏటూరునాగారం వరకు గల జాతీయ రహదారి ఇరువైపుల గల చెట్లను అటవీ శాఖ, ఆర్ అండ్ బి సిబ్బంది పర్యవేక్షించాలని, అందులో బలహీనమైన చెట్లను గుర్తించి వాటిని తొలగించాలని సూచించారు. జిల్లాలోని లోతట్టు గ్రామాలు, ప్రాంతాలపై ప్రత్యేక దృష్టి సారించాలని, ప్రజారక్షణ దిశగా చర్యలు తీసుకోవాలని తెలిపారు. వర్షాల కారణంగా ఏర్పడే వరద ప్రభావంతో రహదారులు దెబ్బతినకుండా ముందస్తు ప్రణాళిక సిద్ధం చేసుకోవాలని, పూరిత పరిస్థితులలో ప్రజలకు త్రాగునీరు, ఆహారం పంపిణీపై దృష్టి సారించాలని తెలిపారు. గత అనుభవాల దృష్ట్యా అధికారులు సమన్వయంతో పని చేసి జిల్లా ప్రజలకు అందుబాటులో ఉంటూ సేవలు అందించాలని తెలిపారు. మండల అధికారులు సమన్వయంతో పని చేయాలని, మండలంలో ఎలాంటి అవాంఛనీయ ఘటనలు చోటు చేసుకోకుండా బాధ్యతగా వ్యవహరించాలని తెలిపారు. వర్షాకాలంలో ఏర్పడే ఆకస్మిక వరదలకు రక్షణ చర్యలు చేపట్టాలని, వరద ప్రభావిత రహదారులు, వంతెనల రక్షణకు ప్రత్యేక కార్యచరణ తయారు చేయాలని ఆదేశించారు.లోతట్టు ప్రాంతాలలో ప్రజల రక్షణ కోసం బృందాలను ఏర్పాటు చేయడంతో పాటు పారిశుధ్యం పై ప్రత్యేక దృష్టి సారించాలని, బ్లీచింగ్ పౌడర్ పిచికారి చేయాలని, ప్రతి శుక్రవారం డ్రైడే నిర్వహించే విధంగా చర్యలు తీసుకోవాలని తెలిపారు. వర్షాకాలంలో జిల్లాలో ఏర్పడే ప్రకృతి వైపరీత్యాల పరిస్థితులలో అధికార యంత్రాంగం సమిష్టిగా పని చేసి ప్రజలకు భరోసా అందించాలని తెలిపారు. భారీ వర్షాలను, మేడారం మహా జాతర జిల్లా యంత్రాంగం సవాల్ గా స్వీకరించి అప్రమత్తంగా ఉండాలని మంత్రి సీతక్క అన్నారు.ఈ కార్యక్రమంలో డి ఎస్ పి రవీందర్, ఆర్డీఓ వెంకటేష్, జిల్లా అధికారులు, మండల అధికారులు, మేడారం పూజారులు, తదితరులు పాల్గొన్నారు.

# సి కె ఎం కళాశాల స్వర్ణోత్సవ పునః సమ్మేళనం



**3జూన్ న్యూస్ నైన్ పెద్దపెల్లి జిల్లా గోదావరిఖని న్యూస్** తెలంగాణ రాష్ట్రం లోని వరంగల్ పట్టణం లో ప్రసిద్ధి చెందిన చంద్రకాంతయ్య మెమోరియల్ కాలేజి(సి కె ఎం)1969 స్థాపించబడి ఎందరో మేధావులను, కవులను, ఉన్నత విద్య నేర్పింది.ఇట్టి కళాశాలలో తెలంగాణ గాంధీజీ అని కొనియాడిన ప్రొఫెసర్ జయశంకర్ సార్ ప్రిన్సిపాల్ గా పని చేసిన కాలంలో మొట్ట మొదటిసారిగా కో-ఎడ్యుకేషన్ ద్వారా విద్యార్థినులకు డిగ్రీ స్థాయిలో బి.కామ్ విద్య అందించడం, మొట్ట మొదటి సారిగా విద్యార్థి గుర్తింపు సంఘ ఎన్నికలు నిర్వహించడం కళాశాలకు వన్నె తేవడం ఒక గర్వకారణం. అలాగే ప్రముఖ వామపక్షాల భావజాల మేధావి పి.వర వర రావు కూడా ఈ కళాశాలలో తెలుగు అధ్యాపకులుగా పని చేసి తెలుగు సాహిత్యం పట్ల మమకారం పెంచడం జరిగింది. అటువంటి ఘన చరిత్ర గల కళాశాలలో చదివిన వారిలో చాలా మంది సింగరేణి ఉద్యోగులుగా ఉన్నారు. వారిలో మాజీ సాజాక్ నాయకుడు, కోల్ పెన్షనర్స్ అసోసియేషన్ ప్రధాన కార్యదర్శి మడిపెల్లి బాబు రావు కూడా ఇదే కళాశాల విద్యార్థి.ఇంతటి మహోన్నత చరిత్ర కలిగిన చదివినవారు దేశ, విదేశాల్లో స్థిరపడ్డవారు యాభై సంవత్సరాల తరువాత ఈ స్వర్ణోత్సవ వేడుకల్లో పాల్గొని ఆనాటి మధుర జ్ఞాపకాలను గుర్తు చేసుకున్నారు. ఎక్కడో పుట్టి ఎక్కడో పెరిగి చదువులమ్మ తలలో దాచుకున్న విద్యార్థులందరు కలుసుకోవడం సి కె ఎం కాలేజ్ లో నేర్చిన విద్య అని మడిపెల్లి బాబు రావు తెలిపారు.

# పేద ప్రజల సంక్షేమం నగర అభివృద్ధి లక్ష్యంగా అధికారులు , సిబ్బంది పని చేయాలని రామగుండం శాసన సభ్యులు ఎం . ఎస్ . రాజ్ ఠాకూర్ అన్నారు



**3బిబిజూన్ న్యూస్ నైన్ ఎన్ టి పి సి న్యూస్**
.ఎన్ టి పి సి మిలీనియం హాల్ లో మంగళవారం రామగుండం నగర పాలక సంస్థతో పాటు వివిధ విభాగాల అధికారులు , సిబ్బందితో నగరంలో జరుగుతున్న వివిధ అభివృద్ధి పనుల పురోగతిపై అదనపు కలెక్టర్ ( స్థానిక సంస్థలు ) %ఉ% కమిషనర్ ( ఎఫ్ ఎ సి ) జె. అరుణ శ్రీ తో కలిసి ఆయన సమీక్షా సమావేశం నిర్వహించారు. ఈ సంధర్భంగా ఆయన మాట్లాడుతూ తాము అధికారంలోకి వచ్చిన తరువాత నగరంలో వందల కోట్ల రూపాయలతో అభివృద్ధి పనులు చేపట్టడంతో పాటు అనేక సంక్షేమ పథకాలు అమలు చేయడం జరుగుతున్నదని అన్నారు. వీటన్నిటినీ ప్రజల్లోకి తీసుకువెళ్ళి వివరించాల్సిన భాద్యత క్షేత్ర స్థాయిలో పని చేస్తున్నమున్సిపల్ వార్డు అధికారులు తీసుకోవాలని అన్నారు. అర్హులకే ప్రభుత్వ సంక్షేమ పథకాల ప్రయోజనాలు దక్కేటట్లు క్షేత్ర స్థాయి పరిశీలన చేయాలని వార్డు అధికారులకు సూచించారు. అధికారుల పని తీరుతో ప్రభుత్వ గౌరవ ప్రతిష్టలు పెరుగుతాయని అన్నారు. పారిశుధ్య కార్మికుల సేవలతో ప్రజల ఆరోగ్యం , నగర సౌందర్యం ముడిపడి ఉన్నందున ఎలాంటి లోటు పాట్లు లేకుండా పటిష్టంగా పారిశుధ్య సేవలు అందించాలని అన్నారు. నగర పాలక సంస్థలో అవసరమైన పారిశుధ్య సిబ్బంది , వాహనాలు అందుబాటులో ఉన్నందున నిబద్ధత తో పని చేసి నగరాన్ని పరిశుభ్రమైన నగరంగా తీర్చిదిద్దాలని అన్నారు
. చీకట్లో అవాంఛనీయ సంఘటనలు నియంత్రించడానికి వీధి దీపాలన్నీ వెలిగేలా చూడాలని అన్నారు. రాబోయే వర్షాకాల%శీ% దృష్ట్యా మరింత అప్రమత్తంగా ఉండాలని వీధి దీపాల నిర్వాహక సిబ్బందిని ఆదేశించారు. ప్రతి అభివృద్ధి పని నాణ్యతతో , సకాలంలో పూర్తయ్యేలా ఇంజనీరింగ్ అధికారులు పర్యవేక్షించాలని అన్నారు. ప్రజల సౌకర్యార్థం రోడ్డు విస్తరణ పనుల్లో రాజీ పడే ప్రసక్తి లేదని అన్నారు. రోడ్డు డివైడర్ మధ్యలో నాటిన కోనోకార్పస్ చెట్లను తొలగించి వాటి స్థానంలో బోగన్ విల్లా , పామ్ ట్రీ తదితర జాతులకు చెందిన మొక్కలు నాటేలా చర్యలు తీసుకోవాలని అన్నారు అలాగే ప్రహారీ గోడల ప్రక్కన రోడ్డుకు అడ్డుగా ఉన్న కొమ్మలను తొలగించాలని ఎన్ టి పి సి అధికారులను ఆదేశించారు . వన మహోత్సవం కార్యక్రమంలో భాగంగా పెద్ద సంఖ్యలో మొక్కలు నాటి , వాటి సంరక్షణా చర్యలు చేపట్టాలని అన్నారు. శాలపల్లి రోడ్డు విస్తరణకు సహకరించాలని ఎన్ టి పి సి అధికారులను కోరారుఈ సంధర్భంగా రామగుండం నగర పాలక సంస్థ ఆద్వర్యంలో 100 రోజుల కార్యాచరణ ప్రణాళికలో భాగంగా చేపడుతున్న వివిధ పనులను అదనపు కలెక్టర్ ( స్థానిక సంస్థలు ) , రామగుండం నగర పాలక సంస్థ కమిషనర్ ( ఎఫ్ ఎ సి ) జె, అరుణ శ్రీ ఎం ఎల్ ఎ కు వివరించారు. వంద రోజుల కార్యాచరణ ప్రణాళిక అమలు చేయడంలో ఉత్తమ పని తీరు కనబర్చిన వార్డు అధికారులకు , వివిధ విభాగాల అధికారులకు , సిబ్బందికి పురస్కారాలు అందజేస్తామని అన్నారు.
ఈ సమావేశంలో ఎ సి పి లు ఎం. రమేష్, సి హెచ్ శ్రీనివాస్ , నగర పాలక సంస్థ డిప్యూటీ కమిషనర్ నాయిని వెంకట స్వామి , ఎస్ ఇ శివానంద్ , ఇ ఇ రామన్ , ఎ సి పి శ్రీ హరి , రామగుండం తహశీల్దార్ దత్తు ప్రసాద్ , ఎన్ టి పి సి అధికారులు మయా%శీ%క్ , బాల సుబ్రహ్మణ్యన్ , సూర్యనారాయణ , ప్రవీణ్ చౌదరి , సింగరేణి అధికారులు వసంత్ కుమార్ , సునీత , ధనుంజయ్ , సాంబశివ రావు , కుమార స్వామి , సత్యా రావు , ఎన్ పి డి సి ఎల్ . డి ఇ ప్రభాకర్ , ఎ డి ఇ లు వెంకటేశ్వర్లు , రమేష్ , డి ఎఫ్ ఓ శివయ్య , ఎఫ్ ఆర్ ఓ ఎం . వి . నాయక్ , ఆర్ %ఉ% బి అధికారులు జావీద్ , హెచ్ కె ఆర్ ప్రాజెక్ట్ మేనేజర్ రామకృష్ణ తదితరులు పాల్గొన్నారు.

# తిరువూరు మున్సిపాలిటీ టిడిపి కైవసం పట్ల హర్షం

**అనుమోలు శివబాజీ (టీడీపీ నాయకులు)**



**విస్సన్నపేట:న్యూస్-9(ప్రతినిధి కమలాకర్)** విస్సన్నపేటలో ఒక సమావేశంలో పాల్గొన్న అనుమోలు శివబాజీ మీడియాతో మాట్లాడుతూ కూటమి ప్రభుత్వం చేస్తున్న అభివృద్ధిని చూసి ఆకర్షితులై కౌన్సిలర్లు తిరువూరు మున్సిపల్ ఎన్నికలలో టిడిపికి మద్దతు తెలిపి తిరువూరు నగర పంచాయతీపై టిడిపి జెండా ఎగురవేయడం జరిగిందని విస్సన్నపేట మండల టిడిపి నాయకులు అనుమోలు శివ బాజీ హర్షం వ్యక్తం చేశారు ఈ సందర్భంగా నూతన చైర్మన్ గా కొలిక పోగు నిర్మల కి శుభాకాంక్షలు అభినందనలు తెలిపారు, నగర పంచాయతీ టిడిపి ఖాతాలోకి రావడానికి ఎంతో కృషి చేసిన ఎంపీ కేశినేని శివనాథ్ (చిన్ని) తిరువూరు శాసనసభ్యులు కొలికపూడి శ్రీనివాసరావు లకు కృతజ్ఞతలు తెలిపారు.

న్యూస్-9
సామాజిక అవసరం...సామాన్యుడి ఆయుధం
తెలుగు దినపత్రిక
www.news9-india.com
news9.india News9India_ news9telugudaily

# రాజేంద్రనగర్ నియోజకవర్గం శంషాబాద్ మండలం









## విదేశాల్లో విద్య అభ్యాసం కోసం నకిలీ డిగ్రీ సర్టిఫికెట్లు సరఫరా

### కన్సల్టెన్సీ మేనేజింగ్ డైరెక్టర్ ఏ ఎం పిబీ నకిలీ డిగ్రీ సర్టిఫికెట్లు, ల్యాప్ ట్యాప్ స్వాధీనం నిందితులను అరెస్ట్ చేసిన ఆర్జీఐఏ పోలీసులు

**రాజేంద్రనగర్, జూన్ 03.** విదేశాల్లో విద్యాభ్యాసం కోసం నకిలీ డిగ్రీ సర్టిఫికెట్లు సరఫరా చేస్తున్న ముఠాను కన్సల్టెన్సీ మేనేజింగ్ డైరెక్టర్ ఏఎంపి నకిలీ డిగ్రీ సర్టిఫికెట్లు సంబంధించిన సామాగ్రిని స్వాధీనం చేసుకోవడం జరిగిందని శంషాబాద్ ఆర్జేఏ పోలీసులు తెలిపారు. రంగారెడ్డి జిల్లా రాజేంద్రనగర్ నియోజకవర్గం శంషాబాద్ పురపాలక పరిధిలో ఆర్జిఐ పోలీస్ స్టేషన్ లో ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో పోలీస్ అధికారులు మాట్లాడుతూతేదీ 01-06-2025 న పకీరు గోపాల్ రెడ్డి, వయస్సు: 28 సంవత్సరాలు ను డల్లాస్ ఎయిర్పోర్టు (యు ఎస్ ఏ) ఇమ్మిగ్రేషన్ అధికారులు డిపోర్ట్ చేయడం జరిగిందని అతను తిరిగి హైదరాబాద్ ఎయిర్పోర్టుకు వచ్చిన క్రమంలో, హైదరాబాదులోని ఆర్జీఐఏలో ఇమిగ్రేషన్ అధికారి విచారణలో తన అకడమిక్ నిష్పత్తి బలహీనంగా ఉండటంతో, చదువు కొనసాగించేందుకు నకిలీ డిగ్రీ సర్టిఫికెట్లు ధనలక్ష్మి ఓవర్సీస్ కన్సల్టెన్సీ, ప్లాట్ నం. 588, బి.డి. టీచర్స్ కాలనీ, బి.ఎన్. రెడ్డి నగర్, హైదరాబాద్ నుండి పొందినట్లు వెల్లడించడం తో ఆర్జీఐఏ ఇమిగ్రేషన్ అధికారి పిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేయడం జరిగిందన్నారు.ఏ -1: కాతోజు అశోక్ తండ్రి రామా చారి, వయస్సు: 29 సంవత్సరాలు, వృత్తి: మేనేజింగ్ డైరెక్టర్ ఆఫ్ శ్రీ ధనలక్ష్మి ఓవర్ సీస్ ప్రైవేట్ లిమిటెడ్ (స్టడీ అబ్రాడ్ కన్సల్టెన్సీ), కులం: బీసీ (వడ్ల), నివాసం: టీచర్స్ కాలనీ, బి. న్. రెడ్డి నగర్, హస్తినాపురం, రంగా రెడ్డి జిల్లా, %చీశీ% నల్గొండ జిల్లా,ఏ -2: పకీరు గోపాల్ రెడ్డి తండ్రి బుచ్చి రెడ్డి, వయస్సు: 28 సంవత్సరాలు, వృత్తి: స్టూడెంట్, కులం: ఓ సి (రెడ్డి), నివాసం: పారేపల్లి గూడెం గ్రామం, నల్గొండ మండలం జిల్లా చెందినవారని వీరు నుంచి మధురై కామరాజ్ యూనివర్సిటీ కి సంబందించిన 13 వ్యక్తుల పేర్లతోకలిగి ఉన్న నకిలీ మార్కుల ధృవపత్రాలు (కన్సలిడేటెడ్ మార్క్స్ స్టేట్మెంట్స్, ప్రొవిషనల్ సర్టిఫికెట్స్, సెమిస్టర్ మార్క్స్ స్టేట్మెంట్స్, మైగ్రేషన్ సర్టిఫికెట్స్, రికామెండేషన్ లెటర్స్ ఇన్ ది నేమ్ %ం%కొటేషన్‌బీశ్రీ హయాగ్రీవా ఆర్ట్స్ అండ్ సైన్స్ కాలేజీ%ం%కొటేషన్‌బీ అండ్ టూ హూమ్ సో ఎవర్ ఇట్ మే కన్సర్న్ సర్టిఫికెట్స్)-) ఉస్మానియా యూనివర్సిటీ కి సంబందించిన 04 గురు వ్యక్తుల పేర్లతో కలిగి ఉన్న నకిలీ మార్కుల ధృవపత్రాలు (కన్సలిడేటెడ్ మార్క్స్ స్టేట్మెంట్స్, ప్రొవిషనల్ సర్టిఫికెట్స్, సెమిస్టర్ మార్క్స్ స్టేట్మెంట్స్, ఎస్తేటిక్ సర్టిఫికెట్స్, రికామెండేషన్ లెటర్స్ ఇన్ ది నేమ్ %ంనబశే%బీయూనివర్సిటీ కాలేజీ అఫ్ ఆర్ట్స్ అండ్ సోషల్ సైన్సస్%ం%కొటేషన్‌బీ అండ్ టూ హూమ్ సో ఎవర్ ఇట్ మే కన్సర్న్ సర్టిఫికెట్స్) - 34 ఈ క్రింది వస్తువులను సీజ్ చేయడం జరిగినదని తెలిపారు. అదే విదంగా ఫినోవా ఎంటర్ప్రైజెస్ ప్రైవేట్ లిమిటెడ్ డైరెక్టర్ స్టాంపు, ఐసిఐసిఐ బ్యాంక్ ఎస్.ఆర్. నగర్ బ్రాంచ్ స్టాంపు, ఎస్ఎస్ఓసీ ఇంటీరియర్స్ స్టాంపు,శాంతా శ్రీరామ్ కన్స్ట్రక్షన్స్ ప్రైవేట్ లిమిటెడ్ స్టాంపు,. అఫైండ్ ప్రైవేట్ లిమిటెడ్, చెన్నై స్టాంపు,. అదెప్ట్ లాగ్సాఫ్ట్ ప్రైవేట్ లిమిటెడ్, హైదరాబాద్ స్టాంపు, ఫెడరల్ బ్యాంక్ లిమిటెడ్ పాస్బుక్ %-% ఖాతా సంఖ్య: 24650100003023,బ్యాంక్ ఆఫ్ బరోడా సేవింగ్స్ పాస్బుక్ - ఖాతా సంఖ్య: 25390100014078 10. స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా పాస్బుక్ - ఖాతా సంఖ్య: 39031589331 11. ఇన్ఫినిక్స్ ల్యాప్టాప్ - మోడల్: క్సల్ 28, ఆపిల్ ల్యాప్టాప్ - మోడల్: ఏ 1466, లెనోవో ల్యాప్టాప్ %-% నలుపు రంగు 14. నగదు రూ. 10,00,000/- ఐఫోన్ 12 %-% జియో సిమ్,వన్ ప్లస్ మొబైల్ - ఎయిర్టెల్ సిమ్తో 17. రెడ్మీ మొబైల్ - నలుపు రంగు రెడ్మీ మొబైల్ - లైట్ బ్లూ రంగు,ఏ -1, ధనలక్ష్మి ఓవర్స్యాస్ 3 అబ్రాడ్ స్టడీ అండ్ వీసా కన్సల్టెన్సీ, టీచర్స్ కాలనీ, బి ఎన్ రెడ్డి నగర్, హైదరాబాద్ నందు గత 05 సంవత్సరాల (డిసెంబర్ 2020) నుండి కొనసాగిస్తున్నాడని. 2021 సంవత్సరంలో కేరళ కు చెందిన నకిలీ డిగ్రీ స్టడీ సర్టిఫికెట్స్ ను తయారు చేసి పంపించే వ్యక్తి తో పరిచయం ఏర్పడడం తో. విదేశాలలో చదవలనే కోరిక ఉండి, అకడమిక్ లో బలహీనంగా ఉన్న తన కన్సల్టెన్సీకి వచ్చే విద్యార్థులకు ఏ -1 ఒకరికి రూ. 80,000/- నుండి 1,00,000/- వరకు డబ్బులు తీసుకొని అందులో 30,000/- రూపాయలు కేరళ వ్యక్తి కి ఇచ్చేవాడన్నారు. ఆ కేరళ వ్యక్తి నకిలీ సహకారంతో నకిలీ ఎక్స్పీరియన్స సర్టిఫికేట్, బ్యాంక్ స్టేట్మెంట్స్ తయారు చేసి విదేశాలకు పంపుతున్నాడని. అధె క్రమంలో ఏ -2, ఆగస్టు 2021 లో ఏ - 1 ను కలువగ అతను %=ం%. 80,000/- రూపాయలు తీసుకొని తమిళనాడు కు చెందిన మదురై కామరాజ్ యూనివర్సిటీ బి.స్సీ కంప్యూటర్ సైన్స్ ఫేక్, డిగ్రీ సర్టిఫికెట్స్ లను 2015-2018 లో పూర్తిఅయినట్లు ఇచ్చాడని. దాని సహకారంతో %ూా%-2 కు మిసరి, యు ఎస్ ఏ లోని వెబ్స్టర్ యూనివర్సిటీ లో అడ్మిషన్ వచ్చిందని తెలిపారు. రెండు సంవత్సరాలకు కాలేజ్ %టవవ% 28,000/- డాలర్స్ (ఇండియన్ రూపాయలు సుమారు 22,00,000/-). కట్టి తేది 28.09.2023 నాడు నేను %ఖూాా% కి వెళ్ళి అక్కడ కాలేజీ నందు 15 నెలలు చదువుకున్నాడు. అతను గత 05 నెలల క్రిందట మళ్ళీ ఇండియా కు వచ్చి తిరుగు ప్రయాణంలో డల్లాస్ ఎయిర్పోర్టు (యు ఎస్ ఏ)లో, ఇమ్మిగ్రేషన్ ప్రాసెస్ లో అధికారులు, ఏ -2 స్టేటస్ ను "సేవిస్ " (స్టూడెంట్ అండ్ ఎక్స్చేంజి విసిటర్ ఇన్ఫర్మేషన్ సిస్టం) వెబ్సైటు లోగల వెబ్స్టర్ యూనివర్సిటీ లో చూడగా అతను స్టేటస్ ఇనాక్టివ్ గా ఉండడంతో డిపోర్ట్ చేయడం జరిగిందన్నారు. అతను తిరిగి హైదరాబాద్ ఎయిర్పోర్టుకు రావడంతో, ఇక్కడ ఇమిగ్రేషన్ అధికారి విచారించి నకిలీ డిగ్రీ సర్టిఫికెట్లు వల్లనే ఏ -2 యు ఎస్ ఏ స్టూడెంట్ వీసా పొందినట్లు నిర్ధారించినారు. ఏ -1, 2020 సంవత్సరం నుండి ఇప్పటి వరకు దాదాపు 15 మంది విద్యార్థులను పంపించాడనిదర్యాప్తులో బాగంగా ఏ -1 ని అదుపులోకి తీసుకొని పైన తెలిపిన నకిలీ మార్కుల ధృవపత్రాలు, నగదు %=ం%. 10,00,000/- రూపాయలు ఇతర వస్తువులు స్వాదినం చేసుకోవడం జరిగిందన్నారు.

# జేఇఇ అడ్వాన్స్డ్ ఫలితాలలో శ్రీనిధి కళాశాల ఆల్ టైమ్ రికార్డ్

**విస్సన్నపేట : న్యూస్-9(ప్రతినిధి కమలాకర్)** నేడు విడుదల చేసిన జేఈఈ అడ్వాన్స్ ఫలితాలలో శ్రీ నిధి జూనియర్ కాలేజీ విద్యార్థి ఏ వినీల్ ఆల్ టైం రికార్డ్ గా ప్రతిభ కనబరిచి జాతీయ స్థాయిలో 1314 ర్యాంక్ కైవసం చేసుకోవటం జరిగింది వివరాలు ఇలా ఉన్నాయి స్థానిక తిరువూరు నియోజక శ్రీ నిధి జూనియర్ కళాశాలలో ద్వితీయ సంవత్సరం చదివిన విద్యార్థి ఎ వెనీల్ జేఈఈ అడ్వాన్స్ ఫలితాలలో జాతీయస్థాయిలో అత్యుత్తమముగా 1314 ర్యాంక్ సాధించారని శ్రీనిధి కళాశాల ప్రిన్సిపల్ శ్రీ వేగి శ్రీనివాసరావు తెలిపారు అలాగే గ్రామీణ ప్రాంత విద్యార్థుల సైతం అత్యుత్తమ ప్రతిభ కనబరిచినందుకు అభినందనలు తెలియజేశారు ఈ సందర్భంగా శ్రీ నిధి అధ్యాపక బృందం మరియు సిబ్బంది విద్యార్థికి అభినందనలు తెలియజేశారు.ఇంత గొప్ప జాతీయ స్థాయిలో ర్యాంకు సాధించినటువంటి విద్యార్థి కీర్తిని శ్లాఘిస్తూ పట్టణంలో పలువురు ప్రముఖులు అభినందనలు తెలియజేసినారు అలాగే శ్రీ వాహిని ఇంజనీరింగ్ కళాశాల ప్రిన్సిపల్ డాక్టర్ రంగా నాగేంద్రబాబు చైర్మన్ పసుమర్తి వెంకటేశ్వరరావు,సెక్రటరీ



ఊటుకూరు సుబ్రహ్మణ్యం,కరస్పాండెంట్ పోట్రు నాగేశ్వరరావు,ట్రెజరర్ ముత్యాల కిషోర్ బాబు మొదలగు వారు అభినందనలు తెలియజేశారు.ఏ వెనీల్ జేఈఈ మెయిన్స్ లో జాతీయస్థాయిలో 2448 ర్యాంక్ మరియు ఇంటర్మీడియట్ ఫలితాలలో 972 మార్కులను సాధించడం గమనార్హం ఇలాంటి ఉత్తమ విద్యార్థులను ప్రోత్సహిస్తూ బావి భారత పౌరులుగా తీర్చిదిద్దుతున్న అధ్యాపకులకు శ్రీనిధికళాశాలఅభినందనలుతెలియచేస్తున్నారు.

# అర్హులైన పేదవారికి ఇళ్ల స్థలాలు ఇవ్వాలని సిపిఎం నేతల ధర్నా

**విస్సన్నపేట:న్యూస్-9(ప్రతినిధి కమలాకర్)** భారత కమ్యూనిస్టు పార్టీ సిపిఐ రాష్ట్ర కమిటీ ఇచ్చిన పిలుపుమేరకు ఈరోజు భారత కమ్యూనిస్టు పార్టీ సిపిఐ నాయకులు విసన్నపేట మండల కమిటీ కార్యదర్శి మర్సకట్ల త్యాగరాజు ఆధ్వర్యంలో ప్రభుత్వం ఇచ్చిన వాగ్దానం ప్రకారం పట్టణాల్లో రెండు చెట్లు గ్రామాల్లో మూడు చెట్లు చొప్పున అర్హులైన ప్రతి పేదవానికి ఇళ్ల స్థలాలు ఇవ్వాలని ఈరోజు విస్సన్నపేట తాసిల్దార్ కార్యాలయం ముందు పెద్ద ఎత్తున ధర్నా నిర్వహించడం జరిగింది ఈ ధర్నాను ఉద్దేశించి శ్రీ త్యాగరాజు మాట్లాడుతూ గత ప్రభుత్వం సెంటున్నర మాత్రమే ఇచ్చిందని అవి కూడా లబ్ధిదారులకు కేటాయించలేదని ఆ సందర్భంలో ప్రతిపక్షంలో ఉన్న చంద్రబాబు నాయుడు గారు మేము అధికారంలోకి వస్తే రెట్టింపు చేస్తామని రెండు సెంట్లు మూడు చెట్లు పంపిణీ చేస్తామని ప్రజలకు వాగ్దానం చేశారు ఇప్పుడు వెంటనే ఆ వాగ్దానాన్ని అమలు




చేయాలని అలాగే ఇల్లు కట్టుకోవడానికి ప్రతి కుటుంబానికి 5 లక్షల రూపాయలు విడుదల చేయాలని శ్రీ త్యాగరాజు ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు ఈ ధర్నా కార్యక్రమం అనంతరం తాసిల్దార్ కే లక్ష్మీ కుమారికి ఇళ్ల స్థలాలు కావాలని ధర్నాకు వచ్చినటువంటి 100 మంది ప్రజలతో కలిసి అర్జీలు సమర్పించడం జరిగింది. ఈ కార్యక్రమంలో సిపిఐ పార్టీ మండల కమిటీ సభ్యులు నందికొల రాజేష్ పితాని నాగేశ్వరావు దానయ్య పాల్గొన్నారు.

# ప్రాణాలు అర్పించి తెలంగాణ సాధిస్తే ప్రభుత్వ వాగ్దానాలు అమలు చేయడం లేదు ప్రజల బ్రతుకు మారడం లేదు

### సామాజిక తెలంగాణ కోసం మరో పోరాటం సిపిఐ (ఎంఎల్) మాస్ లైన్ ఆధ్వర్యంలో అమరవీరులకు ఘన నివాళులు మాస్ లైన్ ప్రజా పంథా కరీంనగర్ ఉమ్మడి జిల్లా కార్యదర్శి జూపాక శ్రీనివాస్




**జూన్ న్యూస్ నైన్ గోదావరిఖని న్యూస్**

దశాబ్దాల పోరాట ఫలితంగా ప్రత్యేక తెలంగాణ రాష్ట్రం ఏర్పడి 11 సంవత్సరాల అయినా పాలకులు మారిన ప్రజల బతుకులు మారలేదని సిపిఐ ఎంఎల్ మాస్ లైన్ ప్రజా పంథా జిల్లా కార్యదర్శి జూపాక శ్రీనివాస్ అన్నారు. జూన్ 2 తెలంగాణ ఆవిర్భావ దినోత్సవం సందర్భంగా గోదావరిఖని చౌరస్తాలో అమరవీరుల స్థూపం వద్ద సిపిఐ ఎంఎల్ మాస్ లైన్ ప్రజా పంథా ఆధ్వర్యంలో అమరవీరులకు పూలమాలవేసి నివాళు లర్పించి మౌనం పాటించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ నీళ్లు, నిధులు నియామకాలలో తెలంగాణ ప్రజలకు జరుగుతున్న అన్యాయాన్ని ప్రశ్నించి పోరాడారని తెలంగాణ ఏర్పడితే తెలంగాణ బడ్జెట్ ని అన్ని వర్గాలకు ఖర్చు పెట్టుకునే ఆస్కారం ఉంటుందని ఆనాడు తెలంగాణ ప్రజల ఆశించారని ఆయన అన్నారు. ప్రజలు ఆశించిన పథకాలు ఏమి రాలేదని ప్రజల సమగ్ర అభివృద్ధికి పాలకులు చర్యలు చేపట్టక పోగా రాష్ట్రాన్ని అప్పులు కుప్పగా మార్చారని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు. అమరుల కుటుంబాలను విస్మరించి అమరులకు ఇచ్చిన ఏ హామీని కూడా 11 ఏళ్ల పాలకులు అమలు చేయలేదని ఆయన అన్నారు. పండించిన పంటలకు గిట్టుబాటు ధర లేదని కార్మికులకు సరైన వేతనాలు లేవని ఉద్యోగులకు డిఏలు ఇచ్చే స్థితి లేదని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు. పథకాలు ప్రకటిస్తున్న పాలకులు వాటిని వాయిదాల మీద వాయిదాలు ఇస్తున్నారు, తప్ప క్షేత్రస్థాయికి అమలు చేయడం లేదని అన్నారు. గత ప్రభుత్వం అవలంబించిన విధానాలను ఇప్పుడు కాంగ్రెస్ ప్రభుత్వం అమలు చేస్తుందని పేద ప్రజలకు సంక్షేమం అందడం లేదన్నారు ఎన్నికల ముందు ఇచ్చిన హామీలు అమలు చేయకపోగా ఇచ్చే పథకాలన్నీ కాంగ్రెస్ కార్యకర్తలకి అప్పజెప్తున్నారని ఆయన అన్నారు. కోటి 20 లక్షల మంది అసంఘటన కార్మికులు ఉపాధి అవకాశాలు లేవని లక్షల మంది కార్మికులకు పదివేల రూపాయల వేతనం కూడా రావటం లేదని ఆయన ఆందోళన వ్యక్తం చేశారు. కాంగ్రెస్ ఎన్నికల హామీల అమలు చేసి చిత్తశుద్ధి నిరూపించుకోవాలని ఆయన అన్నారు. అమరవీరులను అవమానపరిచిన జాయింట్ కలెక్టర్ అరుణ శ్రీ గారిని సస్పెండ్ చేయాలి1200 మంది బలిదానాల ఫలితంగా ఏర్పడ్డ తెలంగాణ రాష్ట్ర ఆవిర్భావ దినోత్సవాన్ని పురస్కరించుకొని గోదావరిఖని చౌరస్తా లో ఉన్న అమరవీరుల స్మారక స్తూపం అలంకరణ విషయంలో నిర్లక్ష్యాన్ని ప్రదర్శించిన జాయింట్ కలెక్టర్, నగరపాలక సంస్థ ఇన్చార్జి కమిషనర్ అరుణ శ్రీ గారిని సస్పెండ్ చేయాలని డిమాండ్ చేస్తున్నాం. అమరవీరుల విషయంలో అమరవీరుల స్మారక స్తూపాల విషయంలో మొదటి నుంచి జాయింట్ కలెక్టర్ గారిది నిర్లక్ష్య పూరితమైన వైఖరి కొనసాగుతున్నది. ఇలాంటి అధికారులకు ఇక్కడ కొనసాగే హక్కు లేదని స్పష్టం చేస్తున్నా కార్యక్రమంలో సీపీఐ ఎంఎల్ మాస్ లైన్ ప్రజా పంథా జిల్లా సహాయ కార్యదర్శి గుజ్జుల సత్యనారాయణ రెడ్డి తోకల రమేష్ గుమ్మడి వెంకన్న గొల్లపల్లి చంద్రయ్య గూడూరి వైకుంఠం తుల్ల శంకర్ మాట్ల సమ్మయ్య, కలవల రాయమల్లు, ఆడెపు శంకర్ పాల్గొన్నారు

## రామగుండం నియోజకవర్గ శాసనసభ్యులు ఎం ఎస్ రాజ్ ఠాకూర్ ఈరోజు స్థానిక ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో తెలంగాణ రాష్ట్ర ఆవిర్భావ దినోత్సవ వేడుకల్లో భాగంగా పాల్గొన్నారు.

**2జూన్ న్యూస్ నైన్ గోదావరిఖని న్యూస్** సందర్భంగా ఆయన జాతీయ జెండా ఆవిష్కరించి, తెలంగాణ అమరవీరుల త్యాగాలను స్మరించుకుంటూ తెలంగాణ రాష్ట్ర స్థాపనకు పాటుపడిన ప్రతి ఒక్కరికి శుభాకాంక్షలు తెలిపారు.అయన ఈ సందర్భంలో మాట్లాడుతూ, "తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ప్రతి పేద కుటుంబానికి సంక్షేమ పథకాలను అందుబాటులోకి తీసుకొస్తోంది. ఇందిరమ్మ ఇళ్లు, రాజీవ్ యువ వికాస్ పథకాల ద్వారా పేదలకు ఆర్థిక సహాయం అందించడంలో ప్రభుత్వం కట్టుబడి ఉంది. ఒక్కో కుటుంబానికి రూ. 4 లక్షల వరకు నిధులు మంజూరు చేస్తున్నాం," అని వెల్లడించారు.అయన ఇంకా ప్రజలను అభినందిస్తూ, రాష్ట్ర అభివృద్ధికి



అందరూ భాగస్వాములవ్వాలని, ప్రభుత్వ పథకాలను సద్వినియోగం చేసుకోవాలని సూచించారు.వేదికపై,%ఙజాఎఎ% సెక్రటరీ పెద్దెల్లి ప్రకాష్, స్థానిక ప్రజాప్రతినిధులు, ప్రభుత్వ అధికారులు, పార్టీ కార్యకర్తలు, సాధారణ ప్రజానీకం భారీగా హాజరయ్యారు.

# నాణ్యమైన విత్తనం రైతన్న దిగుబడికి నేస్తం



### మిర్యాలగూడ ఆయకట్టు వరి సాగు దిగుబడి పై తెలంగాణ రాష్ట్ర రైతాంగం గమనిస్తుంది...



**మిర్యాలగూడ03 జూన్( న్యూస్ : 9 )**నల్లగొండ జిల్లా మిర్యాలగూడ పట్టణ మండల కేంద్రంలో తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా తీసుకున్న రైతులకు నాణ్యమైన విత్తనాలు అందించే లక్ష్యంగా రైతులతో కలిసి మంగళవారం నిర్వహించిన నాణ్యమైన విత్తనం రైతన్నకు నేస్తం మనే కార్యక్రమంలో మిర్యాలగూడ స్థానిక శాసనసభ్యులు బత్తుల లక్ష్మారెడ్డి పాల్గొని ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ రైతులు దేశానికి వెన్నుముకలాంటివారని మరి ముఖ్యంగా మన మిర్యాలగూడ నియోజకవర్గం మన దేశానికే అన్నపూర్ణ లాంటిదని నియోజకవర్గంలో ప్రధాన జీవనోపాధి మరియు అనుబంధ రంగాల వారి జీవనోపాధి వ్యవసాయం పైనే ఆధారపడి ఉంటుందని,ముఖ్యంగా సాగర్ ఎడమ కాలువ ఈ ప్రాంతం గుండా ఉండటం వలన వరి సాగు పైనే ఆధారపడే రైతులు అధికంగా ఉన్నారని రైతుకి అధిక దిగుబడి రావాలంటే సాగునీరు ఎంత ముఖ్యమో సరైన విత్తనం కూడా అంతే ముఖ్యమని,అందుకే రైతులకు అధిక దిగుబడినిచ్చే నాణ్యమైన వరి విత్తనాలను రైతులకు అందిస్తే పంట దిగుబడి పెరిగి మరింత లాభపడే అవకాశం ఉంటుందని తెలియజేస్తూ ఇలాంటి కార్యక్రమాలు నిర్వహిస్తున్న ప్రో,, జయశంకర్ సర్ తెలంగాణ వ్యవసాయ విశ్వ విద్యాలయ శాస్త్రవేత్త బృందాలకు ప్రత్యేక కృతజ్ఞతలు తెలియజేసారు. వారిచే ఈ పథకాన్ని ప్రారంభించిన ముఖ్యమంత్రి ఏనుముల రేవంత్ రెడ్డికి, వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావుకి అలాగే మా రైతన్నల తరుపున ప్రత్యేకంగా కృతజ్ఞతలు తెలియజేస్తున్నామన్నారు. వ్యవసాయ శాస్త్రవేత్తలు అందజేస్తున్న ఈ విత్తనాలను రైతులు సాగు చేసి తదుపరి పంట ద్వారా ఉత్పత్తియైన విత్తనాన్ని తోటి రైతు సోదరులకు అతి తక్కువ ధరకే అందజేయాలని అన్నారు.అలాగే జూన్ 12వ, తేదీన ఏరువాక పౌర్ణమి నాడు నియోజకవర్గ వ్యాప్తంగా ప్రతీ గ్రామంలో ప్రతీ ఒక్క రైతు నాగలి కట్టి ఈ కార్యక్రమం విజయవంతం చేయాలని రైతన్నలకు సూచించారు.ఈ కార్యక్రమంలో నియోజకవర్గ పరిధిలోని మండల వ్యవసాయ అధికారులు,రైతులు, పాల్గొనడం జరిగింది.

## రామగుండం నియోజకవర్గం, గోదావరిఖనిలో రాష్ట్ర ప్రధాన కార్యదర్శి తోడేటి శంకర్ గౌడ్ నేతృత్వంలో తెలంగాణ రాష్ట్ర ఆవిర్భావ దినోత్సవ వేడుకలు జరిగినవి

**2జూన్ న్యూస్ నైన్ గోదావరిఖని న్యూస్**

ఈ కార్యక్రమంలో పెద్దపల్లి జిల్లా అధ్యక్షులు వాసంపల్లి ఆనంద్ బాబు, కరీంనగర్ జిల్లా అధ్యక్షులు నేరెళ్ల జయపాల్ గౌడ్, పెద్దపల్లి పార్లమెంట్ ఇంచార్జ్ ఈదునూరి నర్సింగ్, జిల్లా మహిళా అధ్యక్షురాలు తోడేటి స్వరూప తదితరులు పాల్గొన్నారు



# తెలంగాణ అవతరణ దినోత్సవం సందర్భంగా గోదావరిఖనిలో ఘన నివాళిలి

### పెద్దపల్లి పార్లమెంట్ సభ్యులు లిగడ్డం వంశీకృష్ణ

**2బిజూన్ బిన్యూస్ నైన్ గోదావరిఖని న్యూస్** గోదావరిఖనిలో పలు కార్యక్రమాల్లో సమయ౼ంలో విశేష పాత్ర పోషించిన లిదివంగత ఉద్యమ నాయకుడు, మాజీ మంత్రి " కాకా వెంకటస్వామి గారి " విగ్రహానికి, అలాగే లిలితెలంగాణ తల్లి విగ్రహానికిలి పూలమాలలు వేసి, ఘన నివాళులు అర్పించారు.ఈ కార్యక్రమంలో స్థానిక ప్రజాప్రతినిధులు, పార్టీ నేతలు, కార్యకర్తలు, మరియు సాధారణ ప్రజానీకం పెద్దఎత్తున హాజరై తెలంగాణ



ఉద్యమ స్ఫూర్తిని స్మరించుకున్నారు.

# దూరవిద్య ఎంసీఏ కోర్సుల పరీక్షా తేదీల ఖరారు

**ఉస్మానియా యూనివర్సిటీ:** ఉస్మానియా యూనివర్సిటీ దూర విద్యా కేంద్రమైన ప్రొఫెసర్ జి రామ్ రెడ్డి సెంటర్ ఫర్ డిస్టెన్స్ ఎడ్యుకేషన్ (పీజీఆర్ఆర్ సీడీఈ) ద్వారా అందించే ఎంసీఏ పరీక్షా తేదీలను ఖరారు చేసినట్లు ఓయూ కంట్రోలర్ ఆఫ్ ది ఎగ్జామినేషన్స్ ప్రొఫెసర్ శశికాంత్ ఒక ప్రకటనలో తెలిపారు. ఎంసీఏ అన్ని సెమిస్టర్ లో మెయిన్, బ్యాక్‌లాగ్ ప్రాక్టికల్ పరీక్షలను ఈ నెల 11వ తేదీ నుంచి నిర్వహించనున్నట్లు ప్రకటించారు. పరీక్ష తేదీల పూర్తి వివరాలను ఓయూ వెబ్‌సైట్ లో చూసుకోవాలని సూచించారు.బీఈ కోర్సుల పరీక్షా ఫీజు స్వీకరణఉస్మానియా యూనివర్సిటీ పరిధిలోని బీఈ కోర్సుల పరీక్షా ఫీజును స్వీకరించనున్నట్లు ఓయూ కంట్రోలర్ ఆఫ్ ది




ఎగ్జామినేషన్స్ ప్రొఫెసర్ శశికాంత్ ఒక ప్రకటనలో తెలిపారు. బీఈ (ఏఐసీటీఈ) రెండు, నాలుగు, ఆరో సెమిస్టర్ మెయిన్, అన్ని సెమిస్టర్ల బ్యాక్ లాగ్, బీఈ (సీబీసీఎస్), బీఈ (నాన్ సీబీసీఎస్) బ్యాక్‌లాగ్ పరీక్షా ఫీజును ఈ నెల 13వ తేదీలోగా సంబంధిత కళాశాలలో చెల్లించాలని చెప్పారు.రూ. 200 అపరాధ రుసుముతో 17వ తేదీ వరకు చెల్లించవచ్చన్నారు. ఈ పరీక్షలను వచ్చే నెలలో నిర్వహించనున్నట్లు పేర్కొన్నారు. పరీక్ష తేదీల పూర్తి వివరాలను త్వరలోనే వెల్లడిస్తామని తెలిపారు. ఇతర వివరాలకు ఓయూ వెబ్‌సైట్ లో చూసుకోవాలని సూచించారు.

# బీఈ కోర్సుల పరీక్షా ఫీజు స్వీకరణ

**ఉస్మానియా యూనివర్సిటీ:** ఉస్మానియా యూనివర్సిటీ పరిధిలోని బీఈ కోర్సుల పరీక్షా ఫీజును స్వీకరించనున్నట్లు ఓయూ కంట్రోలర్ ఆఫ్ ది ఎగ్జామినేషన్స్ ప్రొఫెసర్ శశికాంత్ ఒక ప్రకటనలో తెలిపారు. బీఈ (ఏఐసీటీఈ) రెండు, నాలుగు, ఆరో సెమిస్టర్ మెయిన్, అన్ని సెమిస్టర్ల బ్యాక్ లాగ్, బీఈ (సీబీసీఎస్), బీఈ (నాన్ సీబీసీఎస్) బ్యాక్‌లాగ్ పరీక్షా ఫీజును ఈ నెల 13వ తేదీలోగా సంబంధిత కళాశాలలో చెల్లించాలని చెప్పారు.రూ. 200 అపరాధ రుసుముతో 17వ తేదీ వరకు చెల్లించవచ్చన్నారు. ఈ పరీక్షలను వచ్చే నెలలో నిర్వహించనున్నట్లు పేర్కొన్నారు. పరీక్ష తేదీల పూర్తి వివరాలను త్వరలోనే వెల్లడిస్తామని తెలిపారు. ఇతర వివరాలకు ఓయూ వెబ్‌సైట్ లో చూసుకోవాలని సూచించారు.బీఈ కోర్సుల వన్‌టైమ్ ఛాన్స్ పరీక్షా ఫీజు స్వీకరణఉస్మానియా యూనివర్సిటీ పరిధిలోని అన్ని విభాగాల బీఈ కోర్సులు పూర్తి చేసి బ్యాక్‌లాగ్ సబ్జెక్టులు మిగిలిపోయిన వారికి వన్ టైమ్ చాన్స్ కల్పించినట్లు ఓయూ కంట్రోలర్ ఆఫ్ ది ఎగ్జామినేషన్స్ ప్రొఫెసర్ శశికాంత్ ఒక ప్రకటనలో తెలిపారు.



ఈ మేరకు ఓయూ అకాడమిక్ సెనేట్ స్టాండింగ్ కమిటీ అనుమతించిందని చెప్పారు. 2000 సంవత్సరం తరువాత ఆయా కోర్సుల్లో చేరినవారు సైతం తమ బ్యాక్ లాగ్ పరీక్షలకు హాజరయ్యేందుకు అవకాశమిచ్చామని తెలిపారు. ఈ కోర్సుల అన్ని సెమిస్టర్ల పరీక్షా ఫీజును ఈ నెల 13వ తేదీలోగా చెల్లించాలని సూచించారు. రూ.200 అపరాధ రుసుముతో కలిపి 17వ తేదీలోగా సంబంధిత కళాశాలల్లో చెల్లించవచ్చని తెలిపారు.అన్ని కోర్సుల పరీక్షలకు సాధారణ పరీక్షా ఫీజుతో పాటు పెనాల్టీ చెల్లించాల్సి ఉంటుందని పేర్కొన్నారు. ప్రస్తుతం ఉన్న సిలబస్, పరీక్షా విధానంలోనే వారు పరీక్షలకు హాజరుకావాల్సి ఉంటుందని స్పష్టం చేశారు. ఈ పరీక్షలను వచ్చే నెలలో నిర్వహించనున్నట్లు తెలిపారు. పరీక్షా తేదీల పూర్తి వివరాలను త్వరలోనే ప్రకటిస్తామన్నారు. ఇతర వివరాలకు ఓయూ వెబ్‌సైట్ లో చూసుకోవచ్చని సూచించారు.

# ఉగ్రవాదులతో సంబంధాలు ముగ్గురు ప్రభుత్వ ఉద్యోగులను తొలగించిన జమ్ము కశ్మీర్ ప్రభుత్వం

**పాక్** కోసం గూఢచర్యం వ్యవహారం ప్రస్తుతం దేశ వ్యాప్తంగా సంచలనం రేపుతోంది. ఈ వ్యవహారంలో ఇప్పటికే పలువురు భారతీయులు అరెస్టైన విషయం తెలిసిందే. తాజాగా ఉగ్రవాదులతో సంబంధాలు్న పలువురు ప్రభుత్వ ఉద్యోగుల పై జమ్ము కశ్మీర్ ప్రభుత్వం వేటు వేసింది.పోలీస్ కానిస్టేబుల్ ఇష్ఫాక్ నసీర్, స్కూల్ టీచర్ అజాజ్ అహ్మద్ , ప్రభుత్వ వైద్య కళాశాలలో జూనియర్ అసిస్టెంట్ వసీమ్ అహ్మద్‌ఖాన్.. ఈ ముగ్గురు ప్రభుత్వ ఉద్యోగులను విధుల నుంచి తొలగించింది. ఈ మేరకు లెఫ్టినెంట్ గవర్నర్ మనోజ్ సిన్హా మంగళవారం ఉత్తర్వులు జారీ చేశారు. ఈ ముగ్గురు ఉద్యోగులకు లష్కరే తోయిబా, హిజ్బుల్ ముజాహిద్దీన్ ఉగ్ర సంస్థలతో సంబంధాలు ఉన్నట్లు తేలడంతో చర్యలు తీసుకున్నట్లు ఉత్తర్వుల్లో పేర్కొన్నారు. వీరు ఉగ్రవాదులకు సరకులు అందజేయడం, ఆయుధాల స్మగ్లింగ్, భద్రతా దళాలకు వ్యతిరేకంగా ఉగ్రవాద కార్యకలాపాలకు సాయం చేయడం వంటివి చేసినట్లు అధికారులు గుర్తించారు. ఈ ముగ్గురిని అధికారులు జైలుకు తరలించారు.ఇష్ఫాక్ నసీర్.. 2007లో రాష్ట్ర పోలీసు శాఖలో చేరాడు. అతని సోదరుడు ఆసిఫ్ నసీర్ 2019లో జరిగిన ఓ ఎన్‌కౌంటర్‌లో మరణించాడు. అతను పాక్‌లో శిక్షణ పొందిన



లష్కరే తోయిబా ఉగ్రవాది. ఆయుధాల అక్రమ రవాణా కేసు దర్యాప్తు సందర్భంగా అతని ఉగ్రవాద సంబంధాలు బయటపడ్డాయి. అతని మరణంతో ఇష్ఫాక్ నసీర్ ఉగ్రకార్యకలాపాలను కొనసాగించాడు. లష్కరే తోయిబాకు ఆయుధాలు, పేలుడు పదార్థాలు, మాదకద్రవ్యాలు సరఫరాకు సాయం చేసేవాడు.అజాజ్ అహ్మద్.. 2011లో విద్యాశాఖలో టీచర్‌గా ఉద్యోగంలో చేరాడు. అతడికి హిజ్బుల్ ముజాహిద్దీన్ ఉగ్ర సంస్థతో సంబంధాలు ఉన్నాయి. కశ్మీర్‌లోని పూంచ్ ప్రాంతంలో చురుగ్గా పనిచేస్తూ ఉగ్రవాదులకు ఆయుధాలు, మాదకద్రవ్యాలను అక్రమంగా రవాణా చేసేందుకు సాయం చేస్తున్నట్లు అధికారులు తెలిపారు. 2023లో పోలీసులు నిర్వహించిన సాధారణ తనిఖీల్లో అతడు, అతడి మిత్రుడు దొరికిపోయారు. అతడికి పాకిస్థాన్ ఆక్రమిత కశ్మీర్‌లోని హిజ్బుల్ హ్యాండ్లర్ నుంచి ఆయుధాలు వచ్చినట్లు గుర్తించారు. వాటిని డెలివరీ చేసేందుకు వెళుతుండగా.. పోలీసులు పట్టుకున్నారు. అతని నుండి హిజ్బుల్ పోస్టర్లను కూడా స్వాధీనం చేసుకున్నారు.వసీమ్ అహ్మద్ ఖాన్.. 2007లో ప్రభుత్వ మెడికల్ కాలేజీలో చేరాడు. ప్రస్తుతం అతను శ్రీనగర్‌లోని ప్రభుత్వ వైద్య కళాశాలలో జూనియర్ అసిస్టెంట్‌గా పనిచేస్తున్నాడు. ఇతడు లష్కరే, హిజ్బుల్ ఉగ్ర సంస్థల కోసం పనిచేస్తున్నట్లు అధికారులు గుర్తించారు. అతడికి ఉగ్రవాద సంబంధాలు ఉన్నట్లు 2018లో ఆగస్టులో బయటపడింది. శ్రీనగర్‌లోని బట్‌మాలూ వద్ద ఉగ్రదాడిపై విచారణ సమయంలో ఇతడిని తొలిసారి అరెస్ట్ చేశారు. జమ్ముకశ్మీర్‌లో సంచలనం సృష్టించిన జర్నలిస్ట్ సుజాత్ బుఖారీ, అతని ఇద్దరు గార్డుల హత్యకు కుట్రలో ఇతడి హస్తం ఉంది. ఈ దాడికి పాల్పడిన ఉగ్రవాదులను ఘటనా స్థలం నుంచి తప్పించేందుకు ఇతడే సాయం చేసినట్లు గుర్తించారు.

# సంగీతంలో తండ్రీకూతుళ్ల గిన్నిస్ రికార్డు


**బండ్లగూడ, జూన్ 3:** హైదరాబాద్‌లోని బండ్లగూడ జాగిర్ మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలోని అరుణోదయ నగర్ కాలనీకి చెందిన దాసరి సురేశ్ బాబు, అతని కుమార్తె రియా రోస్లిన్ సంగీతంలో గిన్నిస్ రికార్డు సృష్టించారు. ఆన్‌లైన్ కీబోర్డు మెలోడీ పోటీల్లో విజయం సాధించారు. ఈ పోటీలో 18 దేశాల నుంచి 1046 మంది కంటెస్టెంట్‌లు పాల్గొనగా.. దాసరి సురేశ్ బాబు, రియా విజయం సాధించారు. ఈ నేపథ్యంలో గిన్నిస్ వరల్డ్ రికార్డ్స్ అధికారి రిచర్డ్ స్టెన్నింగ్స్ వీరి ప్రతిభను గుర్తించారు.కాగా, సురేశ్‌బాబు ప్రస్తుతం ఒక సాఫ్ట్‌వేర్



కంపెనీలో సీనియర్ మేనేజర్‌గా పనిచేస్తుండగా.. రియా డాన్‌బాస్కో పాఠశాలలో నాలుగో తరగతి చదువుతోంది. సంగీతంపై ఆసక్తితో ఇద్దరూ హాలెల్ మ్యూజిక్ స్కూల్‌లో శిక్షణ తీసుకున్నారు. ఈ క్రమంలోనే కీబోర్డు మెలోడీ పోటీల్లో పాల్గొని విజయం సాధించి గిన్నిస్ రికార్డు సృష్టించారు. ఈ నేపథ్యంలో ఈ తండ్రీకూతుళ్లను బండగూడ జాగిర్ మున్సిపల్ కార్పొరేషన్ ఆల్ కాలనీస్ ఫెడరేషన్ వారి ఆధ్వర్యంలో ఎమ్మెల్యే ప్రకాష్ గౌడ్ కలిసి అభినందించారు. వారిని శాలువాతో సత్కరించారు.

# రోడ్డు కబ్జా చేసి.. అడ్డంగా గేటు నిర్మాణం.. కోకాపేటలో వింత కబ్జా!

**మణికొండ, జూన్ 3:** కబ్జాలకు కాదేది అనర్హం అన్నట్లుగా.. హైదరాబాద్‌లోని కోకాపేటలో ఏకంగా రోడ్డునే కబ్జా చేసేశారు. మాస్టర్ ప్లాన్‌లో ఉన్న రహదారిని కబ్జా చేసిన ఓ నిర్మాణ సంస్థ.. అక్కడ ఓ గేటును కూడా నిర్మించింది. ఆక్రమణలను అడ్డుకోవాల్సిన అధికార యంత్రాంగం సైతం వారికి కొమ్ముకాస్తుండటంపై స్థానికులు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. పూర్తి వివరాల్లోకి వెళితే.. నార్సింగి మున్సిపాలిటీలో పరిధిలోని కోకాపేట గోల్డెన్‌మైల్ కాలనీ సమీపంలోని కొత్తచెరువు ఎగువ ప్రాంతంలోని సర్వేనెంబరు 102లో మాస్టర్‌ప్లాన్ ప్రకారం వంద అడుగుల రహదారి ఉంది. గత ఆరు నెలల కిందట వరకు ఆ రహదారిపై రాకపోకలు కొనసాగాయి. ఇదే రహదారిపై మున్సిపాలిటీ నిధులతో సగానికి పైగా సీసీ రోడ్డు నిర్మాణం చేపట్టారు. ఇదిలా ఉండగా మూడు నెలల క్రితం ఈ రహదారి మధ్యలోనే ఓ నిర్మాణ సంస్థ గేట్లను ఏర్పాటు చేసి రాకపోకలను నిలిపివేసింది. ఇదేమిటని స్థానికులు ప్రశ్నిస్తే తామంతా మున్సిపాలిటీ అధికారులతో మాట్లాడుకున్నాం.. కబ్జాలకు కాదేది అనర్హం అన్నట్లుగా.. హైదరాబాద్‌లోని కోకాపేటలో ఏకంగా రోడ్డునే కబ్జా చేసేశారు. మాస్టర్ ప్లాన్‌లో ఉన్న రహదారిని కబ్జా చేసిన ఓ నిర్మాణ సంస్థ.. అక్కడ ఓ గేటును కూడా నిర్మించింది. ఆక్రమణలను అడ్డుకోవాల్సిన అధికార యంత్రాంగం సైతం వారికి కొమ్ముకాస్తుండటంపై స్థానికులు ఆగ్రహం వ్యక్తం



చేస్తున్నారు. ఎవ్వరికీ సమాధానం ఇవ్వాల్సిన అవసరం లేదంటూ సమాధానం ఇస్తున్నారని స్థానికులు తెలిపారు. ప్రజలు రాకపోకలు సాగించే రహదారిని మూసివేయడమే కాక ప్రశ్నించిన వారిపై సెక్యూరిటీ గార్డులతో అడ్డుకుంటున్నారని వారు ఆరోపించారు. ఈ నిర్మాణ రంగ సంస్థ సెల్లారు తవ్వడంతో రహదారి పూర్తిగా కుంగిపోయిందని.. దానికి మరమ్మతు చేయాల్సి ఉండగా మున్సిపాలిటీ అధికారులే తమను గేట్లు ఏర్పాటు చేసుకోమన్నారంటూ సదరు నిర్మాణదారులు చెబుతుండటంతో ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. అంతా కలిసి రాకపోకలను నిలిపివేసి అడ్డంగా గేటు పెట్టి రహదారిని కమ్మేసి అమ్మేసేందుకు వ్యూహాలు రచిస్తున్నారా? అంటూ ప్రజలు ప్రశ్నిస్తున్నారు. కొందరేమో సర్కారు భూములను అప్పగించేస్తే.. మరికొందరు రహదారులను అప్పగించే సంస్కృతిని చాటుకోవడం వెనుక ఆంతర్యమేమిటనే విమర్శలు తలెత్తుతున్నాయి. ఉన్నతాధికారులు సకాలంలో స్పందించి ప్రజల రాకపోకలకు అడ్డంగా రహదారిలో గేటును ఏర్పాటు చేసిన వారిపై చర్యలు తీసుకుని సజావుగా రాకపోకలకు అవకాశం కల్పించాలని స్థానిక ప్రజలు కోరుతున్నారు.

# భూ భారతితో భూ సమస్యలకు శాశ్వత పరిష్కారం చౌటుప్పల్ ఆర్డీఓ శేఖర్‌రెడ్డి

**భూదాన్ పోచంపల్లి, జూన్ 03 :** భూ సమస్యల శాశ్వత పరిష్కారానికి భూ భారతి సదస్సు ఎంతగానో దోహద పడుతుందని చౌటుప్పల్ ఆర్డీఓ శేఖర్ రెడ్డి అన్నారు. మంగళవారం భూదాన్ పోచంపల్లి మండలంలోని మెహర్ నగర్, జగత్‌పల్లి గ్రామాల్లో నిర్వహించిన భూ భారతి రెవెన్యూ సదస్సులో ఆయన మాట్లాడారు. రెవెన్యూ సదస్సులో వచ్చిన దరఖాస్తులను స్వీకరించి పరిశీలించి పరిష్కరించాలని సిబ్బందికి సూచించారు. భూ భారతి చట్టం అప్పీలు వ్యవస్థను అమలు చేస్తుందని, భూ సమస్యలు ఉన్న రైతులందరూ సదస్సును వినియోగించుకో వాలన్నారు.కొత్త పాస్ బుక్‌లో పేరు తప్పులు పడ్డా, నమోదు కాక, సాదా బైనామా కబ్జాలో ఉన్నా దరఖాస్తు చేసుకోవచ్చన్నారు. ప్రభుత్వం వెలువరించే



మార్గదర్శకాలను అనుసరిస్తూ సాదాబైనామా పీఓటీలను క్రమబద్ధీకరించడం జరుగుతుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో మండల తాసీల్దర్ పి.శ్రీనివాస్‌రెడ్డి, డిప్యూటీ తాసీల్దార్ నాగేశ్వరరావు, ఎంఆర్ఐ లు గుత్తా వెంకట్ రెడ్డి, సత్యనారాయణ, కాంగ్రెస్ మండలాధ్యక్షుడు పాక మల్లేశ్ యాదవ్, నాయకులు ఏర్పుల శ్రీనివాస్, ఆకుల వెంకటేశ్, ఎటెందర్ రెడ్డి పాల్గొన్నారు.

# సాదాబైనామాలకు దరఖాస్తుల వెల్లువ తాసీల్దార్ ప్రమీల

**త్రిపురారం, జూన్ 03 :** రెవెన్యూ సదస్సుల్లో సాదాబైనామాల దరఖాస్తులు అధిక సంఖ్యలో వస్తున్నట్లు నల్లగొండ జిల్లా త్రిపురారం తాసీల్దార్ గాజుల ప్రమీల తెలిపారు. భూభారతి చట్టం రెవెన్యూ సదస్సులో భాగంగా తొలిరోజు మంగళవారం మండలంలోని పెద్దదేవులపల్లి, అంజనపల్లి గ్రామాల్లో నిర్వహించిన రైతు సదస్సుల్లో సాదాబైనామాల దరఖాస్తులు, లావోని పట్టాల దరఖాస్తులు అధిక సంఖ్యలో వచ్చినట్లు చెప్పారు. పెద్దదేవులపల్లి గ్రామంలో 213, అంజనపల్లి గ్రామంలో 324 దరఖాస్తులు రైతులు అందించడం జరిగింద న్నారు.ధరణిలో మిస్ అయిన సర్వే నంబర్లకు సంబంధించిన దరఖాస్తులు కూడా అందా యన్నారు. ఇట్టి దరఖాస్తులను రైతు సదస్సుల అనంతరం విచారణ జరిపి కలెక్టర్‌కు అందిం




చనున్నట్లు పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో నాయబ్ తాసీల్దార్ శ్రీదేవి, ఆర్ఐలు గుండెబోయిన సైదులు, బ్రహ్మదేవర సంతోష, సీనియర్ అసిస్టెంట్ కల్పన, ముత్యమమ్మ, రేణుక, సంపత్, రమేశ్, ముడిమల్ల బుచ్చిరెడ్డి, అనుముల శ్రీనివాస్‌రెడ్డి, అవిరెండ్ల వీరయ్య, గజ్జల నారాయణమ్మ, ఆయా గ్రామాలకు సంబంధించిన రైతులు పాల్గొన్నారు.

# సాగులో ఆధునిక పద్ధతులు అవలంభించాలి : ఎమ్మెల్యే కోమటిరెడ్డి రాజగోపాల్‌రెడ్డి

**మునుగోడు, జూన్ 03 :** మన కష్టం మనం చేసుకుంటూ ఆత్మగౌరవంతో జీవించేదే వ్యసాయమని, సాగులో ఆధునిక పద్ధతులు అవలంభిస్తూ రైతులు అధిక దిగుబడులు పొందాలని ఎమ్మెల్యే కోమటిరెడ్డి రాజగోపాల్‌రెడ్డి అన్నారు. మునుగోడు మండల కేంద్రంలోని రైతు వేదికలో నియోజకవర్గ వ్యాప్తంగా ఉన్న యువ రైతులకు పంటల సాగు మెలకువలపై ఉద్యానవన శాఖ ఆధ్వర్యంలో మంగళవారం నిర్వహించిన యువ రైతుల శిక్షణ కార్యక్రమానికి ఆయన ముఖ్య అతిథిగా హాజరై మాట్లాడారు. ఉద్యానవన శాఖ, రైతులు పలు సమస్యలను ఎమ్మెల్యే దృష్టికి తీసుకెళ్లగా దశల వారీగా పరిస్కరిస్తానని హామీ ఇచ్చారు.అనంతరం ఆధునిక పద్ధతిలో వ్యవసాయం చేస్తూ ఎక్కువ దిగుబడిని సాధిస్తున్న యువ రైతులను ఎమ్మెల్యే సన్మానిం




చారు. ఈ సమావేశంలో ఆధునిక పద్ధతులను అనురిస్తూ సాగు చేస్తూ ఆధిక దిగుబడిని,ఆధిక రాబడిని పొందుతున్న యువరైతుల విజయగా థలను ఇతర రైతులకు పరచయం చేశారు. ఉద్యానవన శాఖ సలహాలు, సూచనలతో వ్యవసాయం చేస్తే అధిక రాబడి పొందవచ్చని తెలిపారు. ఈ కార్యక్రమంలో జిల్లా ఉద్యానవన శాఖ, వ్యవసాయశాఖ అధికారులు, ప్రజా ప్రనిదులు, యువ రైతులు పాల్గొన్నారు

# శర్మిష్ఠ పనోలికి బెయిల్ నిరాకరించిన కలకత్తా హైకోర్టు



**కలకత్తా** హైకోర్టు లో 22 ఏళ్ల న్యాయ విద్యార్థిని ఇన్‌స్టా ఇన్‌ఫ్లూయెన్సర్ శర్మిష్ఠ పనోలి కి చుక్కెదురైంది. ఆమెకు బెయిల్ ఇచ్చేందుకు కోర్టు నిరాకరించింది. దేశంలో వాక్ స్వాతంత్ర్యం ఉన్నదని, అయితే అది ఏ ఒక్కరి మత ప్రయోజనాల ను దెబ్బతీయడాన్ని అనుమతించదని వ్యాఖ్యానించింది.కేసు తదుపరి విచారణను కోర్టు జూన్ 5కు వాయిదా వేసింది. ఆరోజు కేసుకు డైరీని సబ్మిట్ చేయాలని కలకత్తా పోలీసులను ఆదేశించింది. కాగా శర్మిష్ఠ పనోలి ఆపరేషన్ సింధూర్ సందర్భంగా ఓ వీడియోను తన ఇన్‌స్టా ఖాతాలో పోస్టు చేసింది. ఆపరేషన్ సింధూర్‌పై బాలీవుడ్ ప్రముఖులు స్పందించకపోవడాన్ని ఆ వీడియోలో ప్రశ్నించింది. అయితే ఆ వీడియో ఓ మతాన్ని అవమానించేలా ఉందని విమర్శలు రావడంతో ఆమె డిలీట్ చేసింది. తన వీడియో ఎవరినైనా నొప్పించి ఉంటే క్షమించాలని కోరింది.అయినా కలకత్తా పోలీసులు ఆమెపై కేసు నమోదు చేసి అదుపులోకి తీసుకున్నారు. ఆ తర్వాత ట్రయల్ కోర్టులో హాజరుపర్చగా జూన్ 13 వరకు జ్యుడీషియల్ రిమాండ్ విధించింది. ట్రయల్ కోర్టు ఆదేశాలను సవాల్ చేస్తూ పనోలి తరఫు న్యాయవాది కలకత్తా హైకోర్టులో పిటిషన్ వేశారు. కానీ కలకత్తా హైకోర్టు కూడా ట్రయల్ కోర్టు తీర్పునే సమర్థించింది. పనోలీకి బెయిల్ ఇచ్చేందుకు నిరాకరించింది.

న్యూస్-9
సామాజిక అవసరం...సామాన్యుడి ఆయుధం
తెలుగు దినపత్రిక
www.news9-india.com
news9.india News9India_ news9telugudaily

# వృథానీటి వినియోగం చేపట్టాల్సిందే !



అభివృద్ధి అంటే ఆర్థికాభివృద్ధి మాత్రమే అని ప్రభుత్వాలు భావిస్తున్నాయి. ఈరాష్ట్ర సమగ్ర అభివృద్ధికి జలవనరులు దోహదపడతాయి. వృథాగా పోతున్న నీటిని వాడుకోవాల్సిందే. బీళ్లకుమళ్లించాల్సిందే. అందుకు నదుల అనుసంధానం ముఖ్యం. ఎక్కడో ఒకచోట దీనికి అడుగు పడాలి. గోదావరి నదీ జలాలతో తెలుగు రాష్ట్రాలను సమగ్రంగా అభివృద్ధి చేయవచ్చు. అయితే ఇప్పటి వరకు కట్టిన ప్రాజెక్టులు ఏవీ గోదావరి జలాల వినియోగంలో పెద్దగా ఉపయోగపడడం లేదు. కాళేశ్వరం కేవలం ఎత్తిపోతలుకావడంతో దానివల్ల నీటిని నిల్వ చేయలేము. కేవలం పోలవరం మాత్రమే నీటిని నిల్వ చేయగలదు. విభజన చట్టంలో జాతీయ ప్రాజెక్టుగా ప్రకటించిన పోలవరం ప్రాజెక్టు నిర్మాణంలో గత ప్రభుత్వం హడావిడి చేసింది. రూ.33 వేల కోట్లతో చేయవలసిన పునరావాస పనులకు ప్రాధాన్యత ఇవ్వలేదు. నూతన ప్రభుత్వం వాస్తవాలను ప్రజలకు వివరించి, పునరావాసంతో సహా ప్రాజెక్టును పూర్తి చేయాలి. గోదావరి నదీ జలాలను కృష్ణానదికి తరలింపుపై నిపుణులతో, అఖిలపక్షాలతో చర్చించిన తరువాత నిర్ణయాలు చేయాలి. బనకచర్లపై అనుమానాలు తొలగించాలి. కేంద్రానికి నివేదిక సమర్పించిన ఎపి ప్రభుత్వం తెలంగాణతో కూడా చర్చించి అనుమానాలు నివృత్తిచేసుకోవాలి. నీటిని ఉపయోగించడం వల్ల కలిగే ప్రయోజనాలు చర్చించాలి. ఇకపోతే ఉత్తరాంధ్రాలో వంశధార, ఉత్తరాంధ్ర సుజల స్రవంతి ప్రాజెక్టుల ను పూర్తి చేయాలి. ప్రకాశం జిల్లాకు ప్రాణప్రదమైన వెలిగొండ ప్రాజెక్టును యుద్ధ ప్రాతిపదికన పూర్తి చేయాలి. కానీ ఆ దిశగా కార్యాచరణ సాగలేదు. 1956లో ఏర్పడిన ఉమ్మడి రాష్ట్రంలో అభివృద్ధిని హైదరాబాద్ చుట్టూ కేంద్రీకృతం చేశారు. ప్రభుత్వరంగంలో భారీ పరిశ్రమలు, ఫార్మాస్యూటికల్ కంపెనీలు, ఐ.టి పరిశ్రమలు, కేంద్ర కార్యాలయాలన్నీ హైదరాబాదు లోనే అభివృద్ధి చేశారు. రాష్ట్ర విభజన తరువాత చంద్రబాబు నాయుడు ప్రభుత్వం రాజధాని అమరావతి పేరుతో కేంద్రీకరణకు పూనుకున్నది. రాజధాని నిర్మాణానికి 33 వేల ఎకరాల భూసమీకరణ, నవ నగరాల నిర్మాణ ఆలోచనలు, సింగ్‌పూర్ కంపెనీలతో స్టార్టప్ ఒప్పందం, స్విస్ ఛాలెంజ్ పద్ధతి, ప్రైవేటు సంస్థలకు భూముల కేటాయింపు మొదలైన చర్యలన్నీ చేపట్టింది. ఉత్తరాంధ్రలో శ్రీకాకుళం, విజయనగరం, విశాఖపట్నం, రాయలసీమలో కడప, కర్నూలు, అనంతపురం, చిత్తూరు జిల్లాలను వెనుకబడిన జిల్లాలుగా ప్రకటించి, ప్రత్యేక ప్యాకేజీ ఇవ్వాలని విభజన చట్టంపేర్కొన్నది. ఇతర జిల్లాలలో కూడా అనేక ప్రాంతాలు వెనుకబడి వున్నాయి. ప్రకాశం, గుంటూరు జిల్లాలో పల్నాడు ప్రాంతం, తూర్పు గోదావరి జిల్లాలో ఏజెన్సీ ప్రాంతం, పశ్చిమ గోదావరి జిల్లాలో గిరిజన ప్రాంతం, కృష్ణా జిల్లాలో ఎ. కొండూరు, గంపల గూడెం వంటి ప్రాంతాలు వెనుకబడి వున్నాయి. విభజన చట్టంలో చెప్పిన విధంగా కడప ఉక్కు కర్మాగారం, దుగ్గరాజపట్నం/ రామాయపట్నం ఓడరేవు ప్రభుత్వ రంగంలో నిర్మాణం జరగాలి. వ్యవసాయాధారిత పరిశ్రమలు నెలకొల్పాలి. నీటి వనరుల ఆధారంగా వ్యవసాయం, వెనుకబాటు తనం ఆధారంగా పరిశ్రమలు స్థాపించి నప్పుడే సమగ్ర అభివృద్ధి జరుగుతుంది. అందుకు చంద్రబాబు ప్రభుత్వం కంకణం కట్టుకోవాలి. ఇకపోతే కూటమి ప్రభుత్వం ఏర్పడ్డ తరవాత మళ్లీ రాజధాని అమరావతికి ప్రాణప్రతిష్ట జరగడంతో పాటు..టెండర్లు ఖరారు కావడంతో పనులు వేగంగా పూర్తి చేసేందుకు ప్రభుత్వం నడుం బిగించింది. రాజధాని అన్నది రాష్ట్రానికి, దేశానికి వెన్నముక లాంటిది. అదే లేకుంటే ఏం జరిగిందో గత ఐదేళ్ల జగన్ పాలనలో చూశాం. రాజధాని నిర్మిణం పూర్తయివుంటే ఆర్థిక లావాదేవీలు సాగుతాయి. ఉద్యోగ, ఉపాధి అవకాశాలు పెరుగు తాయి. ఇవేవీ పట్టని జగన్ ఐదేళ్ల పాటు రాజధాని పేరుతో డ్రామాలు ఆడారు. రాష్ట్ర విభజన జరిగి దశాబ్దం దాటింది.రెండు రాష్ట్రాల్లో పనితీరులో భేదం స్పష్టంగా కనిపిస్తోంది. ఉమ్మడి రాజధానికి కాలం చెల్లడంతో ఎపికి అమరావతిని చంద్రబాబు ప్రతిపాదించారు.ఆయన ఏది చూసినా ముందుచూపుతో చేస్తారు. భవిష్యత్ తరాలకు ఉపయోగపడేలా చేస్తారు. అందుకు హైదరాబాద్‌లో ఐటి విస్తరణకు వేసిన పునాది చూడవచ్చు. ఇవాళ హైదరాబాద్ ఇంతగా అభివృద్ధిలో దూసుకుపోవడానికి చంద్రబాబు వేసిన తొలి అడుగే అని చెప్పక తప్పదు. ఐదేళ్ల జగన్ పాలనలో రాజధాని లేని రాష్ట్రంగా మిగిలిపోయింది. ఉమ్మడి ఎపితో పోలిస్తే తెలంగాణలో కొన్ని అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాలు కళ్లకు కట్టాయి. ఉమ్మడి హైదరాబాద్‌లో పదేళ్లు ఉండే వీలున్నా..అమరావతి కోసం ఆనాటి సిఎం చంద్రబాబు మకాం మార్చారు. అమరావతి కోసం నానా కష్టాలు పడ్డారు. అద్భుత నగరంగా.. హైదరాబాద్‌ను తలదన్నేలా నిర్మించాలన్న సంకల్పాన్ని ప్రకటించారు. కానీ ఆయన కలలు కల్లలు అయ్యాయి. అధికారం కోల్పోవడంతో అమరావతని కాలదన్నారు. హైదరాబాద్ లో జరిగిన అభివృద్ధిని దృష్టిలో పెట్టుకుని మరో విశ్వనగరం నిర్మించాలన్న చంద్రబాబు కలలు సాకారం కాలేదు. ఇప్పుడు తిరిగి కూటమి అధికారంలోకి రావడంతో రానున్నమూడేళ్ల కాలంలో అమరావతి పూర్తి చేసేలా ప్రణాళికలు సిద్ధం అయ్యాయి. అమరావతితో పాటు, పోలవరం పూర్తి చేస్తే ఎపికి మహర్దశ పట్టనుంది. ఇదే సందర్భంలో గత జగన్ ప్రభుత్వంలో కాకుండా..అభివృద్ధి పేరుతో డబ్బుల పందేరానికి ఇక చెల్లుచీటి పలకాలి. లేకుంటే ఖజానా గుల్ల కాగలదు. ఎపిలో దశాబ్ద కాలంగా రాజధాని లేకుండా నెట్టుకు వచ్చారు.. రాజధాని ఏదంటే చెప్పలేని దైన్యంలో ప్రజలు ఉన్నారు. అమరావతి ఆగిపోయింది. పోలవరం నిలిచి పోయింది. భోగాపురం వరుసగా శంకుస్థాపనలకే పరిమితం అయ్యింది. ఈ క్రమంలో మళ్లీ అన్నీ పనులు వేగంగా పుంజుకుంటున్నాయి. రానున్న ఐదేళ్లలో ఎపి రూపురేఖలు మారుతాయనడంల సందేహం లేదు. మచిలీపట్టణం తదితర పోర్టులకు కూడా ఇప్పుడే అడుగులు పడ్డాయి. పదేళ్లలో ఎక్కడా గుర్తించదగ్గ అభివృద్ధి కానరాలేదు. ఓ రకంగా తెలంగాణతో పోలిస్తే అన్నింటా వెనకబాటే కనిపిస్తోందన్న విమర్శలు వెల్లువెత్తాయి. అందుకే ప్రజలు తిరిగి తెలుగుదేశం కూటమికి అధికారం కట్టబెట్టారు. తెలంగాణలో 24 గంటల కరెంట్ అందుతోంది. కాంగ్రెస్ ప్రభుత్వం వచ్చాక సిఎం రేవంత్ కూడా అభివృద్ధిపై స్పష్టమైన విజన్‌తో ముందుకు సాగుతున్నారు. గతంలో టిడిపి అధికారంలో ఉండగా చేపట్టిన అమరావతిలో అసలు నిర్మాణాలు జరగలేదని, డబ్బు వృథా చేశారని అన్న వాదనలను తరవాత వచ్చిన జగన్ ప్రభుత్వం ముమ్మరం చేసింది. అలాగే విశాఖకు రాజధాని తరలింపు ప్రక్రియను ముమ్మరం చేసింది. మూడు రాజధానులంటూ కనీసం ఒక్క రాజధానిని కూడా ప్రకటించలేక పోయారు. దీనికితోడు రైతులు ఆందోళనలు కొనసాగుతున్నా పట్టించుకోలేదు. భూములిచ్చిన రైతులు మోసపోయారు. ఆ భూముల్లో పేదలకు పట్టాలు ఇవ్వడంతో ఇప్పుడు రైతులు పరిస్థితి కక్కలేక మింగలేక అన్న చందంగా మారింది. తమ భూములను తమకిమ్మని అడిగే ధైర్యం కూడా లేకుండా పోయింది. నవ్యాంధ్ర మొదటి ముఖ్యమంత్రిగా చంద్రబాబు ఎన్నికైన తర్వాత రాజధాని అమరావతి నిర్మాణం కోసం రైతుల నుండి వేలఎకరాలు సమీకరించారు. నిర్మాణాలు చేపట్టినా, పూర్తి చేయడంలో తీవ్ర అలసత్వం చూపించారు. దీంతో ఎక్కడి వక్కడే ఆగిపోయాయి. ఈలోపు జగన్ ముఖ్యమంత్రి అయ్యారు. అమరావతిని పక్కన పడేశారు. కేవలం డైరెక్ట్ మనీ ట్రాన్స్‌ఫర్ అన్నదే అబివృద్ధి అన్నచందంగా సాగింది.

# నటుడు కమలహాసన్‌పై హైకోర్టు ఆగ్రహం




**● మీరేమైనా చరిత్రకారులు అనుకుంటున్నారా? ● ప్రజల మనోభావాలు దెబ్బతీసే హక్కు మీకెక్కడిది ● క్షమాపణలు చెప్పలేని వారు..చిత్రం ఆపొద్దని అగడమేంటి?**

**బెంగళూరు,జూన్3:** క్షమాపణలు చెబితే సమస్య సమసిపోయే దానికి ఎందుకీ పట్టుదల అంటూ నటుడు కమలహాసన్‌పై కర్నాటక హైకోర్టు ఆగ్రహం వ్యక్తం చేసింది. క్షమాపణలు చెప్పనప్పుడు వ్యాఖ్యలు ఎందుకు చేయాలని కూడా ప్రశ్నించింది. ఇలాంటి వ్యాఖ్యలు చేయడానికి మీరేమైనా చరిత్రకారులా అని నిలదీసింది. 'థగ్ లైఫ్' విడుదలను నిషేధించాలని కోరుతూ కర్ణాటక ఫిల్మ్ ఛాంబర్ ఆఫ్ కామర్స్ కేఎఫ్‌సీసీ కోర్టులో పిటిషన్ దాఖలు చేయగా, మంగళవారం దీన్ని విచారించిన హైకోర్టు కమల్ హాసన్‌పై ఆగ్రహం వ్యక్తం చేసింది. ఎంత పెద్ద నటుడైనప్పటికీ ప్రజల మనోభావాలను దెబ్బతీసే హక్కు ఆయనకు లేదని హెచ్చరించింది. ఈ అంశంపై తీవ్రంగా స్పందించింది. అతడి వ్యాఖ్యలకు ఆధారాలను అడిగింది. 'ఒక్క క్షమాపణ చెబితే అన్నీ పరిష్కారమయ్యేవని' వ్యాఖ్యానించింది. మీరు కమల్‌హాసన్ కావచ్చు లేదా మరెవరైనా కావచ్చు. ప్రజల మనోభావాలను దెబ్బతీయలేరు. ఒక ప్రజాప్రతినిధిగా అలాంటి ప్రకటన చేయకూడదు. మీ కామెంట్స్ వల్ల అశాంతి ఏర్పడింది. కన్నడ ప్రజలు మిమ్మల్ని క్షమాపణలు మాత్రమే అడిగారు. మీరు ఏ ప్రాతిపదికన ఆ ప్రకటన చేశారు? మీరు ఏమైనా చరిత్రకారులా? లేక భాషావేత్తనా? ఎందుకు అలాంటి వ్యాఖ్యలు చేశారని కమల్‌హాసన్‌ను హైకోర్టు ప్రశ్నించింది. క్షమాపణ చెప్పే ఉద్దేశం లేకపోతే, కర్ణాటకలో సినిమా విడుదల ఎందుకని ప్రశ్నించింది. క్షమాపణ చెప్పని పక్షంలో కర్ణాటకలో సినిమాను ఎందుకు ప్రదర్శించాలనుకుంటున్నారు? వదిలేసేయండి. భావ వ్యక్తీకరణ స్వేచ్ఛ హద్దులు దాటి, ప్రజల మనోభావాలను దెబ్బతీయకూడదు కదా. మీరు క్షమాపణ చెబితే ఏ సమస్యా ఉండదు. మీ సినిమాను ప్రదర్శించటం ద్వారా కర్ణాటక నుంచి కూడా మీరు రూ.కోట్లలో ఆదాయాన్ని పొందవచ్చని కోర్టు పేర్కొంది. కమల్‌హాసన్ ఉద్దేశ పూర్వకంగా ఆ వ్యాఖ్యలు చేయలేదని ఆయన తరపు న్యాయవాది కోర్టు దృష్టికి తీసుకురాగా, 'పరిస్థితుల కారణంగా బాధితుడయ్యే వ్యక్తికీ, వాటిని సృష్టించే వ్యక్తికీ మధ్య చాలా తేడా ఉంది. ఇప్పటికే కమల్‌హాసన్ బాహాటంగా తన అభిప్రాయాన్ని ప్రకటించారు. దాన్ని మీరు ఇప్పుడు కప్పిపుచ్చలేరు. మిగిలింది క్షమాపణలు చెప్పడమే' అని కోర్టు వ్యాఖ్యానించగా, కమల్‌హాసన్ పరిస్థితిని చక్కబరిచేందుకే ప్రయత్నించినా, అది పక్కదారి పట్టిందని ఆయన తరఫు న్యాయవాది అన్నారు. దీనిపై న్యాయమూర్తి స్పందిస్తూ 'కావచ్చు. కానీ, కారణం ఎవరు? మీరే పరిస్థితి చేయిదాటిపోయేలా చేశారు. ఇప్పుడు మీ సినిమాను రక్షించాలని కోరుతున్నారని కోర్టు వ్యాఖ్యానించింది. ఇటీ-వల జరిగిన 'థగ్ లైఫ్' ప్రీ రిలీజ్ ఈవెంట్‌లో తమిళం నుంచి కన్నడ పుట్టిందంటూ కమల్ హాసన్ చేసిన వ్యాఖ్యలు తీవ్ర దుమారానికి కారణమయ్యాయి.

# భారత్‌తో సంబంధాలు పునరుద్ధరించాలి



**● వేర్పాటువాదులకు మద్దతు ఇవ్వరాదు**

**● కెనడా మాజీ ప్రధాని స్టీఫెన్ హార్పర్**

**న్యూఢిల్లీ,జూన్3:** గతంలో ట్రుడో ప్రభుత్వ హయంలో భారత్‌తో సంబంధాలు దెబ్బతిన్న నేపథ్యంలో వాటిని చక్కదిద్దుకునే ప్రయత్నాలు కనిపిస్తున్నాయి. భారత్‌ను టార్గెట్ చేస్తున్న వేర్పాటువాద శక్తులతో సంబంధాలు తెంచుకోవాలని కెనడా మాజీ ప్రధాని స్టీఫెన్ హార్పర్ ఆ దేశంలోని రాజకీయ పార్టీలకు సూచించారు. భారత్‌ను విభజించాలని చూసే అరాచక శక్తులకు ఎంత దూరంగా ఉంటే అంత మంచిదని రాజకీయ పార్టీలకు సూచించారు. కెనడాలో నిర్వహించిన ఓ కార్యక్రమంలో భాగంగా మాట్లాడుతూ.. ఆయన ఈ వ్యాఖ్యలు చేశారు. దేశంలో ప్రభుత్వాన్ని ఏర్పాటు చేయాలనుకునే ఏ పార్టీ అయినా భారత్‌తో సమస్యలు సృష్టించిన వేర్పాటువాదులతో సంబంధాలు తెంచుకోకపోతే న్యూదిల్లీతో.. కెనడా ఎప్పటికీ స్నేహపూర్వక మైన, బలమైన సంబంధాలను కొనసాగించలేదన్నారు. వేర్పాటువాదుల తో సంబంధాలు తెంచుకోవడానికి ఇప్పటివరకు వివిధ రాజకీయ పార్టీలు ఎందుకు ఆలస్యం చేశాయో తనకు తెలియదని హార్పర్ అన్నారు. తన పదవీకాలంలో ఇటువంటి విషయాలకు దూరంగా ఉన్నామని.. ప్రస్తుత రాజకీయ పార్టీలు కూడా అదే విధానాన్ని పాటిస్తాయని తాను భావిస్తున్నానని తెలిపారు. ఎన్నోఏళ్లుగా కెనడాకు మిత్ర దేశంగా ఉన్న భారత్‌తో తిరిగి బలమైన సంబంధాలు ఏర్పరుచుకోవాలంటే ఇప్పటివరకు కెనడాకు, భారత్‌కు ఉన్న సమస్యలను పరిష్కరించుకోవాలని, జిహాదీలు, యాంటీ-సెమిట్‌లు, ఖలిస్థానీలు వంటి విభజన సమూహాలను ప్రోత్సహించడం ఆపాలన్నారు. ఇవి మాత్రమే ఇరుదేశాల మధ్య ఉన్న సమస్యలకు పరిష్కారమని పేర్కొన్నారు. కన్జర్వేటివ్ పార్టీ నాయకుడు హార్పర్ 2006 నుంచి 2015 వరకు కెనడా ప్రధానమంత్రిగా ఉన్నారు. 1985 జూన్ 23న ఖలిస్థానీ ఉగ్రవాదులు ఎయిర్ ఇండియా విమానం కనిష్కపై బాంబు దాడి చేసిన ఘటనపై ఆయన ప్రధానిగా ఉన్న సమయంలో ఒక విచారణ కమిషన్‌ను ఏర్పాటుచేశారు. రి-టైర్డ్ జస్టిస్ జాన్ మేజర్ నేతృత్వంలోని ఆ కమిషన్ జులై 16, 2010న తన నివేదికను సమర్పించింది. ఈ దాడికి దారితీసిన వైఫల్యాలకు తమ ప్రభుత్వం తరఫున అప్పట్లోనే భారత్‌కు క్షమాపణలు తెలిపారు. దశాబ్దాలతరబడి మిత్ర దేశాలుగా ఉన్న భారత్, కెనడాల మధ్య గత కొంతకాలంగా సంబంధాలు దెబ్బతిన్నాయి. ట్రూడో అధికారంలో ఉన్న సమయంలో ఖలిస్థానీ ఉగ్రవాది హర్‌దీప్‌సింగ్ నిజ్జర్ హత్యలో భారత్ హస్తం ఉందంటూ ఆయన ఆరోపించడంతో.. భారత్, కెనడాల మధ్య ఉద్రిక్తతలు చెలరేగాయి. అనంతరం కెనడా ఎన్నికల్లో జోక్యం చేసుకోవడానికి భారత్ యత్నిస్తోందంటూ కెనడియన్ సెక్యూరిటీ- ఇంటెలిజెన్స్ సర్వీసు డిప్యూటీ డైరెక్టర్ సంచలన ప్రకటన చేశారు. దీంతో ఇరుదేశాల మధ్య దూరం మరింత పెరిగింది.

# భారతదేశ అధికారిక భాష ఏంటి..? డీఎంకే ఎంపీ కనిమొళి సమాధానమిదే..

**పాకిస్థాన్** చేపడుతున్న ఉగ్రవాదం గురించి ప్రపంచ దేశాలకు భారతీయ ఎంపీలు వివరిస్తున్న విషయం తెలిసిందే. ఆపరేషన్ సిందూర్ తర్వాత కొన్ని ఎంపీ బృందాలు విదేశాల్లో పర్యటిస్తున్నాయి. అయితే ప్రస్తుతం డీఎంకే ఎంపీ కనిమొళి నేతృత్వంలోని అఖిపలక్ష దౌత్య బృందం స్పెయిన్‌లో ఉన్నది. ఈ సందర్భంగా మాడ్రిడ్‌లో ప్రవాస భారతీయులతో జరిగిన సమావేశంలో ఎంపీ కనిమొళికి ఆసక్తికర ప్రశ్న ఎదురైంది. భారతదేశ జాతీయ భాష ఏంటి..? అని ఎంపీ కనిమొళిని ప్రశ్నించారు. దీనికి ఆమె స్పందిస్తూ భారతదేశ జాతీయ భాష 'భిన్నత్వంలో ఏకత్వం' అంటూ సమాధానమిచ్చారు. 'భారతదేశ జాతీయ భాష భిన్నత్వం, ఏకత్వం. ఇదే మా ప్రతినిధి బృందం ప్రపంచానికి ఇచ్చే సందేశం. నేడు ఇదే అత్యంత ముఖ్యమైన విషయం' అంటూ మాడ్రిడ్‌లోని భారతీయ సభ్యుడి ప్రశ్నకు సమాధానంగా



చెప్పుకొచ్చారు. జాతీయ విద్యా విధానం విషయంలో తమిళనాడులోని డీఎంకే ప్రభుత్వానికి, కేంద్ర ప్రభుత్వానికి మధ్య ఇటీవల భాషా పరమైన విభేదాలు తలెత్తిన విషయం తెలిసిందే. ఈ వివాదం వేళ కనిమొళి సమాధానం ఆసక్తికరంగా మారింది. మరోవైపు మాడ్రిడ్‌లో మీడియాతో కనిమొళి మాట్లాడుతూ.. భారత్‌లో జరుగుతున్న ఉగ్రదాడులకు, మిగితా దేశాల్లో జరుగుతున్న దాడులకు తేడా ఉన్నట్లు ఆమె చెప్పారు. భారత్‌లో జరుగుతున్న ఉగ్రదాడులను ఓ దేశం స్పాన్సర్ చేస్తున్నట్లు ఆమె వెల్లడించారు. ఆ తేడాను ప్రపంచ దేశాలకు వివరిస్తున్నామని ఆమె తెలిపారు. కేంద్ర ప్రభుత్వం, ప్రధాని మోదీ చెప్పినట్లుగా ఉగ్రవాద స్పాన్సర్ దేశాల గురించి వివరిస్తున్నట్లు చెప్పారు. పరిస్థితిని అర్థం చేసుకున్న దేశాలు.. ఇండియాకు మద్దతు ఇస్తున్నాయని, ఎందుకంటే ఉగ్రవాదం హద్దులు దాటుతోందని ఆయా ఆదేశాలు అంగీకరిస్తున్నట్లు ఎంపీ కనిమొళి చెప్పారు.

# వివిధ డిగ్రీ కోర్సుల పరీక్షా ఫలితాల రివాల్యుయేషన్ కు దరఖాస్తుల ఆహ్వానం

**ఉస్మానియా యూనివర్సిటీ** పరిధిలోని వివిధ డిగ్రీ కోర్సుల పరీక్షా ఫలితాల రివాల్యుయేషన్ కు దరఖాస్తులను స్వీకరించనున్నట్లు అధికారులు తెలిపారు. బీఏ, బీకాం, బీఎస్సీ, బీఎస్సీ ఆనర్స్, బీబీఏ, బీఎస్ డబ్ల్యూ తదితర కోర్సుల నాలుగు, ఆరో సెమిస్టర్ రెగ్యులర్, అన్ని సెమిస్టర్ల బ్యాక్‌లాగ్ పరీక్షా ఫలితాలను ఇప్పటికే విడుదల చేశామని, ఫలితాలను తమ వెబ్‌సైట్లో అందుబాటులో ఉంచినట్లు చెప్పారు .మెమోలను సంబంధిత కళాశాల నుంచి మూడు వారాల తర్వాత పొందవచ్చని పేర్కొన్నారు. ఈ ఫలితాల రివాల్యుయేషన్‌కు ఒక్కో పేపర్ కు రూ.500 చొప్పున చెల్లించి ఈ నెల 9వ తేదీలోగా, రూ.200 అపరాధ రుసుముతో



11వ తేదీ వరకు టీఏస్ ఆన్‌లైన్ కేంద్రాల ద్వారా దరఖాస్తు చేసుకోవాలన్నారు. జవాబు పత్రాల నకలు కావాల్సినవారు ఒక్కో పేపర్ కు రూ. 1000 చొప్పున చెల్లించి ఈ నెల 11వ తేదీ వరకు తమ కార్యాలయంలో చెల్లించాలని పేర్కొన్నారు. ఇతర వివరాలకు ఓయూ వెబ్‌సైట్ లోచూసుకోవాలనిసూచించారు.

# కుమార్తెపై అత్యాచారయత్నం.. భార్య దారుణ హత్య..
# నిందితుడికి బెయిల్ నిరాకరించిన కోర్టు..!

**ఢిల్లీ** అతడు కామంతో కళ్లు మూసుకుపోయి మృగంలా ప్రవర్తించాడు. నిండా తొమ్మిదేళ్లు కూడా లేని కన్నబిడ్డనే చెరబట్టేందుకు ప్రయత్నించాడు. బిడ్డపట్ల భర్త ప్రవర్తనను చూసి హతాశురాలైన అతడి భార్య ఎదురుతిరిగింది. భర్తను నిలువరించింది. దాంతో ఆగ్రహం పట్టలేకపోయిన భర్త ఆమెను గొంతు నులిమి చంపేశాడు. దాదాపు ఏడాదిన్నర క్రితం జరిగిన ఈ ఘటనలో అరెస్టయిన నిందితుడు బెయిల్ కోసం పిటిషన్ వేయగా కోర్టు తిరస్కరించింది.వివరాల్లోకి వెళ్తే.. ఢిల్లీ కి చెందిన ఓ వ్యక్తి 2023 నవంబర్ 7, 8 తేదీల మధ్య రాత్రి మైనర్ అయిన తన 9 ఏళ్ల కుమార్తెపై అత్యాచారానికి ప్రయత్నించాడు. అది గమనించిన అతడి భార్య అడ్డుపడింది. గట్టిగా కేకలు వేసి




భర్తను నిలువరించింది. ఇది మనసులో పెట్టుకున్న నిందితుడు మరుసటి రోజు భార్యతో గొడవపడ్డాడు. ఆమెను గొంతు నులిమి చంపేశాడు.అప్పట్లో కుమార్తె ఫిర్యాదు మేరకు పోలీసులు నిందితుడిని అరెస్ట్ చేశారు. కోర్టులో హాజరుపర్చగా జ్యుడీషియల్ రిమాండ్ విధించింది. ప్రస్తుతం అతడు రిమాండ్ ఖైదీగా ఉన్నాడు. ఈ క్రమంలో బెయిల్ కోసం ఢిల్లీ కోర్టులో పిటిషన్ వేశాడు. అతడి పిటిషన్‌పై మంగళవారం విచారణ జరిపిన న్యాయస్థానం బెయిల్ ఇచ్చేందుకు నిరాకరించింది.

# భూ సమస్యల పరిష్కారానికి రెవెన్యూ సదస్సులు : అదనపు కలెక్టర్ శ్రీనివాస్

**నల్లగొండ రూరల్, జూన్ 03 :** భూ సమస్యల పరిష్కారానికి రాష్ట్ర ప్రభుత్వం జిల్లా వ్యాప్తంగా రెవెన్యూ సదస్సులు నిర్వహిస్తుందని, ఈ సదస్సుల్లో రైతులు తమ భూ సమస్యలను పరిష్కరించుకోవాలని నల్లగొండ జిల్లా అదనపు కలెక్టర్ శ్రీనివాస్ సూచించారు. రెవెన్యూ సదస్సులో భాగంగా నల్లగొండ మండలంలోని ముషంపల్లి గ్రామంలో నిర్వహించిన రెవెన్యూ సదస్సుకు ఆయన హాజరై మాట్లాడారు. మండలంలోని అప్పాజీపేట గ్రామంలో నిర్వహించిన రెవెన్యూ సదస్సులో నల్లగొండ ఆర్డీఓ అశోక్ రెడ్డి పాల్గొని మాట్లాడారు. భూ



సమస్యల కోసం వచ్చిన దరఖాస్తులను పరిశీలించి త్వరలో పరిష్కరిస్తామని అధికారులు రైతులకు హామీ ఇచ్చారు. ఆయా కార్యక్రమాల్లో తాసిల్దార్ హరిబాబు, ఆర్ఐ గౌస్ అలీ, ఏఆర్ఐ,వీఆర్ఏలు,ఇతరసిబ్బందిపాల్గొన్నారు.

# ఎంజీయూ నేటి డిగ్రీ పరీక్షల్లో 14 మంది విద్యార్థులు డీబార్

**నల్లగొండ విద్యా విభాగం (రామగిరి), జూన్ 03 :** మహాత్మాగాంధీ యూనివర్సిటీ పరిధిలో ఉమ్మడి నల్లగొండ జిల్లా వ్యాప్తంగా జరుగుతున్న డిగ్రీ పరీక్షల్లో భాగంగా మంగళవారం జరిగిన నాల్గొవ, ఐదవ సెమిస్టర్ పరీక్షల్లో 14 మంది విద్యార్థులు మాల్ ప్రాక్టీస్‌కు పాల్పడుతూ డీబార్ అయినట్లు ఎంజీయూ పరీక్షల నియంత్రణ అధికారి డాక్టర్ జి.ఉపేందర్ రెడ్డి తెలిపారు. నేడు ఉదయం జరిగిన నాలుగో సెమిస్టర్ పరీక్షలకు 2,004 మంది హాజరు కావాల్సి ఉండగా 1,791 మంది హాజరయ్యారు. 206 మంది గైర్హాజరయ్యారు. ఈ పరీక్షల్లో ఏడుగురు డీబార్ కాగా ఆలేరు ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో ముగ్గురు, సూర్యాపేట ఆర్కే ఎల్కే డిగ్రీ కళాశాలలో ఒకరు, స్పందన డిగ్రీ కళాశాలలో ఒకరు, ఎస్‌వీ డిగ్రీ కళాశాలలో ఒకరు, మోత్కూర్ లోని శ్రీ సంతోష్ డిగ్రీ కళాశాలలో ఓ విద్యార్థి డీబార్ అయ్యారు.అదేవిధంగా




మధ్యాహ్నం జరిగిన ఐదవ సెమిస్టర్ పరీక్షలకు 1,833 మంది హాజరు కావాల్సి ఉండగా 1,555 మంది హాజరయ్యారు. 271 మంది గైర్హాజరు కాగా ఏడుగురు డీబార్ అయ్యారు. ఈ పరీక్షలో రామన్నపేట ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో ఒకరు, నల్లగొండలోని నీలగిరి డిగ్రీ కళాశాలలో ఒకరు, సిద్ధార్థ డిగ్రీ కళాశాలలో ఒకరు, డీవీఎం కాలేజీ ఆఫ్ ఎడ్యుకేషన్‌లో ఒకరు, భువనగిరి స్టాండ్ ఫర్ ఉమెన్ డిగ్రీ కళాశాలలో ఇద్దరు, మిర్యాలగూడ విజేత డిగ్రీ కళాశాల ఒకరు డీబార్ అయ్యారు.

# రేవంత్‌రెడ్డి బతికేటోడిని బతకనిస్తలే.. ఫ్రీ బస్సుతో ఉపాధి పోయిందని ఆటో డ్రైవర్ ఆత్మహత్యయత్నం

**శివ్వంపేట, మే 3 :** అప్పులు పెరిగి మనోవేదనకు గురై ఆటో డ్రైవర్ సెల్ఫీ తీసుకుంటూ పురుగుల మందు తాగిన ఘటన శివ్వంపేట మండలం కొత్తపేట గ్రామంలో చోటుచేసుకుంది. వివరాలలోకి వెళ్తే కొత్తపేట గ్రామానికి చెందిన కంచాన్‌పల్లి శేఖర్‌కు కుటుంబ అవసరాల కోసం చేసిన అప్పులు దాదాపు రూ.20 లక్షల వరకు ఉన్నాయి. దీంతో అప్పులు ఎక్కువయ్యాయని హైదరాబాద్‌కు గత మూడు సంవత్సరాల కిందట వలస వెళ్లి ఆటో నడుపుతూ కుటుంబాన్ని పోషించుకుంటున్నాడు.కొత్తపేట గ్రామం మీదుగా ట్రిబుల్ ఆర్ రోడ్డు పోతుండటంతో ఆ రోడ్డులో 25గుంటల వరకు శేఖర్‌కు చెందిన భూమి పోతుంది. నష్టపరిహారం ఇస్తే తన అప్పులు తీర్చుకుందామనుకున్న శేఖర్ నష్టపరిహారం రాకపోవడంతో అప్పుల బాధ ఎక్కువైంది. తనకున్న మూడెకరాల సీలింగ్ భూమిని ఇతరులు కబ్జా చేశారు. మరోవైపు ఫ్రీ బస్సు వచ్చినప్పటి నుంచి ఆటోకిరాయిలు లేక కుటుంబాన్ని సైతం పోషించలేని పరిస్థితి దాపురించిందని తీవ్ర మనోవేదనకు గురయ్యాడు. కొత్తపేటకు వచ్చిన శేఖర్ సెల్ఫీ వీడియో తీసి తన బాధలు వెల్లగక్కాడు.కేసీఆర్ సార్ ఉన్నప్పుడే చాలా బాగుండే%% రేవంత్‌రెడ్డి సార్ మంచిగ జేయట్లేదు., రేవంత్‌రెడ్డి ఫ్రీ బస్సు పెట్టడం వల్ల ఉన్న ఉపాధి కోల్పోయిన. నాలాంటి ఆటో డ్రైవర్లు ఎంతో మంది ఉపాదికోల్పోయారని ఆవేదన వ్యక్తం చేశాడు. కేసీఆర్ సార్ మంచిగ చేసిండు.



రేవంత్‌రెడ్డి బతికేటోడిని బతకనిస్తలే అని ఆవేదన చెందాడు. మాలాంటోళ్లను ఆదుకోవడం కేసీఆర్ సార్‌తోనే ఐతది. రేవంత్‌రెడ్డి సార్‌తో కాదు అని పురుగుల మందు తాగి కుటుంబీకులకు వీడియో పంపాడు. దీంతో ఘటనా స్థలానికి చేరుకున్న కుటుంబీకులు వెంటనే నర్సాపూర్ ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు. అక్కడి నుంచి మెరుగైన వైద్యం కోసం సంగారెడ్డి ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు.ఉపాదికోల్పోయి పురుగుల మందు తాగి ఆత్మహత్యకు పాల్పడిన శేఖర్‌ను మంగళవారం ఎమ్మెల్యే సునీతాలక్ష్మారెడ్డి సంగారెడ్డి ప్రభుత్వాసుపత్రికి చేరుకొని పరామర్శించారు. మంచి మెరుగైన వైద్యం అందించాలని ఆసుపత్రి డాక్టర్లకు సూచించారు. కుటుంబ సభ్యులతో మాట్లాడి వారికి ధైర్యం చెప్పారు. అదేవిధంగా శేఖర్‌కు సంబంధించిన భూ సమస్యను పరిష్కరించాలని ఆర్‌డీఓ, తహశీల్దార్లను ఆదేశించారు. ట్రిపుల్‌ఆర్ నష్టపరిహారం త్వరగా అందించాలని అధికారులతో మాట్లాడారు.

# గుండెజబ్బుల ప్రమాదం పెంచుతున్న కరోనా..!
## చిన్నపాటి లక్షణాలు కూడా డేంజరేనంటున్న స్టడీస్..!

కరోనా మహమ్మారి 2019 సంవత్సరంలో చైనాలో వెలుగులోకి వచ్చింది. తక్కువ సమయంలోనే ప్రపంచవ్యాప్తంగా విస్తరించింది. కొంతకాలంగా సైలెంట్ అయిన వైరస్.. ఇటీవల మళ్లీ విరుచుకుపడుతున్నది. మహమ్మారి వెలుగులోకి వచ్చినప్పటి నుంచి పలు అధ్యయనాలు కరోనా వైరస్ శ్వాసకోశ వ్యాధులకు కారణమైనప్పటికీ.. శరీరంలోని అనేక భాగాలపై దుష్ప్రభావం కలిగిస్తుందని తెలిపాయి. కరోనావైరస్ శరీరాన్ని ఎలా ప్రభావితం చేస్తుందో అర్థం చేసుకోవడానికి ప్రపంచవ్యాప్తంగా శాస్త్రవేత్తలు అనేక పరిశోధనలు నిర్వహించారు. ఇటీవలి ఓ అధ్యయనంలో కొవిడ్‌తో గుండె సంబంధిత సమస్యలతో మరణాలు వేగంగా పెరిగినట్లు శాస్త్రవేత్తలు గుర్తించారు. కొవిడ్ తర్వాత ప్రపంచవ్యాప్తంగా గుండెపోటు, కార్డియాకరెస్ట్ కేసులు పెరిగాయని పలు నివేదికలు పేర్కొన్నాయి.వైరస్ వెలుగులోకి వచ్చాక గుండె సంబంధిత మరణాలు పెరిగినట్లు శాస్త్రవేత్తలు పేర్కొన్నారు. మసాచుసెట్స్‌లో మరణించిన దాదాపు 1.28లక్షల మంది మరణ ధ్రువీకరణపత్రాల డేటాను పరిశోధకుల బృందం విశ్లేషించి హెచ్చరికలు జారీ చేశారు. మహమ్మారి నుంచి 2020 నుంచి 2023 మధ్య గుండె సంబంధిత మరణాల రేటు గణనీయంగా ఎక్కువగా ఉందని శాస్త్రవేత్తలు గుర్తించారు. మసాచుసెట్స్ జనరల్ హాస్పిటల్‌లోని కార్డియాలజీ విభాగంలో ప్రొఫెసర్, రీసెర్చ్ డైరెక్టర్ జాసన్ హెచ్ వాస్ఫీ మాట్లాడుతూ కరోనా ఇన్ఫెక్షన్ గుండె ఆరోగ్యాన్ని ప్రభావితం చేసిందని గత అధ్యయనాలు స్పష్టం చేశాయన్నారు. వైరస్ ప్రారంభం నుంచి గుండెపోటు, కార్డియాకరెస్ట్‌తో ఎక్కువ మంది ప్రాణాలు కోల్పోతున్నట్లు గుర్తించామన్నారు. మయోకార్డియల్ ఇన్ఫార్క్షన్‌తో ఆసుపత్రిలో చేరే వారి సంఖ్య 20–34శాతం తగ్గిందని ఆసుపత్రి డేటా చూపిస్తుందని, అయితే గుండెపోటు మరణాలు పెరిగాయని.. మహమ్మారి సమయంలో ఇతర




ఆరోగ్య సేవల్లో లోపాన్ని హైలెట్ చేస్తుందని అధ్యయనాలు పేర్కొన్నాయి.అమెరికన్ హార్ట్ అసోసియేషన్ ఓ నివేదిక కోవిడ్–19 బాధిత వ్యక్తులు భవిష్యత్‌లో మూడేళ్ల తర్వాత ఎలాంటి లక్షణాలు కనిపించకపోయినా గుండెపోటు, స్ట్రోక్, అకాల మరణాలు సంభవించే ప్రమాదం రెండు రెట్లు ఎక్కువగా ఉంటుందని తెలిపింది. లాస్ ఏంజిల్స్‌లోని సదరన్ కాలిఫోర్నియా విశ్వవిద్యాలయంలో పబ్లిక్ హెల్త్ సైన్సెస్ ప్రొఫెసర్ డాక్టర్ హూమన్ అల్లే మాట్లాడుతూ.. పాజిటివ్ పరీక్షించినప్పటికీ తీవ్రమైన లక్షణాలు కనిపించని వారికి కూడా హృదయ సంబంధ సమస్యల ప్రమాదం రెండు రెట్లు ఎక్కువగా ఉందని పరిశోధనలో తేలింది. కరోనావైరస్ కొంతమంది వ్యక్తులకు దీర్ఘకాలిక నష్టాన్ని కలిగిస్తున్నట్లు కనిపిస్తోందని పరిశోధకులు పేర్కొన్నారు.కరోనా ఇన్ఫెక్షన్ మన శరీరాన్ని ఎలా ప్రభావితం చేస్తుందనే విషయంపై అర్థం చేసుకునేందుకు ప్రయత్నిస్తున్న శాస్త్రవేత్తల బృందం ఇటీవల అధ్యయనంలో ఓ షాకింగ్ విషయాన్ని వెల్లడించింది. గర్భదారణకు ముందు, గర్భదారణ సమయంలో కొవిడ్ ఇన్ఫెక్షన్ సంభవిస్తే.. గర్భం దాల్చిన 20వ వారానికి ముందు గర్భస్రావం అయ్యే ప్రమాదం రెండు నుంచి మూడు రెట్లు ఎక్కువగా ఉంటుందని అధ్యయనంలో తేలింది. గర్భధారణ సమయంలో కరోనా ఇన్ఫెక్షన్ గర్భస్రావం అయ్యే ప్రమాదాన్ని పెంచుతుందని అధ్యయనాలు చెబుతున్నాయని అమెరికాలోని హ్యూస్టన్‌కు చెందిన ఎపిడెమియాలజిస్ట్ డాక్టర్ మైకేలా సాండోవల్ చెప్పారు. ఈ క్రమంలో మహిళలు ప్రత్యేక జాగ్రత్తలు తీసుకోవాలని సూచిస్తున్నారు.

# నకిలీ డిగ్రీ పట్టాతో అమెరికాకు.. వెనక్కి
## పంపించేయడంతో ఫేక్ సర్టిఫికెట్ల ముఠా గుట్టు రట్టు




**శంషాబాద్ రూరల్, జూన్ 3 :** లక్షలు తీసుకుని నకిలీ డిగ్రీ సర్టిఫికెట్లు అమ్ముతున్న ముఠా గుట్టు రట్టయ్యింది. ఫేక్ సర్టిఫికెట్‌తో ఉన్నత చదువుల కోసం అమెరికా వెళ్లిన ఓ వ్యక్తి.. దొరికిపోయి ఇండియాకు తిరిగి రావడంతో ఈ ముఠా పట్టుబడింది. హైదరాబాద్‌లో దొరికిన ముఠాకు సంబంధించిన వివరాలను శంషాబాద్ ఏసీపీ శ్రీకాంత్‌గౌడ్ మీడియాకు వివరించారు.నల్గొండ జిల్లాకు చెందిన గోపాల్ రెడ్డి డిగ్రీ సర్టిఫికెట్ కావాలని 2021 ఆగస్టులో హస్తినాపురానికి చెందిన అశోక్ అనే వ్యక్తిని ఆశ్రయించారు. అశోక్ రూ.80 వేలు తీసుకుని తమిళనాడులోని మధురై కామరాజ యూనివర్సిటీలో 2015–18 మధ్యలో బీఎస్సీ కంప్యూటర్ సైన్స్ పూర్తి చేసినట్లు నకిలీ సర్టిఫికెట్ అందించాడు. ఇందుకోసం కేరళ రాష్ట్రానికి చెందిన ఓ వ్యక్తి సహకారంతో అశోక్ ఈ సర్టిఫికెట్ తీసుకొచ్చాడు. కాగా, నకిలీ సర్టిఫికెట్‌తో అమెరికాలోని వెబ్‌స్టార్ యూనివర్సిటీలో గోపాల్ రెడ్డి అడ్మిషన్ తీసుకున్నాడు. ఈ క్రమంలో 2023 సెప్టెంబర్‌లో గోపాల్‌రెడ్డి అమెరికా వెళ్లాడు. 15 నెలల విద్యాభ్యాసం తర్వాత గోపాల్ రెడ్డి సెలవులపై ఇండియాకు వచ్చాడు. కొద్దిరోజుల తర్వాత తిరిగి అమెరికాకు వెళ్లగా.. అక్కడ ఎయిర్‌పోర్టు నుంచే అధికారులు తిరిగి పంపించేశారు. దీంతో శంషాబాద్ విమానశ్రయానికి చేరుకున్న గోపాల్‌రెడ్డిపై అనుమానం వచ్చిన ఆర్‌జీఐఏ ఇమ్మిగ్రేషన్ అధికారులు అతని సర్టిఫికెట్లు పరిశీలించగా నకిలీవని తేలింది. దీంతో గోపాల్ రెడ్డిని శంషాబాద్ ఆర్‌జీఐఏ అవుట్‌పోస్టు పోలీసులకు అప్పగించారు. ఈ మేరకు పోలీసులు కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేపట్టారు.

# లండన్‌లో మాజీ మంత్రి హరీశ్‌రావు బర్త్ డే వేడుకలు

ఎన్నారై బీఆర్ఎస్ యూకే ఆధ్వర్యంలో లండన్‌లోని టవర్ బ్రిడ్జి దగ్గర మాజీ మంత్రి, సిద్దిపేట ఎమ్మెల్యే హరీశ్‌రావు జన్మదిన వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఎన్నారై బీఆర్ఎస్ యూకే మెంబర్‌షిప్ కో ఆర్డినేటర్ అంజన్ రావు అధ్యక్షతన జరిగిన ఈ వేడుకల్లో ముందుగా కేక్ కట్ చేసి హరీశ్‌రావు శుభాకాంక్షలు తెలిపారు.ఈ సందర్భంగా ఎన్నారై బీఆర్ఎస్ యూకే అధ్యక్షుడు నవీన్ రెడ్డి మాట్లాడుతూ.. హరీశ్‌రావు ప్రజాసేవలో పరిపూర్ణుడని, ప్రజల మనసు గెలిచిన నాయకుడని కొనియాడారు. తరుణ్ లూనావత్ మాట్లాడుతూ.. హరీశ్‌రావు ప్రజల గుండెల్లో చిరస్థాయిగా నిలిచిన నేత అని, వారు ఆరోగ్యంగా శతవసంతాలు జీవించాలని ఆకాంక్షించారు.ఈ కార్యక్రమంలో ఎన్నారై బీఆర్ఎస్ యూకే అధ్యక్షుడు నవీన్ రెడ్డి, మెంబర్‌షిప్ కో ఆర్డినేటర్ అంజన్ రావు, ఈవెంట్స్ ఇంచార్జ్ తరుణ్ నాయక్, దిలీప్, అనిల్ యాదవ్, సాయి చరణ్ రావు, రమేష్, శ్రీకాంత్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.



న్యూస్-9 సామాజిక అవసరం....సామాన్యుడి ఆయుధం తెలుగు దినపత్రిక
www.news9-india.com
news9.india News9India_ news9telugudaily

# జంమ్మి బి లో భూ సమస్యల పరిష్కారానికి రెవెన్యూ సదస్సు

**భూ భారతి చట్టం 2025,భూ సమస్యల పరిష్కారం కోరకై గ్రామ గ్రామన రెవెన్యూ సదస్సులు. ఎమ్మార్వో సి భాస్కర్**





**సంగారెడ్డి,కంగ్టి,జున్ 03** సంగారెడ్డి జిల్లా కంగ్టి మండల పరిధిలోని జంమ్మి బి గ్రామంలో మంగళవారం తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా నిర్వహిస్తున్న భూ భారతి చట్టం 2025 ప్రకారం రైతు సోదరులు తరచుగా భూ సమస్యల కొరకు తిరిగి వేసారకూడదన్న సదుద్దేశంతో,గ్రామ గ్రామాన రెవెన్యూ సదస్సులు నిర్వహించడం జరుగుతుందని అన్నారు.భూ భారతి చట్టం 2025 ద్వారా రైతుల యొక్క సమస్యను తెలుసుకొని సత్వర పరిష్కారం చేసే దిశగా గ్రామ రెవిన్యూ సదస్సులను నిర్వహించి పరిష్కరిస్తున్నామని ఎమ్మార్వో సి భాస్కర్, అన్నారు.భూ అవకతవకల విషయంలో భూ యజమానులు మీ సమస్యల సర్వ ఆధారాలతో వచ్చినట్లయితే సమస్య పరిష్కరించడానికి ఇబ్బంది కాకుండా ఉంటుందని అన్నారు. గతంలో మాన్యువల్ గా రాసే రికార్డును కంప్యూటరికరణ చేసేటప్పుడు చిన్నచిన్న ఒడిదొడుకులు జరిగి ఉంటే భూ భారతి రెవెన్యూ సదస్సుల ద్వారా రికార్డులను సరి చేయడం జరుగుతుందని అన్నారు.ఈ కార్యక్రమంలో ఆర్ఐ మలేష్వారెడ్డి, జూనియర్ అసిస్టెంట్ గుండు మోహన్, వినోద్,గోపాల్,మలేష్, ప్రవీణ్,శ్రీనివాస్,గ్రామ కార్యదర్శి సంతోషిని, ఏఎన్ఎం సురేఖ, రైతులు దత్తు రావు, అంజయ్య చారి,దత్తు రెడ్డి,ప్రతాప్ రెడ్డి,దారం సంగమేష్,తదితరులు పాల్గొన్నారు.

# నాణ్యమైన విత్తనాలను వేసుకోవాలని రైతులకు వ్యవసాయ అధికారి భాస్కర్ విజ్ఞప్తి



**ఓదెల: జూన్ 3** పెద్దపెల్లి జిల్లా ఓదెల మండల కేంద్రం లో నీ రైతు వేదిక లో ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన ప్రతి గ్రామానికి నాణ్యమైన విత్తనం అనే కార్యక్రమం వ్యవసాయ శాఖ, వ్యవసాయ విశ్వవిద్యాలయం తెలంగాణ ద్వారా నిర్వహించారు. కార్యక్రమం లో వ్యవసాయ విశ్వవిద్యాలయం నుండి వ్యవసాయ శాస్త్ర వేత్త విజయ భాస్కర్, మండల వ్యవసాయ అధికారి భాస్కర్ పాల్గొని రైతులకు వరిలో కె ఎన్ ఎం 7715, కె ఎన్ ఎం 12510, కె ఎన్ ఎం 118, కే ఎన్ ఎం 1638 అనే రకాలు, పెసర లో ఎం జి జి 295 అనే రకాన్ని రైతులకు ప్రతి రెవెన్యూ గ్రామానికి మూడు విత్తన కిట్ల చొప్పున రైతులకు అందచేశారు. సందర్భంగా అధికారులు మాట్లాడుతూ, రైతు సోదరులు ప్రభుత్వం చేపట్టిన నాణ్యమైన విత్తనాల సరఫరా ను సద్వినియోగం చేసుకోవాలన్నారు. రైతు స్థాయి లో అధికారులు శాస్త్రవేత్తలు సలహాలు సూచనల తో రైతులు నాణ్యమైన విత్తన ఉత్పత్తి చేసుకోవచ్చు అని ప్రభుత్వం కార్యక్రమం చేపట్టింది. రైతులు అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలి అని అన్నారు. మండలం లో 11 రెవెన్యూ గ్రామాలకు గాను 22 వరి 11 పెసర విత్తన మినీ కిట్ పంపిణీ చేసినట్లు అధికారులు తెలిపారు. కార్యక్రమం లో వ్యవసాయ శాస్త్రవేత్త విజయ భాస్కర్, మండల వ్యవసాయ అధికారి భాస్కర్, వ్యవసాయ విస్తరణ అధికారులు రైతులు పాల్గొన్నారు.

# శంకరం తండాలో ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణానికి భూమి పూజ

**- ముఖ్య అతిథులుగా పాల్గొన్న చెన్నారావుపేట ఎంపీడీవో శ్రీవాణి.**
**- పేదింటి కళ సాకరమైంది - కాంగ్రెస్ మండల అధ్యక్షుడు భూక్య గోపాల్ నాయక్.**



**చెన్నారావుపేట: 3 జూన్** వరంగల్ జిల్లా, చెన్నారావుపేట మండలం, శంకరం తండా గ్రామంలో మంగళవారం ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణానికి భూమి పూజ కార్యక్రమాన్ని నిర్వహించారు.ఈ కార్యక్రమంలో ముఖ్య అతిథులుగా చెన్నారావుపేట ఎంపీడీవో శ్రీవాణి, కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు భూక్య గోపాల్ నాయక్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు భూక్య గోపాల్ నాయక్ మాట్లాడుతూ: రాష్ట్ర ప్రభుత్వం ఎన్నికల్లో ఇచ్చిన హామీ మేరకు పేదలకు ఇందిరమ్మ ఇళ్లు ఇచ్చి పేద వాడి కళ నెరవేర్చాలనే సంకల్పంతో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి అహర్నిశలు కృషి చేస్తున్నారని, అర్హులైన ప్రతి పేద వాడికి ఇల్లు తప్పకుండా 4 విడతల్లో కాంగ్రెస్ ప్రభుత్వం ఇళ్ల నిర్మాణం చేపడుతుందని అన్నారు.ఎమ్మెల్యే దొంతి మాధవరెడ్డి ఆదేశాల మేరకు మండలంలో ఇళ్ళ నిర్మాణానికి ముగ్గు పోసి భూమి పూజ కార్యక్రమాన్ని చేపట్టామని ఆయన అన్నారు.ఈ కార్యక్రమంలో ఎంపీడీవో శ్రీవాణి, హౌసింగ్ ఏఈ భవ్య, మండల కాంగ్రెస్ వర్కింగ్ ప్రెసిడెంట్ సిద్దేన రమేష్, కిసాన్ సెల్ జిల్లా ఉపాధ్యక్షుడు సాధు మధు, సుధన్ రెడ్డి, మాజీ సర్పంచ్ భద్రు నాయక్, గ్రామ కాంగ్రెస్ అద్యక్షుడు హనుమ నాయక్, భూక్య సూర్య నాయక్, దరవత్ బుద్ధు, ప్రశాంత్, రమేష్, మురహరి, శంకర్, దామోదర్ తదితరులు పాల్గొన్నారు.

# 10వ తరగతి ప్రతిభా పురస్కారం అందుకున్న బైరవోని అఖిల్

**అభినందించిన మంత్రి పొన్నం ప్రభాకర్**



**గుర్రంపోడు: జూన్ 4 :** గుర్రం పోడు మండలం కొప్పోల్ గ్రామానికి చెందిన బైరవోని యాద య్య శివ కుమారి దంపతుల కుమారుడు అఖిల్ 10వ తరగతి ప్రతిభా పురస్కారం అందుకున్నాడు.మంగళవారం హైదరాబాద్ లో 2024-25 సంబంధించి ప్రభుత్వ సాంఘిక సంక్షేమ పాఠశాలల్లో చదివి ఉత్తమ ప్రతిభ కనబరిచిన విద్యార్థులకు ప్రభుత్వం ప్రతిభ పురస్కారాలు అందజేసింది. ఉమ్మడి నల్గొండ జిల్లా నుండి 7గురు విద్యార్థులు ఈ పురస్కారాన్ని అందుకు న్నారు. బైరవోని అఖిల్ మిర్యాల గూడ అవంతి పురం బీసీ సాంఘిక సంక్షేమ గురుకుల పాఠశాలలో చదివి 600మార్కులకు గాను 577మార్కులు సాధించాడు. అఖిల్ ప్రతిభా పురస్కారంతో పాటు రూ.10,000 నగదును గురుకులాల రాష్ట్ర కార్యదర్శి సైదులు చేత అందుకున్నాడు. ప్రతిభా పురస్కారాలు అందుకున్న విద్యార్థులను మంత్రి పొన్నం ప్రభాకర్ అభినందించారు.ఈ సందర్భంగా మంత్రి పొన్నం ప్రభాకర్ మాట్లాడుతూ రాష్ట్ర వ్యాప్తంగా ఉన్న అన్ని గురుకుల పాఠశాలల్లో ప్రభుత్వం మెరుగైన వసతులు కల్పిస్తుందని ఆయన అన్నారు.

# రహదారి పనులను అడ్డుకున్న ఫారెస్ట్ అధికారులు ధర్నా చేపట్టిన రణవెల్లి గ్రామస్తులు...



**చింతల మానేపల్లి:జూన్ 03** కొమురంభీం ఆసిఫాబాద్ జిల్లా సిర్పూర్ నియోజక వర్గంలోని చింతల మానేపల్లి మండలం రణవల్లి గ్రామం నుండి టేకంగూడ వరకు రోడ్డు పనులు నిర్వహిస్తున్నారు. అట్టి రహదారి పనులని ఫారెస్ట్ అధికారులు వచ్చి ఇది ఫారెస్ట్ భూమి అంటూ, రోడ్డు వేయరాదని, చరవాణి ద్వారా సంప్రదించి మీరు రోడ్డు వేయొద్దని, పనులను వెంటనే ఆపి వేయాలని, కాంట్రాక్టర్లను కోరడం జరిగింది. అందులో కాంట్రాక్టర్లు రణవెల్లి గ్రామంలోకి గ్రామ పెద్ద మనుషులకు చెప్పడం జరిగింది. అనంతరం రణవెల్లి గ్రామస్థులు రహదారిపై ధర్నా నిర్వహించారు. గ్రామస్తులు మాట్లాడుతూ గ్రామంలో రోడ్డు సౌకర్యం కల్పించాలని, వర్షాకాలం వస్తే చాలా ఇబ్బందులు ఎదురుకోవల్సి వస్తుందని,ఆవేదన వ్యక్తం చేశారు.. రహదారి ఫారెస్ట్ ల్యాండ్ కాదని, ఇది కొత్తగా ఏం కాదంటూ, గత 30 సంవత్సరాల నుంచి రోడ్డు ఉందని, కొత్త రహదారి ఎంకాదని, ఫారెస్ట్ డిపార్ట్మెంట్ అధికారులకు, కలెక్టర్ కి విజ్ఞప్తి చేశారు. రణవెల్లి గ్రామ పెద్దలు తిప్పర్తి శంకరి మాట్లాడుతూ, మా గ్రామంలో రోడ్డు సౌకర్యం కల్పించాలని,ఉన్నత అదధికారులను, ప్రజా ప్రతినిధులను కోరగా తక్షణమే పై అధికారులు స్పందించి,గత ముప్పై సంవత్సరా లుగ ఉన్న రహదారి పనులను పూర్తి చేయాలని, లేకపోతే రణవెల్లి గ్రామస్థులమంత జిల్లా కలెక్టర్ కార్యాలయాన్ని ముట్టడిస్తామని,అభి వృద్ధి పనులను అడ్డుకోవద్దని అధికారులపై ఆగ్రహిం చారు. ఈ కార్యక్రమంలో తిప్పర్తి శంకర్, రణవెల్లి గ్రామస్థులతో పాటు తదితరులు పాల్గొన్నారు.

# గిరిజనులు సాగు చేస్తున్న భూములకు డి పట్టాలు ఇచ్చేవరకు పోరాడుతాం.....

**సీపీఎం జిల్లా కార్యదర్శి కొల్లి గంగు నాయుడు**




**కురుపాం నియోజకవర్గం: జూన్ 3**
: జియ్యమ్మవలస మండలం , అలమండ రెవిన్యూ లో సర్వేనంబర్ 177 గత 40 సంవత్సరాలు గా సాగుచేస్తున్న గిరిజనులకు, పేదలుకు డి పట్టాలు ఇవ్వాలని మండల తహశీల్దార్ కార్యాలయం వద్ద సీపీఎం పార్టీ ఆద్వర్యంలో ధర్నా కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా పార్టీ జిల్లా కార్యదర్శి కొల్లి గంగు నాయుడు మాట్లాడుతూ జియ్యమ్మవలస మండలం లో అలమండ, రెవెన్యూ లో సుమారు ,100 ఎకరాల భూమిని గత 40 సంవత్సరాలు గా సాగుచేస్తున్నారు అని అనేక సార్లు పట్టాలు కోసం దరఖాస్తులు చేసినప్పటికీ ఇంత వరకు పట్టాలు మంజూరు చేయలేదని అన్నారు. ఒక్క అలమండ పంచాయితీ కాకుండా టుంబలి, చంద్రశేఖర్ రాజుపురం, రావాడ, లక్ష్మీ పేట, బల్లేరు, కిడిగేసు గ్రామాల్లో ఆనేక మందికి కూడా పట్టాలు ఇవ్వాలని డిమాండ్ చేశారు. రెవిన్యూ అధికారులు కనీసం సర్వే చేసి సాగుచేస్తున్న భూమిని గుర్తించాలని కోరారు, అనంతరం తహసీల్దార్ కి మోమోరాండం ఇవ్వడం తో తహసీల్దార్ స్పందిస్తూ పరిశీలన చేసి అర్హులుకు పట్టాలు ఇప్పిస్తామని అన్నారని తెలియజేశారు. ఈ కార్యక్రమం లో పార్టీ మండల కార్యదర్శి కె. సీతారాం,వ్యవసాయ కార్మిక సంఘం మండల అధ్యక్షుడు భూటాల మోహన్ రావు,గిరిజనసంగం మండల కార్యదర్శి గోరపాడు సోమయ్య గిరిజనులు పాల్గోన్నారు.

# విద్యుత్ ఫీడర్ తొలగించి వైర్లు ఎత్త కెల్లారని దొంగలు



**జుక్కల్:జూన్ 03,**
కామారెడ్డి జిల్లా జుక్కల్ మండలం హంగర్గా, పడంపల్లి గ్రామ శివారులో గుర్తు తెలియని వ్యక్తులు విద్యుత్ ఫీడర్ తొలగించి వైర్లు ఎత్త కెల్లారని విద్యుత్ అది. కారులు తెలిపారు. ఎస్ ఎస్-33 16కేవి, పడంపల్లి ఏ ఎస్ 18 హంగర్గా ఫీడర్ 25కేవీఏ, ఎస్ ఎస్-07 25కేవీఏ పడంపల్లి, 11కేవి, హంగర్గా ఫీడర్ నుంచి దొంగలించారని విద్యుత్ లైన్‌మెన్ నాగప్ప వివరించారు. పోలీసులకు ఫిర్యాదు చేసినట్లు,విచారణ చేస్తున్నారని పేర్కొన్నారు

# అమ్మవార్లకు పట్టు వస్త్రాలు సమర్పించిన ఎమ్మెల్యే విజయచంద్ర దంపతులు



**పార్వతిపురం మన్యం జిల్లా**
పార్వతీపురంలో ఇప్పల పోలమ్మ, ఎర్ర కంచమ్మ పండుగలు మంగళవారం అంగరంగ వైభవంగా జరుగుతున్నాయి. తెల్లవారుజాము నుండే వేలాది మంది భక్తులు అమ్మవార్లను దర్శించుకుని మొక్కులు చెల్లించుకుంటున్నారు. పార్వతీపురం ఎమ్మెల్యే బోనెల విజయచంద్ర శ్రీమతి అనూష దంపతులు అమ్మవార్లను దర్శించుకుని ప్రత్యేక పూజాలు నిర్వహించారు. అనంతరం ఇప్పల పోలమ్మ, ఎర్ర కంచమ్మ అమ్మవార్లకు పట్టు వస్త్రాలు సమర్పించి మొక్కులు చెల్లించుకున్నారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే విజయ చంద్ర మాట్లాడుతూ మూడేళ్ల తర్వాత శ్రీ ఇప్పల పోలమ్మ, శ్రీ ఎర్రకంచెమ్మ పండుగలు అంగరంగ వైభవంగా జరుగుతుండడం ఆనందంగా ఉందని పేర్కొన్నారు. పండగలకు ఎలాంటి ఆటంకాలు లేకుండా ఏర్పాట్లు చేసినట్లు తెలిపారు. ఈ ఏడాది అమ్మవారి దర్శనానికి భారీ ఎత్తున భక్తులు రావడం ప్రజల్లో ఆధ్యాత్మికత పెరిగింది అనడానికి నిదర్శనమని పేర్కొన్నారు. పార్వతీపురం పరిసర ప్రాంతాల ప్రజలు సుఖ సంతోషాలతో వర్ధిల్లాలని సమృద్ధిగా వర్షాలు పడి పంటలు బాగా పండాలని అమ్మవార్లను ప్రార్థించినట్లు ఎమ్మెల్యే విజయ చంద్ర తెలియజేశారు.

# గుడుంబా తయారు చేసిన అమ్మిన కఠిన చర్యలు పోత్కాపల్లి ఎస్సై దీకొండ రమేష్



**ఓదెల: జూన్ 3**
పెద్దపెల్లి జిల్లా ఓదెల మండల లోని కొలనూరు గ్రామం లో గుడుంబా స్థావరంపై రైడ్ చేసి 500 లీటర్ల బెల్లం పానకం ధ్వంసం, 5 లీటర్ల గుడుంబా ను పట్టుకొని దానిని తయారుచేసిన బోదాసు పద్మ భర్త పేరు సదయ్య వయసు 40 సంవత్సరాలు కులం వడ్డెర కొలనూరు గ్రామం అనే ఆమెపై కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నామని పొత్కపల్లి ఎస్ఐ దీకొండ రమేష్ తెలిపారు. సందర్భంగా పోత్కపల్లి ఎస్సై దీకొండ రమేష్ మాట్లాడుతూ, గ్రామాలలో పేకాట, కోడి పందాలు ఆన్లైన్ బెట్టింగులు, క్రికెట్ బెట్టింగ్,బహిరంగ ప్రదేశంలో జూదం,మరే ఇతర చట్టవ్యతిరేకమైన కార్యక్రమాలు ఎవరైనా నిర్వహిస్తున్నట్లు తెలిస్తే లేదా ఎవరైనా చట్ట వ్యతిరేక కార్యక్రమాలకు పాల్పడుతున్నటు సమాచారం ఉంటే వెంటనే పోత్కపల్లి ఎస్ఐ నెంబర్ 8712656514, కు సమాచారం అందించాలని సూచించారు.చట్ట వ్యతిరేక కార్యక్రమాలకు పాల్పడిన ఎంతటి వారినైనా చట్టప్రకారం శిక్షించడం జరుగుతుందని ఎస్సై హెచ్చరించినారు. సమాచారం అందించిన వారి పేర్లు గోప్యంగా ఉంచడం జరుగుతుందన్నారు. ఇట్టి రైడ్ లో పొత్కపల్లి ఎస్సై దీకొండ రమేష్ తో పాటు, హెడ్ కానిస్టేబుల్ కిషన్, కానిస్టేబుల్స్ రాజేందర్ రాము లు పాల్గొన్నారు.

# రాష్ట్ర ప్రభుత్వం చేపట్టిన భూభారతి సదస్సును సద్వినియోగం చేసుకోగలరు

**డోంగ్లి డిప్యూటీ తాసిల్దార్ ప్రవీణ్ కుమార్**



**డోంగ్లి: జూన్ 03** కామారెడ్డి జిల్లా డోంగ్లీ మండలం సిర్పూర్ లో మంగళవారం రోజున రెవెన్యూ సదస్సు నిర్వహించారు.రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపడుతున్న భూ భారతి రెవెన్యూ సదస్సులను ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని తహశీల్దార్ ప్రవీణ్ కుమార్ సూచించారు. భూ సమస్యల పరిష్కారానికి ఈ సదస్సులు ఉపయోగపడతాయన్నారు. ప్రజల నుంచి దరఖాస్తులు స్వీకరించినట్లు ఆయన చెప్పారు. ఈ కార్యక్రమంలో డిప్యూటీ తహశీల్దార్ క్రాంతి కుమార్,ఆర్ ఐ సాయిబాబా పాల్గొన్నారు.

# నూతనంగా వచ్చిన ఎమ్మార్వో కు ఘన సన్మానం...

**-మాలి సంక్షేమ సంఘ నాయకులు.**



**కొమురం భీం ఆసిఫాబాద్ జిల్లా: జూన్ 03,** కొమురం భీమ్ ఆసిఫాబాద్ జిల్లా కౌటాల మండలానికి బదిలీపై వచ్చిన ఎమ్మార్వో వి.ప్రమోద్ ని మాలి సంక్షేమ సంఘం నాయకులు ఘనంగా సన్మానించారు. సంఘ ప్రతినిధులు ఆయనకు శాలువా కప్పి పుష్పగుచ్ఛం అందజేశారు.ఈ సందర్భంగా మాలి సంక్షేమ సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ఆదే వసంత్ రావు మాట్లాడుతూ బదిలీపై మండలానికి వచ్చిన ఎమ్మార్వో వి. ప్రమోద్ మండల ప్రజలకు మెరుగైన సేవలు అందించాలని మా ఆకాంక్ష.ఆయన నాయకత్వంలో ప్రజల అవసరా లకు తగిన విధంగా పరిపాలనజరగాలని ఆయన పేర్కొన్నారు.ఈ కార్యక్రమంలో మాలి సంఘం రాష్ట్ర ఉప అధ్యక్షులు ఆదే నాందేవ్,జిల్లా ప్రధాన కార్యదర్శి నీకోడే గంగారం, మండల అధ్యక్షు లు సెండే నాందేవ్,మాజీ సర్పంచులు ఆదే శ్రీనివాస్, జ్యోతిరావు-నిహారిక, సెండే ముక్తేశ్వర్, ఆదే చందు, మోర్లె పాండురంగ్,లెందుగురె శంకర్, మోర్లె నాగేష్,మందాడే భీంరావ్,ఆదే నారాయణ, వాడాయి వెంకటి,ఆదే లక్ష్మణ్ మరియు సంఘ నాయకులు పాల్గొనడం జరిగింది.

## యోగాంధ్ర కార్యక్రమంలో కర్నూలు జిల్లా పర్యాటక శాఖ ఆధ్వర్యంలో నిర్వహించిన యోగ కార్యక్రమం




**కర్నూలు జిల్లా** యోగాంధ్ర యోగ మాసోత్సవాల్లో భాగంగా జిల్లా పర్యాటక శాఖ ఆధ్వర్యంలో ఓర్వకల్లు రాక్ గార్డెన్ వద్ద నిర్వహిస్తున్న యోగా కార్యక్రమం యోగాసనాలు వేస్తున్న జిల్లా కలెక్టర్ పి.రంజిత్ బాషా గారు, పాణ్యం ఎమ్మెల్యే గౌరు చరిత గారు, జాయింట్ కలెక్టర్ డా.బి.నవ్య గారు, యోగాభ్యాసకులు

## వైకాపా కార్యకర్తను పరామర్శించిన నాయకులు



**యాడికి జూన్ 3:**మండల పరిధిలోని బోయరెడ్డిపల్లి గ్రామానికి చెందిన వైకాపా మండల జాయింట్ సెక్రెటరీ మారుతి కుమార్ తెదేపా నాయకులు కార్యకర్తల దాడిలో గాయపడి అనంతపురం సర్వజన ఆసుపత్రి యందు చికిత్స పొందుతున్న సమాచారం తెలుసుకున్న యాడికి వైకాపా మండల కన్వీనర్, తూట్రాలపల్లి గ్రామపంచాయతీ సర్పంచ్ సంజీవ రాయుడు , రాయల చెరువు వైకాపా సమన్వయ కర్త తలారి నాగేష్ , చందన సీనియర్ వైకాపా నాయకుడు వెంకటరామిరెడ్డి పరామర్శించారు. అధైర్య పడొద్దు అండగా మేము ఉంటామని భరోసా కల్పించారు.

## అగాపే ఆశ్రమంలో అన్నదానం



**యాడికి జూన్ 3 :**యాడికి మండలం, కమలపాడు రోడ్డు, రాఘవేంద్ర కాలనీలో ఉన్న అగాపే ఆశ్రమంలో బీసు శ్యాంప్రసాద్ (రిటైర్డ్ పోస్టుమాస్టర్), భార్య సుగుణమ్మ, కుమారుడు బిసు జాషువా, కోడలు జయప్రద, మనవళ్లు శ్యామ్ రిచ్, శ్యామ్ రిక్కీ వీరి కుటుంబము అగాపే ఆశ్రమాన్ని ప్రేమించి ఎంతోమంది ఎన్నో విధాలుగా సహాయం చేస్తున్నారు. మేము కూడా మా వంతుగా ఏదైనా ఆశతో ఆశ్రమంలోని నిరాశ్రయులకు భోజనాలు సిద్ధపరిచి కుటుంబముతో కలిసి అన్నదానం చేశారు.ఈ కార్యక్రమంలో బంధుమిత్రులు, సన్నిహితులు, స్నేహితుడు మహేంద్ర కుటుంబం కూడా పాల్గొన్నారు.ఇందు నిమిత్తమై ఆశ్రమ ఫౌండర్ బత్తల ప్రసాద్, ఆశ్రమంలోని వారంతా వారి కుటుంబానికి కృతజ్ఞతలు తెలిపారు.

## క్రియాశీలక సభ్యత్వం కిట్లు పంపిణీ చేసిన జనసేన జిల్లా ఉపాధ్యక్షులు కుంటిమద్ది రెడ్డివారి జయరాం రెడ్డి






**అనంతపురం ప్రతినిధి: 03:** జనసేన అధ్యక్షులు శ్రీ పవన్ కళ్యాణ్ ఆదేశాల మేరకు అనంతపురం అర్బన్ నియోజకవర్గంలో అనంతపురం జిల్లా జనసేన ఉపాధ్యక్షులు లాయర్ కుంటిమద్ది రెడ్డివారి జయరాం రెడ్డి ఆధ్వర్యంలో క్రియాశీలక సభ్యులకు క్రియాశీలక సభ్యత్వ కిట్లు పంపిణీ ఘనంగా నిర్వహించడం జరిగింది.ఈ కార్యక్రమంలో క్రియాశీలక సభ్యులు ఆడవాల మంజునాథ్ ప్రవీణ్ కుమార్ బోయ సంధ్య కుమ్మర హరికృష్ణ,దాసరి హేమ్ చరణ్,సాకే సతీష్ కుమార్ రవీంద్ర,బండి ప్రవీణ్ కుమార్,విశ్వనాథన్ జనార్ధన జుతురు ఒబులేషు కర్నుడు తదితరులు పాల్గొన్నారని లాయర్ కుంటిమద్ది జయరాం రెడ్డి అనంతపురం జిల్లా జనసేన ఉపాధ్యక్షులు. తెలిపారు

## కార్యకర్తను పరామర్శించిన రాష్ట్ర ప్రధాన కార్యదర్శి శ్రీకాంత్ రెడ్డి



**గాలివీడు ప్రతినిధి జూన్,3:** గాలివీడు మండలం అరవీడు గ్రామం బండక్రిం దపల్లె కు చెందిన వైఎస్ఆర్ సిపి కార్యకర్త బుక్కపట్నం గిరి కాలికి ఆపరేషన్ చేయించుకుని ఇంటి వద్ద విశ్రాంతి పొందుం చున్నారు. మంగళవారం బుక్క పట్నం గిరిని స్థానిక నాయకులతో కలసి వైఎస్ఆర్ సిపి రాష్ట్ర ప్రధాన కార్యదర్శి శ్రీకాంత్ రెడ్డి పరామర్శించి ఆరోగ్య పరిస్థితులనడిగి తెలుసుకున్నారు.వైస్ ఎంపిపి మిట్టపల్లె యదుభూషన్ రెడ్డి, మాజీ వైస్ ఎంపిపి రమేష్ రెడ్డి పాల్గొన్నారు.

## ఏడు వారాల ఉపాధి కూలీల పెండింగ్ బిల్లులు విడుదల చేయండిఆంధ్రప్రదేశ్ ఎపి వ్యవసాయ కార్మిక సంఘం డిమాండ్





**అనంతపురం : 03:** అనంతపూర్ జిల్లా నార్పల మండలం కేశేపల్లి గ్రామపం చాయతీలో ఉపాధి కూలీల సమస్యలు అడిగితెలుసుకోవడం జరిగింది ఉపాధి కూలీలందరూ 7 వారాలు బిల్లులు పెండింగ్ ఉండడం వెంటనే బిల్లులు చెల్లించాలని కోరుతున్నామని నార్పల మండలంలో వ్యవసాయ కార్మిక కూలీలు రెక్కాడితే డొక్కాడని కూలీలు మా జాబ్ కార్డు పై భార్యాభర్తల పై 100 రోజులుపూర్తి చేసుకున్న అటువంటి వాళ్ళందరికీ మరో ఒక అదనపుగా 100 రోజులు పని దినాలు.కల్పించాలనిఅడుగుతున్నారని నార్పల మండలం ఒక కరువు మండలముగా ప్రకటించడం అందరికీ తెలిసిందే కాని ఏ రైతు పనికి పిల్చని పరిస్థితులు దిక్కు దోచని పరిస్థితులలో కూలీలు ఉన్నారని వెంటనే కూలీలకు ఉపాధి పనులు కల్పించి ఆదుకో వాలని ఈ సందర్భంగా సిపిఎం అనుబంధం వ్యవసాయ కార్మిక సంఘం డిమాండ్ చేస్తుంది

# యుద్ధాలు, సంక్షోభాల్లో అమాయక లేత పిల్లలు బలవుతున్నారా !

**(04 జూన్ "దురాక్రమణకు గురైన అమాయక పిల్లల అంతర్జాతీయ దినం" సందర్భంగా)**

యుద్ధాలు, సంక్షోభాల విష వలయంలో ప్రపంచ మానవాళి చిక్కుకొని సతమతం అవుతున్నది.యుద్ధాలతో అందమైన సహజ ప్రకృతి క్షణాల్లో శ్మశాన వాటికలుగా మారుతున్నాయి. యుద్ధాలు, సంక్షోభాలతో ప్రపంచ మానవాళి గాయపడడం, ప్రాణాలు కోల్పోవడం,ఆస్తి నష్టాలు, ఆర్థికంగా చితికి పోవడం, పర్యావరణ కాలుష్య కోరల్లో చిక్కుకొని పోవడం, అమాయక పిల్లలు సహితం ప్రాణాలు కోల్పోవడం లేదా గాయపడడం, పాఠశాలలు మూత పడడం, ఆరోగ్య సంరక్షణకు విఘాతం కలగం జరుగుతోంది. 2023లో ప్రపంచ నలుమూలల జరిగిన లాండ్‌మైన్స్, విస్పోట ఆయుధాలు పేలడంతో 11,649 మంది పిల్లలు మాత్రమే చనిపోవడం లేదా అంగవైకల్యాన్ని పొందడం జరిగింది. కాంగో, సొమాలియా, నైజీరియా లాంటి దేశాల్లో 8,655 మంది పిల్లలు సంక్షోభ వ్యవస్థలో వినియోగించబడడం, 4,356 మంది పిల్లలు బలవంతంగా అపహరించబడడం జరిగింది. అఫ్ఘనిస్థాన్, మియన్మార్, సూడాన్ లాంటి దేశాల సంక్షోభాల్లో 1,470 మంది పిల్లలు లౌంగిక వేధింపులకు గురి కావడం, 5,205 మంది మానవీయ సేవలకు దూరం కావడం జరిగింది.2021 - 23 మధ్య వివిధ సంక్షోభాల్లో 1,650 పాఠశాలలు/ఆరోగ్య కేంద్రాలు ధ్వంసం కావడం జరిగి పిల్లలు చదువులకు దూరం కావడంతో పాటు అనారోగ్యాలను మోయడం జరిగింది.

**దురాక్రమణకు గురైన అమాయక పిల్లల అంతర్జాతీయ దినం-2025:**

1982లో లెబనాన్ - పాలస్తీనా యుద్ధంలో అమఆయక పిల్లలు ఆహుతి కావడాన్ని తీవ్రంగా భావించిన ఐరాస ప్రతి ఏట 04 జూన్‌న "దురాక్రమణకు గురైన అమాయక పిల్లల అంతర్జాతీయ దినం" లేదా "ఇంటర్నేషనల్ జే ఆఫ్ ఇన్నోసెంట్ చిల్డ్రన్ విక్టిమ్స్ ఆఫ్ అగ్రెషన్" పాటించాలని సభ్య దేశాలకు సూచించడం జరిగింది. యుద్ధాలు, సంక్షోభాలు జరిగినపుడు అమాయక పిల్లలు శారీరక, మానసిక, భావోద్వేగ దురలవాట్ల గుప్పిట్లో చిక్కుతున్నారు. తాజా వివరాల ప్రకారం ప్రపంచవ్యాప్తంగా 536 మిలియన్ల పిల్లలు సంక్యోభ ప్రదేశాల్లో దుర్భర జీవితం గడపడం లేదా ప్రాణాలు కోల్పోయే అంచున నిలబడడం జరుగుతున్నది. దాదాపు 50 మిలియన్ల పిల్లలు ఇండ్లను కోల్పోయి శిబిరాల్లో గడుపుతుండడం, 200 మిలియన్ల పిల్లలు లౌంగిక హింకకు లోనవుతున్నారు. పాకిస్థాన్, ఈజిప్ట్, మొజాంబిక్, వియత్నామ్, అర్జెంటీనా, రష్యా, నైజీరియా, ఇండోనేషియా లాంటి దేశాల్లో పిల్లల భవిష్యత్తు అగమ్యగోచర దుస్థితికి చేరింది. దురాక్రమణకు గురైన అమాయక పిల్లల అంతర్జాతీయ దినం-2025 ఇతివృత్తంగా "శారీరక, మానసిక, భావోద్వేగ వేధింపుల బాధిత పిల్లల బాధను అర్థం చేసుకుందాం" అనబడే అంశాన్ని తీసుకొని ప్రచారం నిర్వహిస్తున్నారు.

**యుద్ధ మంటల్లో అమాయక పిల్లల భవిష్యత్తు బుగ్గల పాలు:**

నేడు ఉక్రెయిన్ - రష్యా, ఇజ్రాయిల్ - పాలస్తీనా మధ్య భీకర పోరు జరుగుతోంది. 24 ఫిబ్రవరి 2022న ప్రారంభమైన ఉక్రెయిన్‌పై రష్యా దాడి ఏళ్ల తరబడి కొనసాగుతూ నేటికీ భీకరం స్థాయిలో కొనసాగుతున్నది. ఈ యుద్ధంలో రష్యాలో 2,23,000 మంది గాయపడడంతో పాటు అందులో 43,000 మంది ప్రాణాలు కోల్పోయారు. ఉక్రెయిన్ పక్షాన 1,31,000 గాయపడడంతో పాటు అందులో 17,500 మంది మరణించడం జరిగింది. ఈ యుద్ధంలో 2,520 మంది పిల్లలు గాయపడడంతో పాటు అందులో 669 మంది అమాయక పిల్లలు మరణించారు. దీనికి తోడుగా ఉక్రెయిన్‌లో 1,600 పాఠశాలలు, 786 వైద్య కేంద్రాలు ధ్వంసం అయ్యాయి. దాదాపు 44 శాతం మంది పిల్లలు చదువులకు దూరంగా, ఆకలి చావుల మధ్య తాత్కాలిక శరణార్థి శిబిరాల్లో కాలం గడుపుతున్నారు. గాజాపై ఇజ్రాయిల్ దాడుల్లో దాదాపు 50,000 మంది పిల్లలు గాయపడడం లేదా మరణించడం జరిగింది. నేడు ఉక్రెయిన్, పాలస్తీనాల్లో ప్రజలు, ముఖ్యంగా పిల్లలు చావు నోట్‌లో తలపెట్టి కాలం గడపడం చూస్తున్నాం. యుద్ధాల్లో మానవీయత మంట గలుస్తోంది.యుద్ధ ప్రదేశాలు, సంక్షోభ ప్రాంతాల్లో మానవ హక్కులు మంటగలవడంతో పాటు పిల్లల నిండు నూరేళ్ల జీవితాలు చిన్నతనంలోనే చితికి పోతున్నాయి. పాఠశాలలు, ఆరోగ్య కేంద్రాలు ధ్వంసం కావడంతో పిల్లల చదువులకు విఘాతం కలగడం, ఆరోగ్య కేంద్రాలు కొరవడడంతో రోగాల పాలు కావడం జరుగుతోంది. ఈ ప్రదేశాల పిల్లలను కాపాడడం, విద్య అవకాశాలు కొనసాగించడం, మరణాలకు అడ్డుకట్ట వేయడం, అంగవైకల్యం పొందడాన్ని నిరోధించడం, లౌంగిక హింసకు దూరంగా తగు చర్యలు తీసుకోవడం, అపహరించడాన్ని నిరోధించడం లాంటి చర్యలను తీసుకోవాలి, లేత పిల్లల భవిష్యత్తుకు ఉజ్వల బాటలు వేయాలి.

డా: బుర్ర మధుసూదన్ రెడ్డి

## జూన్ 4వ తేదీన అనంతపురం బెంగళూరు రైలు ప్రారంభోత్సవం అనంత ఎంపీ అంబిక

**అనంతపురం ప్రతినిధి: 03:**అనంతపురం ప్రజల చిరకాల కోరిక అనంతపురం బెంగళూరు రైలు సేవకు కేంద్ర రైల్వే శాఖ ఆమోదం తెలిపిందని. ఈ రైలు సేవ ఆమోదం మన అనంతపురం పార్లమెంట్ సభ్యులు అంబికా లక్ష్మీనారాయణ నిరంతరం చేసిన కృషికి ఫలితంగా సాధ్యమైంది.ఈ నూతన రైలు సేవను జూన్ 4తేదీ బుధవారం మధ్యాహ్నం 1:30 గంటలకు మన అనంతపురం పార్లమెంట్ సభ్యులు అంబికా లక్ష్మీనారాయణ చేతుల మీదుగా అనంతపురం రైల్వే స్టేషన్లో ఘనంగా ప్రారంభించనున్నారు ఈ రైలు అనంతపురం నుండి ప్రతిరోజూ మధ్యాహ్నం 2:10 గంటలకు బెంగళూరుకు బయలుదేరుతుంది. ఈ సేవ రెండూ నగరాల మధ్య రవాణా సౌలభ్యాన్ని పెంచి,



ప్రజలకు ప్రయాణంలో మరింత సౌకర్యాన్ని అందించనుందని ఈ రైలు ప్రారంభానికి కావలసిన అనుమతులు మంజూరు చేయడంలో సహకరించిన భారత ప్రధాని నరేంద్ర మోదీకి రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడుకు కేంద్ర రైల్వే శాఖ మంత్రి అశ్విని వైష్ణవ్ కి వి. సొమ్మన్న కు అలాగే దక్షిణ మధ్య మరియు దక్షిణ పశ్చిమ రైల్వే జోన్ జనరల్ మేనేజర్‌లకు ఎంపీ మనస్ఫూర్తిగా కృతజ్ఞతలు తెలిపారు.ఈ అభివృద్ధి అనంతపురం ప్రాంత ప్రజలకు ప్రయాణ సౌలభ్యం కల్పించడంతో పాటు ఆర్థిక మరియు సామాజిక అభివృద్ధికి దోహదపడనుంది.ఎంపీ కార్యాలయం అనంతపురం సిబ్బంది తెలిపారు

## ఎమ్మెల్యే 25 లక్షలు సొంత నిధులతో గర్ల్స్ హైస్కూల్ అభివృద్ధి గత మాజీ మంత్రిని నాలుగేళ్లు అడుక్కున్న ఫలితం సూన్యం

**అనంతపురం ప్రతినిధి: 03:**అడిగిన నాలుగు రోజుల్లో ఎమ్మెల్యే అమిలినేని పనులు ప్రారంభించారని దటీజ్ ఎమ్మెల్యే అమిలినేని కోట వీధి కౌన్సిలర్ వెంకటేష్ మహాలక్ష్మి మాజీ ఎమ్మెల్యే,మంత్రి ఉషా శ్రీ కోట వీధిలోని ప్రభుత్వం గర్ల్ పాఠశాల మైదానం వర్షం వస్తే మోకాలు ఎత్తు నీరు నిలబడి అమ్మాయిలు చాలా ఇబ్బందులు పడుతున్నాం మైదానం కాస్త సరిచేయండి అని ఆడుకున్న పట్టించుకున్న పాపాన పోలేదని అదే ప్రస్తుతం కళ్యాణదుర్గం శాసన సభ్యులు అమిలినేని సురేంద్ర బాబుకు స్థానిక నాయకులు విద్యార్థుల తల్లితండ్రులతో కలిసి విన్నవించిన వెంటనే మరుక్షణమే స్పందించి ఖచ్చితంగా బాగు చేస్తామని హామీ ఇచ్చిన నాలుగు రోజుల్లో పనులు ప్రారంభించిన గొప్ప మనసున్న నాయకులు అమిలినేని సురేంద్ర బాబు అని కౌన్సిలర్



వెంకటేష్ లక్ష్మి అన్నారు. వారి సిబ్బందితో ఎంత సమయం పడుతుంది ఎంత ఖర్చు అవుతుందని అంచనా వేశారు.దాదాపు 25 లక్షలు కేటాయిస్తే విద్యార్థుల మైదానం బాగుపడుతుందని సిబ్బంది తెలిపారు.అందుకు బడ్జెట్ పాఠశాలకు సంబంధించి నిధులు లేవు. కాని అమ్మాయిలు చదువుల విషయంలో ఇబ్బందులు పడకూడదని ఆయన సొంత నిధులు 25 లక్షలు కేటాయించి పనులు నాలుగు రోజుల్లో మొదలు పెట్టిన గొప్ప నాయకుడు అమిలినేని సురేంద్ర బాబు వారికీ హృదయ పూర్వక ధన్యవాదములు తెలుపుతున్న అన్నారు. నెల రోజుల లోపు ప్రభుత్వ బాలికల పాఠశాల మైదానం పూర్తిగా మారనుంది. విద్యార్థినుల తల్లితండ్రులు హర్షం వ్యక్తం చేశారు

# చంద్రబాబు.. హామీలు మాట ఏమిటి..?

**-రాష్ట్రంలో రెడ్‌బుక్ రాజ్యాంగం అమలు అవుతోంది**
**- వైఎస్ఆర్‌సీపీ కార్యకర్తల రక్తం తాగుతున్నారు**
**- మాఫియాలతో ప్రజలకు నరకం చూపిస్తున్నారు**
**- వెన్నుపోటు దినం సమాయత్తం సభలో నేతల వెల్లడి**

**చంద్రగిరి:**"ఎన్నికలకు ముందు మీరు ఇచ్చిన హామీలు ఏమయ్యాయి చంద్రబాబు..? ఎప్పుడు అమలు చేస్తారు..? మీరు అధికారంలోకి రావడానికి నోటికి వచ్చిన అబద్దాలన్నీ చెప్పారు.. ఇప్పుడు అమలు చేయమని అడిగితే గల్లా పెట్టెలో డబ్బులు లేవు అంటున్నారు..నీ పదవి కోసం ఎంత మందిని వెన్నుపోటు పొడుస్తావు..? నువ్వు చేసిన మోసం.. నయవంచనను ప్రజలకు చెప్పాలనే జూన్ 4వ తేదీన వెన్నుపోటు దినంను నిర్వహిం చదలిచాం.. చంద్రగిరి నియోజక వర్గ పార్టీ సమన్వయ కర్త చెవిరెడ్డి మోహిత్ రెడ్డి నాయకత్వంలో జరిగే ఆ నిరసనలో ప్రతి ఒక్కరు పాల్గొని విజయవంతం చేయాలని విజ్ఞప్తి చేస్తున్నా." అంటూ ఉమ్మడి చిత్తూరు, తిరుపతి జిల్లాల పార్టీ అధ్యక్షులు భూమన కరుణాకర్‌రెడ్డి పిలుపునిచ్చారు.చంద్రగిరి మండలం లోని వైఎస్ఎంఆర్ కల్యాణ మండపంలో మంగళవారం జరిగిన వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తల ఆత్మీయ సమావేశంకు భూమనతో పాటు చిత్తూరు పార్లమెంటు నియోజకవర్గం పార్టీ పరిశీలకులు చావా రాజశేఖర్‌రెడ్డిలు ప్రత్యేక ఆహ్వానితులుగా హాజరయ్యారు. ముందుగా చావా రాజశేఖర్‌రెడ్డి మాట్లాడుతూ రాష్ట్రంలో అమలు అవుతున్న రెడ్‌బుక్ రాజ్యాంగం చంద్రగిరి నుంచే ప్రారంభమైనట్టుందన్నారు. కూటమి ప్రభుత్వం అధికారంలోకి రాగానే వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలపై భౌతిక దాడులు, ఆస్తుల విధ్వంసం చంద్రగిరి నుంచే మొదలు పెట్టారన్నారు. ఎన్నికల ఫలితాలు వెల్లడైన రోజు నుంచే విధ్వంసం సృష్టించారన్నారు. ఈ ప్రభుత్వం అధికారం





లోకి వచ్చిన తరువాత ప్రజలకు సంక్షేమం దూరమై సమస్యలు దగ్గర అవుతున్నాయని విమర్శించారు.అనంతరం భూమన కరుణాకర్‌రెడ్డి మాట్లాడుతూ వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ అధినేత వైఎస్ జగన్ ఇచ్చిన ఆదేశాలు మేరకు రేపు జరిగే 'వెన్నుపోటు దినం'ను ప్రతి ఒక్కరు బాధ్యతగా స్వీకరించి విజయవంతం చేయాలన్నారు. చెవిరెడ్డి మోహిత్ రెడ్డి నాయకత్వంలో పార్టీ క్యాడర్ ఎంతో ఉత్సాహంగా ఉందన్నారు.ఈ సమావేశంకు వచ్చిన ప్రతి ఒక్కరు ఇద్దరు వ్యక్తులను తీసుకువస్తే చంద్రగిరిలో జరిగే వెన్నుపోటు దినం నిరసన అదరహో అనిపిస్తుందన్నారు. కూటమి ప్రభుత్వంలో అన్ని వర్గాల ప్రజలు సంక్షేమం అంద కుండా అష్ట కష్టాలు పడుతున్నారన్నారు. మీడియా సంస్థలను తమ చేతుల్లో పెట్టుకుని నియంతలా వ్యవహరిస్తున్నారని ఆరోపిం చారు.చంద్రగిరి కేంద్రంగా జరిగే ఈ నిరసన రాష్ట్రంలో ఎక్కడా జరగని విధంగా విజయవంతం కావాలని, ఆ రకంగా చేయాలని విజ్ఞప్తి చేశారు.

**చంద్రగిరిలో మాఫియా రాజ్యమేలుతోంది..**

కూటమి ప్రభుత్వం ఏడాది పాలనపై లోతుగా పరిశీలిస్తే ఇచ్చిన హామీలు అమలు చేయక పోవడమే కాదు.. మాఫియాను పెంచి పోషిస్తూ ప్రజలకు వెన్నుపోటు పొడిచారని చెవిరెడ్డి మోహిత్ రెడ్డి ఆరోపించారు. నిరుద్యోగ భృతి కింద రూ.3 వేలు చొప్పున ప్రతి నెలా నిరుద్యోగ యువతకు ఇస్తామని యువగళం పాదయాత్రకు వచ్చిన అప్పటి మాజీ మంత్రి నారా లోకేష్ మాట ఇచ్చారన్నారు. ఎంత మందికి ఇచ్చారు..? ఎక్కడ ఇచ్చారో చెప్పాలన్నారు. ఉచిత బస్సు తుస్సు మనిపించారని.. ఒక్కొక్కసారి ఒక్కో మంత్రి మీడియా ముందుకు వచ్చి ఉగాది నుంచి ఇస్తాం.. దీపావళికి అమలు చేస్తాం.. సంక్రాంతి నుంచి అమలు చేస్తాం అని ఉత్తుత్తి మాటలు చెబుతున్నారని, పండుగలు అయితే పోతూనే వున్నాయి కానీ ఉచిత బస్సు మాత్రం రాలేదని ఎద్దేవా చేశారు. గత ప్రభుత్వంలో పాఠశాలలను కార్పొరేట్ తరహాలో అభివృద్ధి చేస్తే ప్రస్తుతం నిర్వీర్యం చేశారన్నారు. చంద్రగిరి ఎమ్మెల్యే నాని ఇచ్చిన హామీలు ఒక్కటి కూడా నెరవేర్చలేదని, మట్టి మాఫియా, ఇసుక మాఫియా, లిక్కర్ మాఫియా, మైనింగ్ మాఫియా, భూ మాఫియాలను పెంచి పోషిస్తూ పల్లెల్లో భయానక వాతావరణం కల్పించారన్నారు. గత ప్రభుత్వంలో తుడా నిధులతో ప్రారంభమైన అభివృద్ధి పనులు పూర్తి చేసి ప్రారంభోత్సవాలు చేసుకోవడమే తప్ప కూటమి ప్రభుత్వంలో ఒక్క రూపాయి అయినా తెచ్చి చంద్రగిరిని అభివృద్ధి చేశారా..?ఈ కార్యక్రమంలో ఆరు మండలాల నుంచి వచ్చిన పార్టీ ముఖ్యనేతలు, స్థానిక ప్రజాప్రతినిధులు, పంచాయతీ పార్టీ నేతలు, అనుబంధ విభాగాల నాయకులు పాల్గొన్నారు.

## తాడిపత్రి నియోజకవర్గంలో అడుగుపెట్టనీయం

**యాడికి జూన్ 3:** నేడు వెన్నుపోటు ర్యాలీ లో మాజీ ఎమ్మెల్యే కేతిరెడ్డి పెద్దారెడ్డిని అడుగుపెట్టనివ్వమని టిడిపి కౌన్సిలర్ మల్లికార్జున అన్నారు జరిగే వెన్నుపోటు కార్యక్రమంలో కార్యకర్తలు మీరు ఎంతో బాధ్యతగా చేసుకుంటారా చేసుకోండి అంతేగాని పెద్దారెడ్డిని మాత్రం ఈ నియోజకవర్గంలో అడుగుపెట్టనివ్వం అని అన్నారు వైసిపి హయాంలో టిడిపి నాయకులు కార్యకర్తలు ను పెద్దారెడ్డి ఎంతో శోభ పెట్టారు అంతేకాకుండా పెద్దారెడ్డి వస్తే ఫ్యాక్షన్ మళ్ళీ మొదలు పెడతానని అన్నాడు అందుకని మేము పెద్దారెడ్డి ని నియోజకవర్గంలో అడుగుపెట్టనివ్వం అని అన్నారు టిడిపి కౌన్సిలర్ మల్లికార్జున ఒక ప్రకటనలో తెలిపారు తాడపత్రి నియోజకవర్గంలో టిడిపి విజయోత్సవ ర్యాలీ జరుగుతుందన్నారు మేము అందరం పాల్గొంటాం అలాగే మీరు కూడా ఏదో వెన్నుపోటు అనే కార్యక్రమం చేసుకుంటున్నారు కార్యకర్తలు చేసుకోండి అంతేకానీ మాజీ ఎమ్మెల్యే పెద్దారెడ్డిని మాత్రం అడుగుపెట్టనివ్వం మల్లికార్జున తెలిపారు



# ప్రజా సమస్యల పరిష్కారంలో అలసత్వం వహిస్తే చర్యలు తప్పవు ఎమ్మెల్యే పద్మారావు గౌడ్

**సికింద్రాబాద్, జూన్3:** ప్రజా సమస్యల పరిష్కారంలో అలసత్వం వహిస్తే తీవ్ర చర్యలు తప్పవని సికింద్రాబాద్ ఎమ్మెల్యే టి.పద్మారావు గౌడ్ అన్నారు. సికింద్రాబాద్ అసెంబ్లీ నియోజకవర్గ అభివృద్ధి కార్యకలాపాల సమీక్షా సమావేశం మంగళవారం సీతాఫల్ మండిలోని ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో జరిగింది. వర్షా కాలంలో తీసుకోవాల్సిన జాగ్రత్తలు, బక్రీద్ పర్వ దిన ఏర్పాట్లు, స్కూళ్ల రీఓపెన్ నేపథ్యంలో తీసుకోవాల్సిన జాగ్రత్తలు, టాక్స్, హౌసింగ్ సమస్యలు, ఇతరత్రా అంశాలపై ఈ సమావేశంలో సమగ్రంగా చర్చించారు. ఈ సందర్భంగా పద్మారావు గౌడ్ మాట్లాడుతూ.. వివిధ అభివృద్ధి కార్యక్రమాలకు నిధుల కొరత ఎదురుకావడం శోచనీయమని తెలిపారు. నిధుల కేటాయింపుతో నిమిత్తం లేని అన్ని సమస్యలను వెంటనే పరిష్కరించాలని అధికారులను ఆదేశించారు. నాలా పూడిక తీసివేతను వెంటనే పూర్తి చేయాలని ఆదేశించారు. అన్ని మునిసిపల్ డివిజన్లలో అత్యవసర బృందాలను ఏర్పాటు చేయాలని సూచించారు. అపాయకరంగా నిలిచిన విద్యుత్ తీగలను వెంటనే తొలగించాలని, వివిధ ప్రదేశాల్లో చెట్ల కొమ్మల వల్ల ఇబ్బందులు తలెత్తకుండా వాటిని తొలగించాలన్నారు. అడ్డగుట్ట, లాలాపేట, ఎరుకల బస్తీ ఫంక్షన్ హాల్స్ నిర్మాణాన్ని వెంటనే పూర్తి చేయాలని, స్విమింగ్ పూల్ నిర్మాణాన్ని పూర్తి చేసి ప్రజలకు అందుబాటులోకి తీసుకురావాలన్నారు. లాలాపేటలో రోడ్డు విస్తరణను పూర్తి




చేసినప్పటికీ స్తంభాల తొలగింపు, ఇతరత్రా పనులు చేపట్టని కారణంగా విస్తరించిన ప్రయోజనం నెరవేరడం లేదని పద్మారావు గౌడ్ తెలిపారు. చంద్రబాబు నగర్, పాండవ బస్తీ, శాస్త్రి నగర్, లంబాడి బస్తీ, మంగర్ బస్తీ ప్రాంతాల్లో ప్రభుత్వ ఇళ్ళు శిధిలావస్థకు చేరిన పరిస్థితి ఉన్నప్పటికీ అధికారులు నిర్లక్ష్యంగా వ్యవహరించడం తగదని అన్నారు. సుబాష్ చంద్రబోస్ నగర్, దోభీ ఘాట్ లలో డబుల్ బెడ్ రూమ్ ఇళ్ళ కేటాయింపు వెంటనే పూర్తి చేయాలని, సాయి నగర్ లో నిర్మాణం పనులు వెంటనే పూర్తి చేయాలని సూచించారు. రాజీవ్ యువ వికాసం అర్హులైన దరఖాస్తులు పరిష్కరించాలన్నారు. మేడి బావి నివాసులు ఎదుర్కొంటున్న సమస్యలు పరిష్కరించాలని కోరారు. కొత్త వార్డు కార్యాలయం నిర్మాణాన్ని వెంటనే పూర్తి చేయాలని, ఇందిరానగర్ కమ్యూనిటీ హాల్ పునర్నిర్మాణం, లాలాగూడ లోని అంబేద్కర్ కమ్యూనిటీ హాల్‌కు విద్యుత్ సరఫరాకు ఏర్పాట్లు వెంటనే చేపట్టాలని సూచించారు. ఓపెన్ జిమ్‌ల ఏర్పాటు అంశంలో త్వరితగతిన ఏర్పాట్లు జరపాలని, శాస్త్రి నగర్ లో రుద్ర వీణ సంస్థ అభ్యర్థనకు అనుగుణంగా కమ్యూనిటీ హాల్, సేవ లాల్ మహారాజ్ భవనం నిర్మాణానికి ఏర్పాట్లు జరపాలని కోరారు. వివిధ ప్రభుత్వ కార్యాలయాల అధికారులు ప్రజలకు అందుబాటులో నిలవాలని పద్మారావు గౌడ్ సూచించారు. వివిధ విభాగాల మధ్య తమ కార్యాలయం ద్వారా నిర్వహించే సమన్వయ వాట్సాప్ గ్రూప్ సందేశాలకు వెంటనే స్పందించాలని అధికారులను ఆదేశించారు. డిప్యూటీ కమీషనర్ సుభాష్ రావు.. మాట్లాడుతూ.. సికింద్రాబాద్ పరిధిలో అభివృద్ధి కార్యకలాపాలు వేగంగా జరుగుతున్నాయని, అన్ని విభాగాల మధ్య సమన్వయం ఏర్పాటు చేసుకున్నామని తెలిపారు. జీహెచ్ఎంసీ ఎస్ఈ ఆశాలత మాట్లాడుతూ.. వర్షా కాలంలో ఎటు వంటి సమస్యలు ఎదురు కాకుండా జాగ్రత్తలు పాటిస్తున్నామన్నారు. నిధుల కేటాయింపునకు ఇబ్బంది కలుగకుండా చర్యలు తీసుకుంటున్నామని తెలిపారు.

# లఢక్ లో 85 శాతం ఉద్యోగాలు స్థానికులకే.. కేంద్రం కీలక ప్రకటన

**లఢక్** కేంద్రపాలిత ప్రాంతమైన లఢక్‌లో నివసిస్తున్న ప్రజల భాష, సంస్కృతి, రాజ్యాంగ పరిరక్షణ కోసం కేంద్ర ప్రభుత్వం కీలక నిర్ణయం తీసుకుంది. వారి స్థానికత, రిజర్వేషన్ల అంశంపై అధికారిక ప్రకటన చేసింది. అక్కడ 85 శాతం ఉద్యోగాలను స్థానికులకే ఇవ్వాలని నిర్ణయించింది. 15 ఏళ్లకు మించి ఆ ప్రాంతంలో నివసిస్తున్నవారు, కనీసం 7 ఏళ్లపాటు అక్కడ చదువుకొని, 10 లేదా 12వ తరగతి పరీక్షలకు హాజరై ఉంటే స్థానికులుగా గుర్తించాలని నిర్ణయించింది. అంతేకాకుండా లఢక్ అటానమస్ హిల్ డెవలప్‌మెంట్ కౌన్సిల్‌లో మూడులో ఒక వంతు సీట్లు మహిళలకే కేటాయించనున్నారు. తక్షణమే ఈ ఉత్తర్వులు అమల్లోకి రానున్నాయి. జమ్ముకశ్మీర్‌కు ప్రత్యేక ప్రతిపత్తిని కల్పించే ఆర్టికల్-370ని 2019లో రద్దు చేసిన




తర్వాత.. ఆ రాష్ట్రాన్ని రెండు కేంద్రపాలిత ప్రాంతాలుగా విభజించారు. జమ్ముకశ్మీర్, లఢక్ రెండు కేంద్రపాలిత ప్రాంతాలుగా ఏర్పడ్డాయి. ఈ క్రమంలో తమ భాష, సంస్కృతి, హక్కుల పరిరక్షణ కోసం స్థానికంగా నిరసనలు జరుగుతున్నాయి. దాంతో స్థానికుల ప్రయోజనాలు లక్ష్యంగా కేంద్రం తాజా నిర్ణయం తీసుకుంది. లఢక్ ప్రజల స్థానికత నిర్ధారణకు కేంద్ర హోంశాఖ సహాయ మంత్రి నిత్యానంద రాయ్ నేతృత్వంలో 2023 జనవరిలో ఉన్నత స్థాయి కమిటీ ఏర్పాటైంది. వివిధ ప్రాంతాల్లో పర్యటించిన ఈ బృందం స్థానికుల సమస్యలను తెలుసుకొని ఆమోదయోగ్యమైన పరిష్కారానికి కృషి చేసింది. మరోవైపు ఇవే డిమాండ్లపై పర్యావరణ కార్యకర్త సోనమ్ వాంగ్‌చుక్ కూడా 2024 అక్టోబర్‌లో ఢిల్లీలో నిరవధిక నిరాహార దీక్ష చేపట్టింది.

# టీడీపీ మాజీ మంత్రి నా ఆస్తి కబ్జా చేశాడు ఎన్నారై నేత మురళీమోహన్ ఆవేదన

**ఖైరతాబాద్, జూన్ 3 :** ఏపీ టీడీపీ మాజీ మంత్రి పత్తిపాటి పుల్లారావు, అతని అనుచరులు తన ఆస్తిని కబ్జా చేశారని ఎన్ఆర్ఐ టీడీపీ సెల్ సభ్యుడు రావి మురళీ మోహన్ ఆరోపించారు. హైదరాబాద్ సోమాజిగూడ ప్రెస్‌క్లబ్‌లో మంగళవారం ఆయన మీడియా సమావేశంలో మాట్లాడుతూ.. ఏపీలోని చిలకలూరిపేటలో తనకు సాయికార్తీక్ సిటీ సెంటర్ పేరుతో షాపింగ్ కాంప్లెక్స్ ఉందని తెలిపారు. సదరు కాంప్లెక్స్‌లో రెండు థియేటర్లు, ఫంక్షన్ హాళ్లు, రెండు అంతస్తుల వాణిజ్య సముదాయాలు ఉన్నాయని పేర్కొన్నారు. వాటి విలువ సుమారు రూ.69 కోట్ల ఉంటుందని చెప్పారు. ఉద్యోగరీత్యా తాను 20 సంవత్సరాలుగా అమెరికాలోని ఫ్లోరిడాలో నివాసం ఉంటున్నానని మురళీమోహన్ తెలిపారు. గత పది నెలల క్రితం ఏపీకి చెందిన మాజీ మంత్రి టీడీపీ నేత పత్తిపాటి పుల్లారావు, అతని అనుచరులు తన షాపింగ్ కాంప్లెక్స్ మొత్తాన్ని తమ ఆధీనంలోకి తీసుకున్నాని తెలిపారు. తన తండ్రి కందిమల్ల




అంజిబాబు అనే వ్యక్తి వద్ద రూ.97లక్షల రుణం తీసుకున్నాడని ఆరోపిస్తూ తన ఆస్తులను కబ్జాదారులు ఆక్రమించుకున్నారని పేర్కొన్నారు. నిజంగానే రుణం తీసుకుంటే తాను మొత్తం చెల్లిస్తానని చెప్పారు. రుణం పేరుతో తన ఆస్తిని కబ్జా చేస్తున్నారని, వారికి మాజీ మంత్రి పత్తిపుల్లారావు సహకారం ఉందన్నారు. ఈ విషయంపై అక్కడి పోలీసులకు ఫిర్యాదు చేస్తే కేసు పెట్టడం లేదని, ప్రభుత్వం దృష్టికి తీసుకువచ్చినా పట్టించుకోవడం లేదన్నారు. తన ఆస్తులను కబ్జా చేసిన వ్యక్తులందరూ టీడీపీ పార్టీయే కావడంతో సరైన చర్యలు తీసుకోవడం లేదని వాపోయారు. తనకు టీడీపీతో 37 సంవత్సరాల అనుబంధం లేదని, ఆ పార్టీ ఎన్ఆర్ఐ సెల్‌కు తాను సభ్యుడిగా ఉన్నానని తెలిపారు. ప్రభుత్వం స్పందించి తనకు న్యాయం చేయాలని కోరారు.

# జన హృదయ నేత.. అందుకో మా హృదయ పూర్వక వందనం.

**సిద్దిపేట** జన హృదయ నేత.. ప్రజల గుండెల్లో గుడి కట్టుకున్న నాయకుడు సిద్దిపేట ప్రజల కుటుంబ నేత మాజీ మంత్రి, సిద్దిపేట ఎమ్మెల్యే హరీశ్‌రావు పుట్టినరోజు సందర్భంగా యావత్ సిద్దిపేట నియోజకవర్గంలో పల్లె నుండి పట్టణం వరకు ప్రతి వాడ.. ప్రతి గల్లీలో జన్మదిన వేడుకలు నిర్వహించారు. సిద్దిపేట అంటే హరీష్ రావు.. హరీష్ రావు అంటే సిద్దిపేట అభివృద్ధి.. అన్న అంటే నేను ఉన్న అని.. ఆపద వస్తే అపద్భాందవునిలా నిత్యం ప్రజల మధ్యే ఉంటు ప్రజల గుండెల్లో గుడి కట్టుకున్న నాయకులు హరీష్ రావు అంటూ గుండె నిండా ప్రేమతో, నిండు మనసుతో గొప్ప అభిమానాన్ని చాటుకున్నారు. సిద్దిపేట నియోజకవర్గంలో ఎక్కడ చూసినా ప్రజలు కొలహాలంగా ఉత్సాహంగా జన నేత జన్మదినోత్సవాలు జరుపుకున్నారు. సిద్దిపేట క్యాంప్ కార్యాలయంలో అన్నదాన కార్యక్రమం, ప్రభుత్వ ఆసుపత్రి వద్ద అతిక్ ఫౌండేషన్, బిఆర్ఆర్ ఫౌండేషన్



ఆధ్వర్యంలో, పట్టణ బిఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు కొండం సంపత్ రెడ్డి ఆధ్వర్యంలో కాళ్ళకుంట కాలనీ, పాత బస్టాండ్, నర్సాపూర్ చౌరస్తా, అయిత పురుషోత్తం ఆధ్వర్యంలో బురుజు వద్ద అన్నదాన కార్యక్రమం నిర్వహించారు. కౌన్సిలర్స్ బ్రహ్మం, శ్రీకాంత్ గౌడ్, మనీదీప్ ఆధ్వర్యంలో లాల్ కమాన్ వద్ద రక్త దాన శిబిరం, అన్నదాన కార్యక్రమం నిర్వహించారు. అదే విధంగా గణేష్ నగర్ వేప చెట్టు వద్ద కౌన్సిలర్ ప్రవీణ్, విక్టరీ థియేటర్ చౌరస్తా వద్ద కౌన్సిలర్ సాయన్న గారి సుందర్, లిఖిత్ ఆధ్వర్యంలో అన్నదాన కార్యక్రమం, ప్రముఖ వ్యాపార వేత్త, మాజీ మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ నందిని శ్రీనివాస్ ఆధ్వర్యంలో వారి నివాసం వద్ద, గణేష్ నగర్ హనుమాన్ దేవాలయం, రావి చెట్టు హనుమాన్ దేవాలయం వద్ద అన్నదాన కార్యక్రమం నిర్వహించారు. ప్రత్యేక పూజలు, కేక్ కటింగ్స్ తదితర కార్యక్రమాలు చేసి అభిమాన నాయకుడు హరీష్ రావు ఎల్లప్పుడూ ఆరోగ్యంగా ఉండాలని ప్రజా సేవలో నిండు నూరేళు వర్ధిల్లాలని సిద్దిపేట ప్రజానీకం ప్రార్థించారు.

# నిర్లక్ష్యం వల్ల నిరాశ మిగిల్చిన ఆవిర్భావ వేడుకలు

**రామవరం, జూన్ 3 :** తెలంగాణ ఆవిర్భావ వేడుకల్లో భాగంగా సింగరేణి కొత్తగూడెం ఏరియాలో నిర్వహించిన సాంస్కృతిక కార్యక్రమాలను తిలకించేందుకు వచ్చిన ప్రజలకు నిరాశే మిగిలింది. కన్వీనర్‌గా జీవి కోటిరెడ్డి ఆధ్వర్యంలో గత పది రోజులుగా వేడుకలకు సంబంధించి సమీక్షా సమావేశాలు జరిగాయి. వేడుకలను ఘనంగా నిర్వహించాలని పేర్కొంటూ, కార్యక్రమాల నిర్వహణపై ఏరియాలోని అధికారులకు ఆయన దిశ నిర్దేశం చేశారు. వేడుకల్లో భాగంగా సేవ మహిళలకు ఆటల పోటీలను నిర్వహించారు. ఉదయం నిర్వహించిన కార్యక్రమాలు సజావుగా, సాఫీగా సాగాయి. ఆటోకు మైక్ కట్టుకుని ప్రచారం చేయడంతో రాత్రి నిర్వహించే సాంస్కృతిక కార్యక్రమాలను తిలకించేందుకు రుద్రంపూర్, గౌతమ్‌పూర్, ధన్బాద్, మాయాబజార్, రామవరం, త్రీ ఇంక్లైన్, 4 ఇంక్లైన్, పెనగడప రాంపురం పంచాయతీల నుండి ప్రజలు రుద్రంపూర్ ప్రగతివనంలో ఏర్పాటు చేసిన కార్యక్రమానికి పెద్ద సంఖ్యలో తరలివచ్చారు. సాంస్కృతిక కార్యక్రమాలు కొనసాగుతుండగా ఒక్కసారిగా వర్షం పడడంతో అంతా రసాభాసగా మారిపోయింది. గతేడాది ఆవిర్భావ దినోత్సవ వేడుకలకు ఇదే పరిస్థితి ఎదురైంది. దీనిని దృష్టిలో పెట్టుకుని సభ నిర్వహించే ప్రాంతంలో వేసిన పెండల్స్ (టెంట మాదిరి) పైన వాటర్ ప్రూఫ్ కవర్‌ను కప్పకపోవడంతో వేడుకలను తిలకించేందుకు వచ్చిన చిన్నా, పెద్దా, మహిళలు, వృద్ధులు వర్షంలో తడిసిపోవాల్సి వచ్చింది. ఏరియా జనరల్ మేనేజర్ శాలెం రాజు దంపతులు గొడుగును చేత పట్టుకొని కార్యక్రమాలను వీక్షించారంటే పరిస్థితి ఏ విధంగా ఉందో అర్థం చేసుకోవచ్చు. గతంలో జరిగిన పొరపాటును సరిచేసుకోకపోవడం, కొంతమంది అధికారుల నిర్లక్షంతో వీక్షకులంతా ఇబ్బందులు పడాల్సి వచ్చింది. ఇప్పటికైనా అధికారులు దీనిని ఒక పాఠంగా స్వీకరించి భవిష్యత్‌లో ఇలాంటి తప్పిదాలు మరలా జరగకుండా చూసుకోవాల్సిన అవసరం ఎంతైనా ఉందని కార్మికులు, వారి కుటుంబ సభ్యులు, కార్మిక సంఘాల నాయకులు అంటున్నారు.

# రెవెన్యూ సదస్సులను సద్వినియోగం చేసుకోవాలి ఆర్డీవో జగదీశ్వర్ రెడ్డి

**కందుకూరు జూన్ 3:** భూ సమస్యల పరిష్కారానికి రెవెన్యూ సదస్సులు ఎంతో దోహదపడతాయని కందుకూర్ డివిజన్ ఆర్డీవో జగదీశ్వర్ రెడ్డి తెలిపారు. మంగళవారం మండలంలో దెబ్బడగూడ బాచుపల్లిలో, రెవెన్యూ సదస్సులు ప్రారంభమయ్యాయి. దెబ్బడగూడలో జరిగిన కార్యక్రమంలో ఆర్డీవో జగదీశ్వర్ రెడ్డి పాల్గొని ప్రజల నుంచి వచ్చిన దరఖాస్తులను స్వీకరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. రెవెన్యూ సదస్సులను సద్వినియోగం చేసుకోవాలని కోరారు. ఈనెల 20వ తేదీ వరకు రెవెన్యూ గ్రామాల్లో సదస్సులు కొనసాగుతాయని వివరించారు. గ్రామంలో స్మశాన వాటిక స్థలం మంజూరు చేయాలని మాజీ సర్పంచ్ జంగయ్య కోరారు. కనీసం ఆరు ఎకరాల భూమిని కేటాయించాలని విజ్ఞప్తి చేశారు. ఈ విషయాన్ని పరిశీలిస్తామని జగదీశ్వర్ రెడ్డి హామీ ఇచ్చారు. బాచుపల్లి లోభూ భారతితో ప్రజలకు మేలు జరుగుతుందని




మార్కెట్ చైర్మన్ కృష్ణా నాయక్ తెలిపారు. రంగారెడ్డి జిల్లా గ్రంథాలయ మాజీ చైర్మన్ కప్పాటి పాండురంగారెడ్డి, తహసీల్దారు గోపాల్, మాజీ జడ్పిటీసీలు ఏనుగు జంగారెడ్డి, బొక్క జంగారెడ్డి, అందుగుల సత్యనారాయణతో కలసి మాట్లాడుతూ.. భూభారతి ద్వారా భూముల పాలనను మరింత పారదర్శకత కోసం భూసవ ‌స్యల శాశ్వత పరిష్కారమే లక్ష్యంగా ప్రజా ప్రభుత్వం చర్యలు తీసుకుంటుందని, అందులో భాగంగా రెవెన్యూ సదస్సుల ద్వారా రైతుల నుంచి దరఖాస్తులు స్వీకరిస్తుందని అన్నారు.

# ప్రతీ రైతుకు క్వాలిటీ విత్తనాలు పంపిణీ చేయాలి : వ్యవసాయాధికారి చంద్రకళ

**కీసర, జూన్ 3** ప్రతీ రైతుకు క్వాలిటీ విత్తనాలను పంపిణీ చేయాలని జిల్లా వ్యవసాయాధికారి చంద్రకళ తెలిపారు. కీసరలోని రైతు వేదికలో నాణ్యమైన విత్తనం- రైతన్నకు నేస్తం కార్యక్రమం జరిగింది. ఈ కార్యక్రమంలో క్వాలిటీ విత్తనాలను పంపిణీ చేశారు. ప్రతీ గ్రామంలో ముగ్గురు రైతులను ఎంపిక చేసి వారికి నాణ్యమైన మూల విత్తనం పంపిణీ చేయడం జరిగింది. క్యూసేవ్ కార్యక్రమంలో భాగంగా రకం 10 కిలోల బ్యాగ్‌ను పంపిణీ చేశారు. కీసర రైతు వేదికలో రాష్ట్రస్థాయి కార్యక్రమాన్ని కీసర రైతులు వీడియో కాన్ఫరెన్స్ రైతు నేస్తం ద్వారా వీక్షించడం జరిగింది. ఈ కార్యక్రమంలో పజేజేఏయూ వ్యవసాయ శాస్త్రవేత్త శివాణి, ఏడీఏ వెంకట్రాంరెడ్డి, కీసర



మండల వ్యవసాయాధికారి మాధవిలత, ఏఓ కృష్ణవేణి, ఏఈఓలు వందన, రాజ్‌కుమార్, కీసర ప్రాథమిక సహకార సంఘం చైర్మన్ రామిడి ప్రభాకర్‌రెడ్డి, మార్కెట్ కమిటీ డైరెక్టర్ వేణుగోపాల్‌తోపాటు మండలంలోని పలు గ్రామాలకు చెందిన రైతులు ు పాల్గొన్నారు.

# మహిళపై కక్షతో సోషల్ మీడియాలో నగ్న చిత్రాలు వ్యక్తి అరెస్ట్

**ఒడిశా** ఇద్దరూ సహజీవనం చేశారు. భర్తాభార్యల్లాజీవించారు. ఆ తర్వాత ఇద్దరి మధ్య విభేదాలు వచ్చాయి. దాంతో ఆమె అతడి నుంచి దూరంగా వెళ్లిపోయింది. ఇది భరించలేకపోయిన అతడు ఆమె నగ్న చిత్రాల ను సోషల్ మీడియా లో పెట్టాడు. దాంతో ఆమె పోలీసులకు ఫిర్యాదు చేసింది. పోలీసులు నిందితుడిని అదుపులోకి తీసుకున్నారు వివరాల్లోకి వెళ్తే.. ఒడిశా రాష్ట్రం కేంద్రపార జిల్లాకు చెందిన ఓ వ్యక్తి ప్రభుత్వ ఆస్పత్రిలో నర్సుగా పనిచేస్తున్న ఒక మహిళతో సహజీవనం చేశాడు. కొన్నాళ్ల తర్వాత ఇద్దరి మధ్య విభేదాలు రావడంతో ఆమె అతడి నుంచి దూరంగా వెళ్లిపోయింది. ఆ ఎడబాటును భరించలేకపోయిన అతడు ఆమెపై కక్ష సాధించడం కోసం నగ్న ఫొటోలను సోషల్ మీడియాలో షేర్ చేశాడు. దాంతో బాధిత



మహిళ పోలీసులకు ఫిర్యాదు చేసింది. బాధితురాలి ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేపట్టిన పోలీసులు నిందితుడిని అదుపులోకి తీసుకున్నారు. అనంతరం అతడిని కోర్టులో హాజరుపర్చగా జ్యుడీషియల్ రిమాండ్ విధించింది. ముందస్తు బెయిల్ కోసం అతడు పెట్టుకున్న దరఖాస్తును తోసిపుచ్చింది.

# కాంగ్రెస్ కార్యకర్తలకే డబుల్ బెడ్రూం కేటాయించేలా కుట్రలు.. మంత్రి శ్రీధర్‌బాబు దృష్టికి తీసుకెళ్లిన మల్లారెడ్డి

**మేడ్చల్, జూన్3** అర్హులైన వారికి కాకుండా తమ కార్యకర్తలకు డబుల్ బెడ్రూం ఇండ్లు కేటాయించేలా అధికారులపై కాంగ్రెస్ నాయకులు ఒత్తిడి తీసుకొస్తున్నారని బాధితులు ఆరోపిస్తున్నారు. మేడ్చల్ మల్కాజిగిరి జిల్లా ప్రతాప సింగారంలో నిర్మించిన డబుల్ బెడ్రూం ఇండ్లను కాంగ్రెస్ కార్యకర్తలకు కేటాయించేలా చేస్తున్న ప్రయత్నాలను అడ్డుకోవాలని మాజీ మంత్రి మల్లారెడ్డిని విజ్ఞప్తిచేశారు. గతంలో డబుల్ బెడ్రూం కేటాయించేలా తమ పేర్లతో జాబితా సిద్ధం కాగా, ఇప్పుడు కాంగ్రెస్ నాయకులు తమ వారితో కొత్త జాబితాను సిద్ధం చేశారని తెలిపారు. కాగా, వారికి అండగా నిలబడిన మాజీ మంత్రి మల్లారెడ్డి.. అర్హులైన వారికి డబుల్ బెడ్రూం ఇండ్లు అందేవరకు పోరాటం చేస్తామని హామీ ఇచ్చారు. అర్హులకు డబుల్ బెడ్రూం ఇండ్లు కేటాయించకుంటే



బాధితులతో కలిసి ఆందోళన చేస్తామని హెచ్చరించారు. బాధితుల విజ్ఞప్తి మేరకు మేడ్చల్ జిల్లాలో జరుగుతున్న కుట్రను ఇంచార్జి మంత్రి శ్రీధర్ బాబు దృష్టికి మాజీ మంత్రి మల్లారెడ్డి తీసుకెళ్లారు. అర్హులైన వారికి కాకుండా ఇతరులకు కేటాయించి సొమ్ము చేసుకునేందుకు జిల్లాలోని కాంగ్రెస్ నాయకులు ప్రయత్నిస్తున్నారని మంత్రికి వివరించారు. అర్హులకే డబుల్ బెడ్రూం ఇండ్లు కేటాయించే విధంగా చూడాలని కోరారు.

# అంబేద్కర్ వర్సిటీలో ఎంబీఏ హాస్పిటల్ హెల్త్‌కేర్ మేనేజ్‌మెంట్ కోర్సులు

**బంజారాహిల్స్, జూన్ 3:** డా. బీఆర్ అంబేద్కర్ ఓపెన్ యూనివర్సిటీ క్యాంపస్‌లో ఎంబీఏ హాస్పిటల్ హెల్త్‌కేర్ మేనేజ్‌మెంట్ (హెచ్‌హెచ్‌సీఎమ్) కోర్సును అందించడానికి నగరానికి చెందిన మూడు విద్యాసంస్థలతో అంబేద్కర్ వర్సిటీ అవగాహహన ఒప్పందాలు కుదుర్చుకుంది. మంగళవారం హైదరాబాద్ జూబ్లీహిల్స్‌లోని అపోలో ఆస్పత్రిలో ఏర్పాటు చేసిన కార్యక్రమంలో డా. బీఆర్అంబేద్కర్ ఓపెన్ యూనివర్సిటీ వైస్ చాన్స్‌లర్ ప్రొ.ఘంటా చక్రపాణి సమక్షంలో అపోలో ఇనిస్టిట్యూట్ ఆఫ్ హెల్త్‌కేర్ మేనేజ్‌మెంట్, కిమ్స్ ఎడ్యుకేషన్ సొసైటీ, దారుస్సలాం ఎడ్యుకేషన్ ట్రస్ట్ విద్యాసంస్థలతో ఒప్పంద పత్రాలను మార్చుకున్నారు. ఈ సందర్భంగా వైస్ చాన్స్‌లర్



ప్రొ.ఘంటా చక్రపాణి మాట్లాడుతూ.. కార్పొరేట్ వైద్యరంగంలో అనేక మార్పులు వస్తున్న తరుణంలో బిజెనెస్ మేనేజ్‌మెంట్ కోర్సులో భాగంగా హెల్త్‌కేర్ మేనేజ్‌మెంట్ కోర్సును అందించడంతో మంచి ఉపాధి అవకాశాలు ఉంటాయని అన్నారు. ఈ కోర్సులను అందించేందుకు గతంలో ఉన్న ఒప్పందాన్ని ప్రస్తుతం పునరుద్ధరిస్తున్నామని తెలిపారు.

# 18 ఏళ్ల కల నిజమైంది! ఈసారి కప్ నమ్మదే!

## రాయల్ ఛాలెంజర్స్ బెంగళూరు ఐపీఎల్ 2025 విజేత: కన్నీటితో కూడిన అపూర్వ విజయం!




**న్యూస్9, అహ్మదాబాద్, జూన్ 3, 2025:** భారతీయ క్రికెట్ అభిమానుల గుండెల్లో నిండుగా నిలిచిన కల "ఈ సారి కప్ మాదే!" అనే నినాదం 18 ఏళ్ల నిరీక్షణ తర్వాత నిజమైంది. ఈ గెలుపుతో ఓ జట్టు కాదు%ొ% ఓ తరం ఆనందంతో ఉప్పొంగిపోయింది. అహ్మదాబాద్‌లోని నరేంద్ర మోడీ స్టేడియంలో మంగళవారం రాత్రి జరిగిన ఐపీఎల్ 2025 ఫైనల్ మ్యాచ్‌లో రాయల్ ఛాలెంజర్స్ బెంగళూరు సంచలన విజయం సాధించి, ఐపీఎల్ ట్రోఫీని ముద్దాడింది. 18 ఏళ్ల నిరీక్షణకు తెరదించి, ఎట్టకేలకు తమ చిరకాల కలను నిజం చేసుకుని చరిత్ర సృష్టించింది. ఉత్కంఠగా సాగిన ఈ తుది పోరులో పంజాబ్ కింగ్స్‌ను 6 పరుగుల తేడాతో ఓడించి, అభిమానుల గుండెల్లో చిరస్థాయిగా నిలిచిపోయింది. ఈ విజయం కేవలం ఒక ట్రోఫీ కాదు, అంకితభావం, పట్టుదల, నమ్మకం, మరియు ఎన్నటికీ వదులుకోని స్ఫూర్తికి నిదర్శనం.

**18 ఏళ్ల స్వప్నం.. నెరవేరిన వేళ!**

"ఈ సాలా కప్ నమ్దే" (ఈసారి కప్ మనదే) ఈ నినాదం గత 18 సీజన్‌లుగా అభిమానుల గుండెల్లో ప్రతిధ్వనిస్తూ వచ్చింది. ప్రతీసారీ ఆశలు చిగురించడం, ఆ తర్వాత నిరాశగా ముగియడం వారికి అలవాటుగా మారింది. మూడుసార్లు ఫైనల్స్‌కు చేరినా, కప్ గెలవలేకపోయింది. కానీ, ఈసారి కథ వేరు. కెప్టెన్ రజత్ పాటిదార్ నేతృత్వంలో, విరాట్ కోహ్లీ అండదండలతో, జట్టు సమిష్టిగా రాణించి అద్భుత విజయం సాధించింది. ఈ విజయం కేవలం జట్టుదే కాదు, దశాబ్ద కాలంగా తమ కల కోసం ఎదురుచూస్తున్న కోట్లాది మంది అభిమానులది. ముఖ్యంగా, రాయల్ ఛాలెంజర్స్ బెంగళూరుతో 18 ఏళ్లుగా తన ప్రయాణాన్ని కొనసాగిస్తున్న విరాట్ కోహ్లీకి ఈ విజయం మరింత ప్రత్యేకం. మ్యాచ్ గెలిచిన అనంతరం విరాట్ కోహ్లీ భావోద్వేగానికి లోనై కన్నీళ్లు పెట్టుకోవడం చూసి యావత్ క్రికెట్ ప్రపంచం సైతం చలించిపోయింది.

**మ్యాచ్ ఎలా సాగింది?**

టాస్ ఓడి బ్యాటింగ్‌కు దిగిన నిర్ణీత 20 ఓవర్లలో 9 వికెట్ల నష్టానికి 190 పరుగులు చేసింది. విరాట్ కోహ్లీ 35 బంతుల్లో 43 పరుగులు చేసి జట్టుకు పటిష్టమైన పునాది వేశాడు. కెప్టెన్ రజత్ పాటిదార్ (26), మయాంక్ అగర్వాల్ (24), జిదేశ్ శర్మ (24), లియామ్ లివింగ్‌స్టన్ (25) విలువైన పరుగులు జోడించారు. పంజాబ్ బౌలర్లలో అర్ష్‌దీప్ సింగ్, కైల్ జామిసన్ చెరో 3 వికెట్లు పడగొట్టి ని 200 లోపు కట్టడి చేశారు.

191 పరుగుల లక్ష్యంతో బరిలోకి దిగిన పంజాబ్ కింగ్స్ నిలకడగా వికెట్లు కోల్పోయింది. ఓపెనర్లు ప్రియాంష్ ఆర్య (24), ప్రభ్‌సిమ్రన్ సింగ్ (26) శుభారంభం ఇచ్చినా, తర్వాత వచ్చిన బ్యాటర్లు తక్కువ స్కోర్లకే పెవిలియన్ చేరారు. అయితే, శశాంక్ సింగ్ (61 పరుగులు, 30 బంతుల్లో) అసాధారణ పోరాట పటిమను ప్రదర్శించాడు. మూడు సిక్సర్లు, ఆరు ఫోర్లతో విధ్వంసం సృష్టించి జట్టును గెలిపించేందుకు చివరి వరకు ప్రయత్నించాడు. కానీ, బౌలర్లు కట్టుదిట్టంగా బౌలింగ్ చేసి, పంజాబ్ కింగ్స్‌ను 184 పరుగులకే కట్టడి చేశారు. బౌలర్లలో కృనాల్ పాండ్యా 2 వికెట్లు, భువనేశ్వర్ కుమార్ 2 వికెట్లు తీసి జట్టు విజయంలో కీలక పాత్ర పోషించారు. కృనాల్ పాండ్యా తన నాలుగు ఓవర్లలో కేవలం 17 పరుగులు మాత్రమే ఇచ్చి రెండు కీలక వికెట్లు తీసి, మ్యాన్ ఆఫ్ ది మ్యాచ్ అవార్డును అందుకున్నాడు.

**చరిత్రలో నిలిచిపోయే విజయానికి కారణాలు:**

౿ సమిష్టి ప్రదర్శన: ఈ సీజన్‌లో కేవలం కొందరి ఆటగాళ్లపై ఆధారపడలేదు. ప్రతీ మ్యాచ్‌లోనూ ఒక్కొక్కరు రాణించారు. బ్యాటింగ్‌లో విరాట్ కోహ్లీ అగ్రస్థానంలో నిలిచినా, మిగతా బ్యాటర్లు కీలక ఇన్నింగ్స్‌లు ఆడారు. బౌలింగ్‌లో జోష్ హేజిల్‌వుడ్, భువనేశ్వర్ కుమార్, కృనాల్ పాండ్యా, యష్ దయాల్ అద్భుతంగా రాణించారు.

- **కొత్త కెప్టెన్సీ:** రజత్ పాటిదార్ సారథ్యం జట్టుకు కొత్త ఉత్సాహాన్ని ఇచ్చింది. క్లిష్ట పరిస్థితుల్లోనూ జట్టును సమర్థవంతంగా నడిపించి విజయం సాధించాడు.
- **కోహ్లీ అంకితభావం:** తన చిరకాల కల కోసం విరాట్ కోహ్లీ కనబరిచిన అంకితభావం అపారమైనది. బ్యాటింగ్‌లో రాణించడమే కాకుండా, మైదానంలో తన ఎనర్జీతో జట్టును ముందుండి నడిపించాడు.
- **అభిమానుల మద్దతు:** "ఫ్యాన్స్ ఆర్సీబీకి ఆత్మ" అనడంలో అతిశయోక్తి లేదు. ఎన్ని ఓటములు ఎదురైనా, ట్రోఫీ గెలవకపోయినా, వారి మద్దతు ఏ మాత్రం తగ్గలేదు. "ఈ సాలా కప్ నమ్దే" నినాదాన్ని బలంగా విశ్వసించారు. వారి ఆకాంక్షే ఈ విజయాన్ని సాధించేలా చేసింది.



**బెంగళూరులో పండుగ వాతావరణం:**

విజయం సాధించగానే బెంగళూరు నగరం సంబరాల్లో మునిగిపోయింది. బాణాసంచా వెలుగులు, అభిమానుల కేరింతలతో నగరం ఎరుపు రంగులో మెరిసిపోయింది. వీధుల్లో వేలాది మంది అభిమానులు గుమిగూడి నృత్యాలు చేస్తూ, తమ ఆనందాన్ని వ్యక్తం చేశారు. సోషల్ మీడియాలోనూ విజయం ట్రెండింగ్ అయ్యింది. ప్రముఖ సెలబ్రిటీలు, క్రీడాకారులు కి శుభాకాంక్షలు తెలిపారు.

మొత్తంగా, ఐపీఎల్ 2025 విజయం కేవలం ఒక క్రికెట్ గెలుపు కాదు. అది 18 ఏళ్ల పట్టుదల, కష్టానికి దక్కిన ఫలితం. క్రీడల్లో నమ్మకం, అంకితభావం ఉంటే ఏదైనా సాధ్యమే అని నిరూపించిన అపూర్వ విజయం. ఈ విజయం అభిమానుల గుండెల్లో ఎప్పటికీ నిలిచిపోతుంది. "ఈ సాలా కప్ నమ్దే" ఇప్పుడు ఒక నిజం.

# ఆర్‌సీబీకి గుడ్‌న్యూస్ ఫైనల్‌కు ముందు జట్టుతో చేరిన విధ్వంసక ఓపెనర్..!




అహ్మదాబాద్ నరేంద్ర మోదీ స్టేడియంలో మంగళవారం ఐపీఎల్ ఫైనల్ మ్యాచ్ జరుగనున్నది. పంజాబ్ కింగ్స్‌తో రాయల్ చాలెంజర్స్ బెంగళూరు తలపడనున్నది. ఈ మ్యాచ్‌కు ముందు ఓపెనర్ ఫిల్ సాల్ట్ జట్టుతో చేరాడు. పంజాబ్‌తో జరిగిన క్వాలిఫయర్-1 మ్యాచ్‌లో విజయం సాధించిన తర్వాత ఫిల్ సాల్ట్ ఇంగ్లాండ్‌కు వెళ్లిపోయాడు. తన భార్య తొలిబిడ్డకు జన్మనివ్వడంతో స్వదేశానికి వెళ్లాడు. తిరిగి మంగళవారం వేకువ జామున 3 గంటల సమయంలో తిరిగి జట్టుతో చేరాడు. మ్యాచ్‌కు కొద్దిగంటల ముందు విధ్వంసకర ఓపెనర్ ఫిల్ సాల్ట్ చేరడంతో జట్టు బలం పెరిగింది. ఫిల్ సాల్ట్ ఈ సీజన్‌లో ఆర్‌సీబీ విజయాల్లో కీలక పాత్ర పోషించాడు. విరాట్‌తో కలిసి స్కోర్ బోర్డును పరుగులెత్తించాడు. క్వాలిఫయర్-1 మ్యాచ్‌లో హాఫ్ సెంచరీతో జట్టును ఫైనల్‌కు చేరాడు. ఫైనల్ మ్యాచ్‌కు అందుబాటులో ఉండడని వార్తలు వచ్చాయి. సోమవారం జరిగిన జట్టు ప్రాక్టీస్ సెషన్‌కు సైతం దూరమయ్యాడు. ఫైనల్‌కు కొద్దిగంటల ముందు అహ్మదాబాద్‌కు చేరడంతో జట్టులో ఉత్సాహం నెలకొన్నది. ఫిల్ సాల్ట్ ఈ సీజన్‌లో ఆర్‌సీబీ తరఫున మెరుగ్గా రాణించాడు. ఇప్పటి వరకు 12 మ్యాచుల్లో 35.18 సగటు 175.90 స్ట్రయిక్ రేట్‌తో 387 పరుగులు చేశాడు. పంజాబ్ కింగ్స్‌తో జరిగిన క్వాలిఫయర్-1లో పంజాబ్‌పై 27 బంతుల్లో 6 ఫోర్లు, మూడు సిక్సర్లతో అజేయంగా 56 పరుగులు చేశాడు. పంజాబ్ నిర్దేశించిన 102 పరుగుల లక్ష్యాన్ని ఎనిమిది వికెట్లు, 60 బంతులు మిగిలి ఉండగానే గెలువడంలో కీలకపాత్ర పోషించాడు. ఇక ఈ మ్యాచ్‌కు టిమ్ డేవిడ్ దూరవ య్యే అవకాశం ఉంది. లక్నోలోని ఎకానాలో సన్‌రైజర్స్ హైదరాబాద్‌తో జరిగిన లీగ్ మ్యాచ్‌లో గాయపడ్డాడు. ప్రస్తుతం గాయం నుంచి కోలుకోలేదు. దాంతో మ్యాచ్‌కు దూరం కానున్నాడు. టిమ్ డేవిడ్ స్థానంలో లియామ్ లివింగ్ స్టోన్ తుదిజట్టులోకి వచ్చే అవకాశం ఉన్నది. లేకపోతే న్యూజిలాండ్‌కు చెందిన ఆటగాడు టిమ్ సీఫెర్ట్‌ని తీసుకునే ఛాన్స్ ఉంది. ఇద్దరిలో తుదిజట్టులో ఆర్‌సీబీ టీమ్ మేనేజ్‌మెంట్ ఎవరికి చోటు కల్పిస్తుందో వేచి చూడాల్సిందే.

# హిట్టర్లు ముగించారు




వన్డేలకు గుడ్‌బై చెప్పిన మ్యాక్స్‌వెల్ అంతర్జాతీయ క్రికెట్‌కు హెన్రిచ్ క్లాసెన్ రిటైర్మెంట్ మెల్‌బోర్న్: ఇటీవలి కాలంలో తరుచూ గాయాల పాలవుతున్న గ్లెన్ మ్యాక్స్‌వెల్ ఇకపై వన్డేలలో కొనసాగబోనని ఆ ఫార్మాట్‌కు వీడ్కోలు పలికాడు. వచ్చే ఏడాది భారత్, శ్రీలంకలో జరుగబోయే టీ20 వరల్డ్ కప్‌పై దృష్టిసారించిన మ్యాక్సీ.. వన్డేల నుంచి తప్పుకున్నాడు. సోమవారం అతడు ఓ పాడ్‌కాస్ట్‌లో మాట్లాడుతూ.. 'ప్రస్తుత పరిస్థితుల్లో 2027 వన్డే ప్రపంచకప్ ఆడతానని నేను అనుకోవట్లేదు. ఈ విషయాన్ని సెలెక్టర్లకు వివరించా. నా స్థానంలో ఇతరులకు అవకాశమిచ్చేందుకు ఇదే సరైన సందర్భమని వాళ్లకు చెప్పా. రాబోయే వరల్డ్‌కప్‌లో జట్టు కూర్పు ఎంత ముఖ్యమో నాకు తెలుసు. నాలో ఆట మిగిలున్నంత వరకూ ఆడతానని గతంలో చెప్పా. కానీ నా స్వార్థం కోసం కొన్ని సిరీస్‌లు ఆడి ఊరుకోలేను' అని చెప్పాడు. 36 ఏండ్ల మ్యాక్సీ.. 149 వన్డేలలో 33.81 సగటుతో 3,990 పరుగులు చేశాడు. 2023 వన్డే ప్రపంచకప్‌లో అఫ్గానిస్థాన్‌తో మ్యాచ్‌లో ఆస్ట్రేలియా 91/7 స్కోరు వద్ద ఉండగా అతడు ఆడిన ఇన్నింగ్స్‌ను క్రికెట్ ప్రపంచం ఇప్పట్లో మరిచిపోలేదు. ఆ మ్యాచ్‌లో మ్యాక్సీ.. కాళ్లకు తిమ్మిర్లు వచ్చినా 201 పరుగులు చేసి నాటౌట్‌గా నిలవడమే గాక జట్టును విజయతీరాలకు చేర్చాడు. నా జీవితంలో బాధాకరమైన రోజు: క్లాసెన్ కేప్‌టౌన్: 33 ఏండ్ల క్లాసెన్ దక్షిణాఫ్రికా తరఫున 4 టెస్టులు, 60 వన్డేలు, 58 టీ20లు ఆడి 2,764 పరుగులు చేశాడు. మార్చిలో ముగిసిన ఐసీసీ చాంపియన్స్ ట్రోఫీలో భాగంగా న్యూజిలాండ్‌తో జరిగిన సెమీస్ మ్యాచ్ క్లాసెన్‌కు చివరిది. మిడిలార్డర్‌లో బ్యాటింగ్‌కు వచ్చి వీరబాదుడు బాదే క్లాసెన్.. 2023 వన్డే వరల్డ్ కప్, 2024 టీ20 ప్రపంచకప్‌లో ఆ జట్టు విజయాల్లో ముఖ్య భూమిక పోషించాడు. క్లాసెన్ తన ఇన్‌స్టాగ్రామ్ ద్వారా వెల్లడిస్తూ.. ఇది తన జీవితంలో అత్యంత బాధాకరమైన రోజు అని భావోద్వేగానికి గురయ్యాడు.

## టాప్ సీడ్‌కు షాకిచ్చిన యువకెరటం.. క్వార్టర్స్‌లో గాఫ్‌తో పోటీకి సై..!



ప్రతిష్ఠాత్మక ఫ్రెంచ్ ఓపెన్‌లో సంచలనం నమోదైంది. అన్‌సీడెడ్ క్రీడాకారిణి చేతిలో టాప్ సీడ్ జెస్సికా పెగులా మట్టికరిచింది. నిరుడు యూఎస్ ఓపెన్ రన్నరప్ అయిన పెగులా.. మహిళల సింగిల్స్ ప్రీ-క్వార్టర్స్‌లో ఫ్రాన్స్‌కు చెందిన లియోస్ బైసన్ ధాటికి తలవంచింది. తొలి సెట్ కోల్పోయినా సరే ఒత్తిడికి లోనవ్వకుండా ఆడిన 21 ఏళ్ల బైసన్.. వరుస సెట్లలో జోరు చూపించిమ్యాచ్ గెలుచుకుంది. క్వార్టర్ ఫైనల్లో ఆమె అమెరికా టీనేజర్ కొకా గాఫ్‌ను ఎదుర్కోనుంది. సోమవారం జరిగిన ప్రీ %-% క్వార్టర్స్‌లో బైసన్ ఛాంపియన్ తరహాలో చెలరేగింది. మూడో సీడ్ జెస్సికాకు ముచ్చెమటలు పట్టించింది ఫ్రాన్స్ బ్యూటీ. తొలి సెట్‌ను 3-6తో కోల్పోయిన తను.. రెండో సెట్‌లో పుంజుకుంది. పెగులా బలమైన సర్వ్‌లతో విరుచుకుపడినా.. బైసన్ ఆత్మవిశ్వాసం కోల్పోలేదు. పట్టుదలగా ఆడిన తను 6-4తో సెట్ గెలుచుకుంది. నిర్ణయాత్మక మూడో సెట్‌లోనూ అదిరే ప్రదర్శన కనబరిచి 6-4తో విజయం సాధించింది యంగ్‌స్టర్. టాప్ సీడ్‌కు షాకిచ్చిన ఆమెకు క్వార్టర్స్‌లో కొకా గాఫ్ రూపంలో బలమైన ప్రత్యర్థి ఎదురుపడనుంది.

## యశస్వీ, ఈశ్వరన్ హాఫ్ సెంచరీ.. స్వల్ప ఆధిక్యంలో భారత్..!




భారత ఏ జట్టు, ఇంగ్లండ్ లయన్స్ జట్ల మధ్య జరుగుతున్న మొదటి అనధికార టెస్టు ఉత్కంఠగా సాగుతోంది. తొలి ఇన్నింగ్స్‌లో లయన్స్‌ను 587 ఆలౌట్ చేసిన భారత్.. రెండో ఇన్నింగ్స్‌ను దూకుడుగా ఆరంభించింది. ఓపెనర్ యశస్వీ జైస్వాల్(64), కెప్టెన్ అభిమన్యు ఈశ్వరన్(61 నాటౌట్)లు బౌండరీలతో విరుచుకుపడుతూ అర్ధ శతకాలు సాధించారు. టీమిండియా ఆధిక్యాన్ని పెంచుతున్న ఈ ద్వయాన్ని రెహాన్ అహ్మద్ విడదీశాడు. క్రీజులో పాతుకుపోయిన యశస్వీని ఔట్ చేసి ఇంగ్లండ్ లయన్స్‌కు తొలి బ్రేకిచ్చాడు. ధ్రువ్ జురెల్ సహకారంతో మరో భాగస్వామ్యం నిర్మించే పనిలో ఉన్నాడు సారథి అభిమన్యు. ప్రస్తుతానికి భారత్ 104 పరుగుల ఆధిక్యంలో ఉంది. భారత బౌలర్లు పెద్దగా ప్రభావం చూపలేకపోవడంతో ఇంగ్లండ్ తొలిఇన్నింగ్స్‌లో 587 రన్స్ చేసింది. 30 పరుగుల ఆధిక్యం సాధించింది. అనంతరం రెండో ఇన్నింగ్స్ మొదలెట్టిన భారత ఏ జట్టుకు ఓపెనర్లు యశస్వీ జైస్వాల్(64) అభిమన్యు ఈశ్వరన్(61 నాటౌట్)లు అదరే ఆరంభం ఇచ్చారు. తొలి ఇన్నింగ్స్‌లో భారీ స్కోర్‌కు బాటలు వేసిన కెప్టెన్ అభిమన్యు ఇప్పుడు కూడా అదే తరహాలో ధాటిగా ఆడుతున్నాడు. యశస్వీతో కలిసి తొలి వికెట్‌కు 123 రన్స్ చేసిన అతడు.. జట్టుకు భారీ స్కోర్ అందించే బాధ్యత తీసుకున్నాడు. ముగ్గురి శతకాలతో..ఐదు టెస్టుల సిరీస్ సన్నద్ధతలో ఉన్న భారత క్రికెటర్లు మొదటి అనధికార టెస్టు తొలి ఇన్నింగ్స్‌లో చెలరేగి ఆడారు. కరుణ్ నాయర్ (204) ద్విశతకంతో కదంతొక్కగా.. సర్ఫరాజ్ ఖాన్(92), ధ్రువ్ జురెల్(94)లు వీరకొట్టుడు కొట్టారు. టెయిలెండర్స్ సైతం బ్యాట్ ఝులిపించడంతో టీమిండియా 557 పరుగులు చేసింది.

# కార్ల్‌సన్‌కు గుకేశ్ షాక్



స్టావెంజర్: నార్వే చెస్ స్టార్ మాగ్నస్ కార్ల్‌సన్‌కు భారత యువ గ్రాండ్‌మాస్టర్ దొమ్మరాజు గుకేశ్ దిమ్మతిరిగే షాక్ ఇచ్చాడు. నార్వే చెస్ టోర్నీలో భాగంగా సోమవారం జరిగిన రౌండ్-6 పోరులో గుకేశ్..కార్ల్‌సన్‌ను మట్టికరిపించాడు. ఆఖరి వరకు ఆసక్తికరంగా సాగిన పోరులో కార్ల్‌సన్ చేసిన తప్పిదాన్ని తనకు అనుకూలంగా మలుచుకున్న ప్రపంచ చాంపియన్ గుకేశ్ చిరస్మరణీయ విజయం సాధించాడు. గుకేశ్‌కు గేమ్ చేజార్చుకున్న ఒత్తిడిలో బల్లపై బలంగా గుద్ది కార్ల్‌సన్ తన కోపాన్ని ప్రదర్శించగా, గుకేశ్ విజయాన్ని ఆస్వాదిస్తూ కనిపించాడు. మరో వైపు అర్జున్..వీ యి(చైనా)పై, వైశాలి..హంపిపై గెలిచి ముందంజ వేశారు.

## ఇంగ్లండ్ వేదికగా టీ20 వరల్డ్ కప్.. ఫైనల్ మ్యాచ్ ఎక్కడంటే..!




మహిళల టీ20 వరల్డ్ కప్ 2026 షెడ్యూల్ వచ్చేసింది. ఇంగ్లండ్‌ఆతిథ్యం ఇవ్వనున్న ఈ టోర్నీ తేదీలను సోమవారం అంతర్జాతీయ క్రికెట్ కౌన్సిల్ (%×జజ%) వెల్లడించింది. వచ్చే ఏడాది జూన్ 12న మెగా టోర్నీ మొదలవుతుందని.. జూలై 5న ముగుస్తుందని తెలిపింది. ఎడ్జ్‌బాస్టన్ వేదికగా తొలి మ్యాచ్ జరుగనుండగా.. ఓవల్ మైదానంలో సెమీ ఫైనల్స్ నిర్వహించనున్నారు. జూలై 5న లార్డ్స్‌లో ఫైనల్ పోరు ఉండనుంది. ప్రస్తుతానికి పొట్టి ప్రపంచ కప్ పోటీలకు భారత్, ఆస్ట్రేలియా, దక్షిణాఫ్రికా, న్యూజిలాండ్, ఆతిథ్య ఇంగ్లండ్ అర్హత సాధించాయి. మరో నాలుగు బెర్తులు టీ20 వరల్డ్ కప్ క్వాలిఫయర్ 2025 మ్యాచ్‌ల ఆధారంగా ఖరారు అవుతాయి. తో పాటు ఐదు జట్లు టైటిల్ కోసం పోటీపడనున్నాయి. మొత్తం 33 మ్యాచ్‌లు నిర్వహించనున్నారు.

## రెండోరోజూ నష్టాల్లో ముగిసిన స్టాక్ మార్కెట్లు..! అమ్మకాల ఒత్తిడితో డౌన్..!

వారంలో రెండోరోజైన మంగళవారం స్టాక్ మార్కెట్ నష్టాల్లో ముగిసింది. గ్లోబల్ మార్కెట్‌లో సానుకూల ప్రవనాలతో మార్కెట్లు లాభాల్లో మొదలయ్యాయి. ఆ తర్వాత అమ్మకాల ఒత్తిడికి గురయ్యాయి. రియాల్టీ మినహా అన్నిరంగాల్లో అమ్మకాలు కనిపించాయి. క్రితం సెషన్‌తో పోలిస్తే సెన్సెక్స్.. 81,492.50 పాయింట్ల వద్ద లాభాల్లో ప్రారంభమైంది. ఆ తర్వాత కొద్దిసేపటికే సూచీలు నష్టాల్లోకి జారుకుతున్నాయి. ఇంట్రాడేలో 81,774.23 పాయింట్ల గరిష్టాన్ని తాకిన సెన్సెక్స్.. అత్యల్పంగా 80,575.09 పాయింట్ల కనిష్టానికి పడిపోయింది. చివరగా 636.24 పాయింట్లు పతనమై.. 80,737.51 వద్ద స్థిరపడింది. ఇక నిఫ్టీ 174.10 పాయింట్ల నష్టంతో 24,542.50 పాయింట్ల వద్ద ముగిసింది. మార్కెట్‌లో దాదాపు 1,701 షేర్లు లాభపడగా.. 2,148 షేర్లు పతనమయ్యాయి. బీఎస్ఈ మిడ్‌క్యాప్ ఇండెక్స్ 0.5 శాతం తగ్గింది. స్మాల్‌క్యాప్ ఇండెక్స్ ఫ్లాట్‌గా ముగిసింది. రియాల్టీ ఇండెక్స్ ఒకశాతం పెరిగింది.

## వాట్సాప్ యూజర్లకు గుడ్‌న్యూస్.. త్వరలో అందుబాటులోకి సూపర్ ఫీచర్..!ం

ప్రపంచవ్యాప్తంగా అత్యధికంగా వినియోగిస్తున్న యాప్‌లో వాట్సాప్ ఒకటి. కోట్లాది మంది యూజర్లను దృష్టిలో పెట్టుకొని మెటా యాజమాన్యంలోని కంపెనీ ఎప్పటికప్పుడు కొత్త కొత్త ఫీచర్స్‌ని పరిచయం చేస్తూ వస్తున్నది. తాజాగా సరికొత్తగా ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్ (%ూ×%) ఫీచర్‌ను పరీక్షిస్తున్నది. దాని సహాయంతో యూజర్లు సొంతంగా కస్టమ్ ఏఐ చాట్‌బాట్‌ను సృష్టించుకోవచ్చు. ప్రస్తుతం ఈ ఫీచర్ బీటా టెస్టర్ల కోసం విడుదల చేయగా.. త్వరలోనే మిగతా యూజర్లు అందరికీ అందుబాటులోకి తీసుకురానున్నది. మెసెంజర్‌లో అందుబాటులో సంభాషించుకునే వీలు సైతం ఉన్నట్లు సమాచారం. వేదిక ప్రకారం.. మెటా ఇప్పుడు ఏఐ స్టూడియో ఆధారిత చాట్‌బాట్ క్రియేషన్ ఫీచర్‌ను వాట్సాప్‌కు జోడిస్తున్నది. ఈ ఫీచర్ ప్లే స్టోర్‌లో ఆండ్రాయిడ్ వెర్షన్ 2.25.18.4 వాట్సాప్ బీటాలో కనిపించింది. ఈ అప్‌డేట్‌లో కొందరు యూజర్లు కోసం 'క్రియేట్ ఎన్ ఏఐ' అనే ఫీచర్ కనిపించింది. ఈ ఫీచర్లో యూజర్లు కొత్త ఏఐ స్టూడియో ట్యాబ్ ఉంటుంది. ఇందులో ముందు రెడీగా ఉన్న చాట్‌బాట్‌లు అందుబాటులో ఉంటాయి. దాంతో ఒకరితో ఒకరు మాట్లాడుకోవచ్చు. లేదంటే కస్టమ్ ఏఐ చాట్‌బాట్‌ను సైతం తయారు చేసుకోవచ్చు.

న్యూస్-9
సామాజిక అవసరం...సామాన్యుడి ఆయుధం
తెలుగు దినపత్రిక
www.news9-india.com
news9.india News9India_ news9telugudaily

# కమాపణలు చెప్పేందుకు నిరాకరించిన కమల్ హాసన్ కర్నాటకలో 'థగ్‌లైఫ్' రిలీజ్ వాయిదా..!

కన్నడ భాషపై చేసిన వ్యాఖ్యలను కమల్ మరోసారి సమర్థించుకున్నారు. తమిళం నుంచి కన్నడ భాష పుట్టిందంటూ సీనియర్ నటుడు చేసిన వ్యాఖ్యలు వివాదాస్పదమైన విషయం తెలిసిందే. ఈ క్రమంలో థగ్‌లైఫ్ సినిమా ప్రదర్శనను నిషేధించడాన్ని సవాల్ చేస్తూ కర్నాటక హైకోర్టును ఆశ్రయించిన విషయం తెలిసిందే. కమల్ వ్యాఖ్యలపై హైకోర్టు తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేసింది. క్షమాపణలు చెప్పాలని సూచించింది. అయితే, కమల్ క్షమాపణలు చెప్పేందుకు నిరాకరించారు. సినిమా ప్రదర్శనను కర్నాటకలో నిలిపివేయడానికి అంగీకరించారు. తనకు ఎలాంటి దురుద్దేశం లేదని పేర్కొంటూ క్షమాపణలు చెప్పనంటూ హైకోర్టుకు తెలిపారు. తాను క్షమాపణలు చెప్పేంత తప్పు చేయలేదన్నారు. ఫిల్మ్ చాంబర్‌తో చర్చలు జరిపేందుకు ప్రతిపాదించారు. థగ్‌లైఫ్ మూవీ జూన్ 5న విడుదల కానున్నది. థగ్‌లైఫ్ ఆడియో విడుదల సందర్భంగా కమల్ హాసన్ చేసిన వ్యాఖ్యలు వివాదాస్పదమైన విషయం తెలిసిందే. తమిళ



భాష నుంచి కన్నడ భాష పుట్టిందని చేసిన వ్యాఖ్యలపై కన్నడిగులు తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు. దాంతో థగ్‌లైఫ్ మూవీని ఛాంబర్ ఆఫ్ కామర్స్ నిషేధించింది. ఈ క్రమంలో విశ్వనటుడు కర్నాటక హైకోర్టును ఆశ్రయించారు. ఆయన పిటిషన్‌పై విచారణ జరిపిన హైకోర్టు ధర్మాసనం కర్ణాటక ప్రజల మనోభావాలను దెబ్బతీసేలా వ్యాఖ్యలు చేసినందుకు క్షమాపణ చెప్పాలని హైకోర్టు సూచించింది. నటుడి తరఫున సీనియర్ న్యాయవాది చిన్నప్ప వాదనలు వినిపించారు. అయితే, వ్యాఖ్యలపై కమల్ సమాధానాన్ని కోర్టుకు సమర్పించగా.. పరిశీలించిన కోర్టు క్షమాపణలు లేవని వ్యాఖ్యానించింది. ఈ సందర్భంగా కోర్టు 'మీరు కమల్ హాసన్.. ఇంకా ఎవరైనా కావొచ్చు. మీరు ప్రజల మనోభావాలను దెబ్బతీయలేరు. ఈ దేశ విభజన భాషాపరంగా ఉంది. ఒక ప్రజాప్రతినిధి అలాంటి ప్రకటనలు చేయకూడదు. కర్నాటక ప్రజలు క్షమాపణ మాత్రమే అడిగారు. ఇప్పుడు మీరు రక్షణ కోరుతూ ఇక్కడికి వచ్చారు. మీరేం చరిత్రకారులు లేదంటే భాషావేత్త కాదు. అలాంటి వ్యాఖ్యలు చేసేందుకు మీకేం నైపుణ్యం లేదు. ఏ ఆధారాలతో ఆ వ్యాఖ్యలు చేశారు..? కన్నడ ప్రజలు మిమ్మల్ని ఏమి అడిగారు..? కేవలం క్షమాపణలే కదా. ఈ వ్యవహారంలో క్షమాపణ చెబితే సమస్య మొత్తం పరిష్కారం అవుతుంది' అంటూ న్యాయమూర్తి నాగప్రసన్న వ్యాఖ్యానించారు

## చంద్రబాబుతో భేటి అయిన అక్కినేని నాగార్జున.. కారణం ఏంటో తెలుసా?

అక్కినేని అఖిల్ పెళ్లి పీటలు ఎక్కే సమయం ఆసన్నమైంది. జూన్ 6న అఖిల్ ఏడడుగులు వేయబోతున్నట్టు తెలుస్తుంది. ఈ క్రమంలో నాగార్జున తన కుమారుడి వివాహానికి పలువురు సెలబ్రిటీలని ప్రత్యేకంగా ఆహ్వానిస్తున్నారు. ఇటీవల రేవంత్ రెడ్డిని కలిసి తన కుమారుడి వివాహానికి రావాలని ఆహ్వానించిన నాగార్జున తాజాగా ఏపీ సీఎం చంద్రబాబు నాయుడిని కలిసారు. ఉండవల్లిలోని సీఎం క్యాంపు కార్యాలయంలో కలిసి తన చిన్న కొడుకు అఖిల్ వివాహానికి రావాల్సిందిగా చంద్రబాబును స్వయంగా ఆహ్వానించి వివాహ పత్రిక అందజేశారు. ఇందుకు సంబంధించిన పిక్స్ ప్రస్తుతం నెట్టింట వైరల్ అవుతున్నాయి. ఇక ఏపీ డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్‌ని కూడా నాగార్జున ఆహ్వానించనున్నట్టు తెలుస్తుంది. గతేడాది నవంబర్ నెలలో అక్కినేని అఖిల్, జైనబ్ రవ్జీ అనే అమ్మాయితో నిశ్చితార్థం జరగగా, ఆ విషయాన్ని నాగార్జున తన సోషల్ మీడియా ద్వారా తెలియజేశారు. ఇక పెళ్లి ఎప్పుడు జరుగుతుందా అని అందరు ఆసక్తిగా ఎదురు చూస్తున్న నేపథ్యంలో వారి వివాహం జూన్ 6న హైదరాబాద్ లోని అన్నపూర్ణ స్టూడియోలోనే



జరగనున్నట్లు సమాచారం. గతేడాది హీరో నాగచైతన్య, శోభితా ధూళిపాళ్ల వివాహం సైతం అదే స్టూడియోలో జరిగిన విషయం విదితమే. గతంలో అఖిల్.. శ్రియా భూపాల్ అనే యువతితో నిశ్చితార్థం జరుపుకున్నాడు. కాని పలు కారణాల వలన వారి బంధం పెళ్లి పీటల వరకు వెళ్లలేదు. ఇక కొన్నాళ్లుగా సింగిల్‌గా ఉన్న అఖిల్ జైనబ్ రవ్జీ అనే అమ్మాయితో ప్రేమలో పడ్డాడు. కొంతకాలంగా ప్రేమలో ఉన్న వీరిద్దరు ఇప్పుడు పెద్దల సమక్షంలో పెళ్లి పీటలు ఎక్కనున్నారు. జైనబ్ ప్రముఖ వ్యాపారవేత్త జుల్ఫీ రవ్జీ కుమార్తె. ఇక అక్కినేని అఖిల్ కొన్నాళ్లుగా మంచి హిట్ కోసం ఎదురు చూస్తున్నారు. లెనిన్ చిత్రంతో త్వరలో ప్రేక్షకుల ముందుకు రానుండగా, ఈ చిత్రాన్ని కిశోర్ అబ్బూరు తెరకెక్కిస్తున్నారు. ఈ చిత్రంలో శ్రీలీల కథానాయికగా నటిస్తుంది. మూవీపై అంచనాలు భారీగానే ఉన్నాయి.

## మీరేమైనా చరిత్రకారులా..? క్షమాపణ చెబితే సరిపోయేది కదా..
# కమల్ హాసన్‌పై కర్ణాటక హైకోర్టు ఆగ్రహం

తమిళ స్టార్ కమల్ హాసన్ వివాదంలో చిక్కుకున్నారు. తమిళం నుంచి కన్నడ భాషపుట్టిందంటూ ఆయన చేసిన వ్యాఖ్యలు వివాదాస్పదమయ్యాయి. కమల్ వ్యాఖ్యలపై కర్ణాటక హైకోర్టు తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేసింది. వాక్ స్వాతంత్ర్య హక్కను ప్రజల మనోభావాలను దెబ్బతీసేందుకు ఉపయోగించొద్దంటూ హెచ్చరించింది. ఈ వివాదం నేపథ్యంలో కమల్ హాసన్ తాజా చిత్రం 'థగ్‌లైఫ్' ప్రదర్శనను నిషేధిస్తున్నట్లు ది కర్ణాటక ఫిల్మ్ ఛాంబర్ ఆఫ్ కామర్స్ ప్రకటించిన విషయం తెలిసిందే. దీనిపై కమల్ కర్ణాటక హైకోర్టును ఆశ్రయించారు. తన రాబోయే చిత్రం థగ్ లైఫ్‌ను రాష్ట్రంలో విడుదల చేసి ప్రదర్శించేలా ఆదేశాలు ఇవ్వాలని కోరుతూ



హైకోర్టులో పిటిషన్ వేశారు. ఈ పిటిషన్‌పై కర్ణాటక హైకోర్టు ఇవాళ విచారణ జరిపింది. విచారణ సందర్భంగా కమల్‌పై కోర్టు ఆగ్రహం వ్యక్తం చేసింది. 'క్షమాపణలు చెప్పకుండా కోర్టుకు వచ్చారా..?' అంటూ తీవ్రంగా మండిపడింది. 'మీరు కమల్ హాసన్ కావొచ్చు.. ఎంత పెద్ద నటుడైనా కావొచ్చు. ప్రజల మనోభావాలను దెబ్బతీసే హక్కు మీకు లేదు. ఒక ప్రజాప్రతినిధిగా అలాంటి ప్రకటన చేయకూడదు. మీ కామెంట్స్ వల్ల అశాంతి ఏర్పడింది. నీరు, భూమి, భాష.. ఇవి ప్రజలకు ముఖ్యమైనవి. ఈ దేశ విభజన భాషా ప్రాతిపదికన జరిగింది. ఏ భాష మరొక భాష నుంచి పుట్టదు. మీ వ్యాఖ్యలతో కర్ణాటక ప్రజల మనోభావాలను దెబ్బతీశారు. మీరేమైనా చరిత్రకారులా? లేక భాషావేత్తనా..? ఏ ఆధారాలతో ఆ వ్యాఖ్యలు చేశారు..? కన్నడ ప్రజలు మిమ్మల్ని ఏమి అడిగారు..? కేవలం క్షమాపణలే కద. ఈ వ్యవహారంలో ఒక్క క్షమాపణ చెబితే సమస్య మొత్తం పరిష్కారం అవుతుంది' అని న్యాయమూర్తి నాగప్రసన్న వ్యాఖ్యానించారు.

## ఎట్టకేలకి ప్రభాస్ రాజా సాబ్ రిలీజ్ డేట్ ఫిక్స్..
# థియేటర్స్‌లోకి ఎప్పుడు రానుంది అంటే..!

యంగ్ రెబల్ స్టార్ ప్రభాస్ నుండి దాదాపు అరడజను చిత్రాలు ప్రేక్షకుల ముందుకు వచ్చేందుకు రెడీగా ఉన్నాయి. వాటిలో మారుతి దర్శకత్వంలో తెరకెక్కుతున్న ది రాజా సాబ్ చిత్రం ఒకటి. మూవీ ఎప్పుడు రిలీజ్ అవుతుందా అని ఫ్యాన్స్ అంతా ఎంతో ఆసక్తిగా ఎదురు చూస్తున్న సమయంలో డిసెంబర్ 5 థియేటర్లకు రాబోతోందని పీపుల్స్ మీడియా ఫ్యాక్టరీ అధికారికంగా ప్రకటించింది. వాస్తవానికి ముందు డిసెంబర్ 12 అనే ప్రచారం జోరుగా జరిగాయి. కాని పుష్ప 2 ది రూల్ తేదీని తీసుకుని తెలివైన ఎత్తుగడ వేశారు. బ్లాక్ బస్టర్ టాక్ వస్తే సంక్రాంతి వరకు ఈ సినిమా సక్సెస్ ఫుల్‌గా రన్ అవుతుంది. లాంగ్ రన్‌లో 1500 కోట్లను దాటించవచ్చని ఈ ప్లాన్ వేసినట్టు తెలుస్తుంది. రాజా సాబ్ మూవీలో మాళవిక మోహనన్, నిధి అగర్వాల్ లు కథానాయికలుగా నటిస్తున్నారు. అప్పుడెప్పుడో ఈ చిత్రం నుంచి ప్రభాస్ ఫస్ట్‌లుక్‌ను విడుదల చేయగా దీనికి మంచి స్పందన వచ్చింది. తాజాగా ఈ చిత్ర టీజర్, విడుదల తేదీని కూడా ప్రకటించారు. టీజర్‌ను జూన్ 16న ఉదయం 10 గంటల 52 నిమిషాలకు విడుదల చేయనున్నట్లు చిత్ర బృందం తెలిపింది.




ఎప్పుడో విడుదల కావాల్సిన ఈ చిత్రం అనివార్య కారణాల వలన షూటింగ్ ఆలస్యం అవుతూ వచ్చింది. యంగ్ రెబల్ స్టార్ ప్రభాస్ నుండి దాదాపు అరడజను చిత్రాలు ప్రేక్షకుల ముందుకు వచ్చేందుకు రెడీగా ఉన్నాయి. వాటిలో మారుతి దర్శకత్వంలో తెరకెక్కుతున్న ది రాజా సాబ్ చిత్రం ఒకటి. మూవీ ఎప్పుడు రిలీజ్ అవుతుందా అని ఫ్యాన్స్ అంతా ఎంతో ఆసక్తిగా ఎదురు చూస్తున్న సమయంలో డిసెంబర్ 5 థియేటర్లకు రాబోతోందని పీపుల్స్ మీడియా ఫ్యాక్టరీ అధికారికంగా ప్రకటించింది ఇంకా చివరి దశ షూటింగ్‌లోనే ఉండిపోయింది. ఫ్యాన్స్ సినిమాకి సంబంధించిన అప్‌డేట్ ఇవ్వండి అంటూ పదే పదే ఒత్తిడి తేవడంతో మేకర్స్ ఎట్టకేలకు ఈ మూవీ నుంచి అప్డేట్ ఇచ్చారు. సినిమా విడుదల తేదీతో పాటు టీజర్ రిలీజ్ డేట్ కూడా అనౌన్స్ చేశారు. దీంతో ఫ్యాన్స్ ఆనందం అంతా ఇంతా కాదు. ఇక ఈ చిత్రంలో సంజయ్ దత్, మురళి శర్మ, అనుపమ్ ఖేర్, రిద్ధి కుమార్ లు కీలక పాత్రలను పోషిస్తున్నారు. హార్రర్ కామెడీ జోనర్‌లో ఈ చిత్రం రూపుదిద్దుకుండగా తమన్ సంగీతాన్ని అందిస్తున్నారు. పీపుల్ మీడియా ఫ్యాక్టరీ బ్యానర్‌పై టీజీ విశ్వప్రసాద్ ఈ మూవీని నిర్మిస్తున్నారు. తాజాగా రిలీజ్ చేసిన అప్డేట్ న్యూస్‌ను సోషల్ మీడియాలో ట్రెండింగ్ లోకి తీసుకు వచ్చి హంగామా సృష్టిస్తున్నారు

# మీ జర్నీలో నేను భాగమైనందుకు ఆనందంగా ఉంది చిరంజీవి ఎమోషనల్ ట్వీట్

ఎ మెగాస్టార్ చిరంజీవి ఫ్యాన్ బేస్ గురించి ప్రత్యేక పరిచయాలు అక్కర్లేదు. ఇప్పుడు సినిమా ఇండస్ట్రీలో ఉన్న చాలా మంది టెక్నీషియన్స్ చిరంజీవిని స్ఫూర్తిగా తీసుకొని ఇండస్ట్రీకి వచ్చిన వారే. చాలా మంది దర్శకులు కూడా ఆయన ప్రేరణతోనే వచ్చి ఇప్పుడు టాలీవుడ్ టాప్ డైరెక్టర్స్‌గా ఎదిగారు. అలాంటి వారిలో డైరెక్టర్ శేఖర్ కమ్ముల ఒకరు. కుటుంబ కథలను హృద్యంగా తెరకెక్కించి ప్రేక్షకులకి మంచి వినోదం పంచుతుంటారు శేఖర్ కమ్ముల. ఈ టాలెంటడ్ దర్శకుడు ప్రస్తుతం ధనుష్ తో కలిసి కుబేర అనే సినిమా చేస్తున్నారు. ఈ సినిమా నుండి విడుదలైన పోస్టర్స్, సాంగ్స్, వీడియో గ్లింప్స్ ప్రేక్షకులను విశేషంగా ఆకట్టుకున్నాయి. త్వరలోనే ఈ సినిమా ప్రేక్షకుల ముందుకు రానుంది. అయితే శేఖర్ కమ్ముల ఇండస్ట్రీకి వచ్చి 25 ఏళ్లు పూర్తైన సందర్భంగా మెగాస్టార్ చిరంజీవిని కలిసారు. ఆ సందర్భంగా కొన్ని స్పెషల్ మూమెంట్స్ షేర్ చేసుకున్నారు. కొన్ని జనరేషన్స్ ని ఇన్స్పైర్ చేసిన చిరంజీవి గారి దగ్గర 25 ఇయర్స్ యానివర్సరీ సెలబ్రేట్ చేసుకోవాలనుకున్నాను అని చెప్పి మెగాస్టార్ ని కలిసిన ఫోటోలను తన



సోషల్ మీడియాలో షేర్ చేసారు శేఖర్ కమ్ముల. అయితే తాజాగా చిరంజీవి శేఖర్ కమ్ములకు స్పెషల్ పెన్ గిఫ్ట్ ఇచ్చి ఆయనతో కలిసి దిగిన ఫోటోలను తన సోషల్ మీడియాలో షేర్ చేస్తూ ఓ ఎమోషనల్ పోస్ట్ పెట్టారు. మై డియర్ శేఖర్.. మీలాంటి ఒక అభిమాని వుండటం నాకూ అంతే ఆనందకరం. మీ ప్రస్థానానికి స్ఫూర్తి ఇచ్చానని తెలిసి మరింత సంతోషించాను. మీ 25 ఏళ్ళ జర్నీలో ఆ విధంగా నేనూ ఒక భాగమైనందుకు గర్వంగా ఉంది. సున్నితమైన వినోదంతో పాటు, ఒక సోషల్ కామెంట్ ని జత చేసి ఆలోచనాత్మకంగా తీసే మీ సినిమాలంటే నాకు ఎంతో ఇష్టం. ఫిలిం మేకింగ్ లో మీ కంటూ ఒక ప్రత్యేక శైలిని క్రియేట్ చేసుకున్న మీరు ఇలాగే మరో 25 ఏళ్ళు మరెన్నో జనరంజకమైన సినిమాలు వ్రాస్తూ, తీస్తూ, మరెన్నో ఉన్నత శిఖరాల్ని అధిరోహించాలని ఆకాంక్షిస్తూ, ఆశీర్వదిస్తున్నాను. ఒక మైల్ స్టోన్ ని చేరుకున్నందుకు అభినందనలు. ఇంకో 25 ఏళ్ళు కూడా ఇలాగే ముందుకువెళ్లాలి అని రాసుకొచ్చారు.

# అంచనాలు పెంచిన రానా నాయుడు సీజన్ 2 ట్రైలర్ తొలి సీజన్‌ని మించి..


దగ్గుబాటి వెంకటేష్, రానా ప్రధాన పాత్రలలో రూపొందిన వెబ్ సిరీస్ రానా నాయుడు ఎంత పెద్ద సక్సెస్ అయిందో ప్రత్యేకంగా చెప్పనక్కర్లేదు. ఇప్పుడు రానా నాయుడు సీజన్ 2 కోసం ఫ్యాన్స్ అందరు ఎంతో ఆసక్తిగా ఎదురు చూస్తున్నారు. ఈ క్రమంలో రానా నాయుడు సీజన్ 2కి సంబంధించిన ట్రైలర్ విడుదలైంది. ఇందులో వినోదం, థ్రిల్లింగ్ అంశాలు అంచనాలని పెంచేశాయి. 'రానా నాయుడు సీజన్ 2'లో నాగ నాయుడుగా వెంకటేష్ దగ్గుబాటి సందడి చేయనున్నారు. వెంకటేష్, నాగ నాయుడుకి చాలా తేడా ఉంటుంది. నాగ నాయుడు స్వార్థపరుడు, నియమాలను ఉల్లంఘిస్తుంటాడు. కానీ నిజ జీవితంలో వెంకటేష్ మాత్రం ఇలాంటి వాటన్నంటికీ దూరంగా ఉంటారు. రానా నాయుడు సీజన్ 2 మొత్తం యాక్షన్, డ్రామాతో నిండి ఉంటుంది. నాగ నాయుడు 2.0 పూర్తి స్థాయి ధమాకాను సృష్టించడానికి సిద్ధంగా ఉన్నాడు. రానా నాయుడు సీజన్ 2 జూన్ 13 నుండి నెట్‌ఫ్లిక్స్‌లో స్ట్రీమింగ్ కానున్న నేపథ్యంలో కొద్ది సేపటి క్రితం ట్రైలర్ విడుదల



చేశారు. తొలి పార్ట్‌లో కాస్త బోల్డ్ కంటెంట్ ఉందని విమర్శలు వచ్చిన నేపథ్యంలో సీక్వెల్‌లో కాస్త దానిని తగ్గించారు. ఇది అమెరికన్ క్రైమ్ డ్రామా సిరీస్ రే డోనోవన్ ఆధారంగా రూపొందించబడింది. గత ఏడాది విడుదలైన రానా నాయుడు సిరీస్‌కి సీక్వెల్‌గా దీనిని రూపొందించారు. తెలుగు, తమిళం, కన్నడ, మలయాళ భాషలలో ఇది విడుదల కానుంది. ఈ క్రేజీ సిరీస్‌ని కరణ్ అన్షుమాన్, సుపర్ణ్ వర్మ, అభయ్ చోప్రా తెరకెక్కిస్తుండగా, సుందర్ ఆరోన్, లోకోమోటివ్ గ్లోబల్ మీడియా నిర్మిస్తుంది. అర్జున్ రాంపాల్, సుర్వీన్ చావ్లా, కృతి కర్బంద, సుశాంత్ సింగ్, అభిషేక్ బెనర్జీ, డినోమోరియా తదతరులు ఇందులో కీలక పాత్రలు పోషించారు. రియల్ లైఫ్ లో బాబాయి అబ్బాయిలైన వెంకటేష్, రానాలు తొలిసారి 'కృష్ణం వందే జగద్గురుం' సినిమాలో ఓ పాటలో కలిసి ఆడిపాడారు. ఆ తర్వాత సినిమా కోసం కాకుండా.. 'రానా నాయుడు' వెబ్ సిరీస్ లో ఈ బాబాయి అబ్బాయిలు తండ్రి తనయులుగా నటించి దగ్గుబాటి అభిమానులను అలరించారు. ఈ సారి రెండో సీజన్ అంతకు మించి ప్రేక్షకులకు అలరించేందుకు రెడీ అవుతుండగా, ఇందులో తమ నటనతో ప్రేక్షకులని మంత్ర ముగ్ధులు చేయబోతున్నారు.

# పవన్ కళ్యాణ్ ఫ్యాన్స్‌కి శుభవార్త..
## ఉస్తాద్ భగత్ సింగ్ ఎప్పుడు సెట్స్ పైకి వెళ్లనుందంటే..!

పవర్ స్టార్ పవన్ కళ్యాణ్‌కి టాలీవుడ్‌లో ఎంత క్రేజ్ ఉందో ప్రత్యేకంగా చెప్పనక్కర్లేదు. ఆయన సినిమాల కోసం అభిమానులు కళ్లల్లో ఒత్తులు వేసుకొని ఎదురు చూస్తుంటారు. అయితే రాజకీయాల వలన పవన్ కళ్యాణ్ సినిమాలు కాస్త తగ్గించాడు. దాదాపు రెండేళ్ల క్రితం మేనల్లుడు సాయి దుర్గా తేజ్ తో కలిసి 'బ్రో అనే చిత్రంతో ప్రేక్షకుల ముందుకు వచ్చాడు. జూలై 28, 2023లో ఈ విడుదల అయ్యింది. ఆ తరువాత మళ్ళీ స్క్రీన్ మీద కనిపించలేదు పవన్. అయితే 'హరి హర వీరమల్లు'తో ఈ నెల 12న థియేటర్లలోకి రానున్నారు. మరోవైపు తాను కమిట్ అయిన ఓజీ చిత్ర షూటింగ్ కూడా శరవేగంగా జరిగేలా ప్లాన్స్ చేసుకున్నారు పవన్ ఇప్పటికే ఓజీ చిత్ర రిలీజ్ డేట్ కూడా ప్రకటించారు. సెప్టెంబర్ 25న ఈ మూవీ ప్రేక్షకుల ముందుకు రానుందని ఇటీవలే పోస్టర్ ద్వారా తెలియజేశారు. ఇక పవన్ కమిటైన మరో చిత్రం ఉస్తాద్ భగత్ సింగ్. ఈ సినిమా ఎప్పుడు సెట్స్ పైకి వెళుతుందా అని అభిమానులు ఎంతో ఆసక్తిగా గమనిస్తూ వస్తున్నారు. ఎట్టకేలకి దీనిపై హరీష్ శంకర్ క్లారిటీ ఇచ్చారు. కలియుగ ప్రత్యక్ష దైవం శ్రీ వెంకటేశ్వర స్వామి వారిని ప్రముఖ సినీ దర్శకుడు హరీశ్ శంకర్ మంగళవారం ఉదయం విఐపి విరామం సమయంలో దర్శించుకున్నారు. స్వామివారి సేవలో పాల్గొని మొక్కులు చెల్లించుకున్నారు. దర్శన అనంతరం ఆలయ రంగనాయకుల మండపంలో వేద



పండితులు వేదశీర్వచనం అందించగా ఆలయ అధికారులు శ్రీవారి తీర్థప్రసాదాలు అందజేసి పట్టు వస్త్రంతో సత్కరించారు. ఆలయం వెలుపల మీడియాతో హరీశ్ శంకర్ మాట్లాడుత గా జూన్ రెండవ వారంలో ఉస్తాద్ భగత్ సింగ్ సినిమా షూటింగ్ ప్రారంభం కానుందని తెలియజేశారు. సినిమా షూటింగ్ ప్రారంభానికి ముందు స్వామివారి ఆశీస్సులు కోసం తిరుమలకు వచ్చామని హరీష్ తెలియజేయడంతో పవన్ అభిమానుల ఆనందానికి అవధులు లేవు. మైత్రి మూవీ మేకర్స్ నిర్మిస్తున్న ఈ సినిమాకు దేవిశ్రీప్రసాద్ సంగీతం అందిస్తున్న విషయం తెలిసిందే. సెప్టెంబర్ 2న పవన్ కళ్యాణ్ పుట్టినరోజు సందర్భంగా ఒక స్పెషల్ అప్డేట్ ఉంటుందని నిర్మాత రవిశంకర్ ఇటీవల వివరణ ఇచ్చిన విషయం విదితమే.

# ఒకరికి సమాధానం చెప్పాల్సిన పని లేదు.. ట్రోలర్స్‌కి గట్టిగా బదులిచ్చిన నయనతార

లేడి సూపర్ స్టార్ నయనతార ఇద్దరు పిల్లలకి తల్లైన కూడా సినిమాలు చేస్తూ ఫుల్ బిజీగా గడుపుతుంది. ప్రస్తుతం ఆమె ఖాతాలో అరడజనుకి పైగా చిత్రాలు ఉన్నాయి. తెలుగు, సినిమాలు చేస్తుంది. సీనియర్, జూనియర్ అనే తేడా లేకుండా అందరి హీరోలతో కలిసి పని చేస్తుంది. ఇప్పుడు మెగాస్టార్ చిరంజీవి సరసన నటిస్తుంది. ఈ మూవీని అనీల్ రావిపూడి తెరకెక్కిస్తున్నాడు. అయితే సాధారణంగా నయనతార ప్రమోషన్ కార్యక్రమాలకి చాలా దూరంగా ఉంటుంది. కాని చిరు సినిమాకి ముందు నుండే ప్రమోషన్స్ మొదలు పెట్టింది.



నెట్టింట తెగ వైరల్ అయింది. సాధారణంగా ఎంత పెద్ద హీరో సినిమా అయిన సరే నయనతార పెద్దగా ప్రమోషన్ కార్యక్రమాలలో పాల్గొనదు. వారికి ముందుగానే హింట్ ఇచ్చేస్తుంది. తమిళ సినిమా ప్రమోషన్స్‌లో నయనతార గట్టిగా బదులు ఇచ్చింది. అనవసర విషయాలకి టైమ్ వేస్ట్ చేసుకోవడం నాకు ఈ విషయంలో ఒకరికి సమాధానం చెప్పాల్సిన అవసరం నాకు లేదు అని తనదైన స్టైల్‌లో రిప్లయ్ ఇచ్చింది లేడీ సూపర్‌స్టార్. గతంలో మెగాస్టార్ చిరంజీవితో నయనతార రెండు సినిమాలు చేయగా.. అనిల్ రావిపూడి డైరెక్షన్లో మూడోసారి నటిస్తోంది. ఈ సినిమా హిట్ అయితే నయనతారకి టాలీవుడ్‌లో తిరుగు ఉండదు అని చెప్పాలి.

Edited,Printed,Published and Owend by Padakanti Venkateshwarlu,Printed at Daily Hindi Milap,#5-4-674,Kattelamandi,Hyderabad-500 001. Published at:6-3-4, Premnagar,Behind ASHOK MALL, Banjara Hills, Road#1, Hyderabad-500 034, Telangana. Editor : Padakanti Venkateshwarlu, (RNI TELTEL 2005/18007). e-mail : news9telangana@gmail.com. Office 040-2333 3349, 2333 3358, Cell 8331888861